RNI No.: TELTEL2015/62825

# తెలంగాణ సేన

TELANGANA SENA TELUGU DAILY

తెలుగు దినపత్రిక

విలేకరులు కావలెను

తెలంగాణ,ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాలలో

తెలంగాణ సేన దినపత్రికలో పనిచేయుటకు

విలేకరులు కావలెను

జిల్లా రిపోర్టర్ లు, నియోజకవర్గ రిపోర్టర్ లు, మార్కెటింగ్ ఎగ్జిక్యూటివ్ లు కావలెను.

9959236324 9951247932

PUBLISHED FROM : HYDERABAD | సంపుటి : 11 సంచిక : 17 శనివారం 23 - 08 - 2025 ఎడిటర్ : బొమ్మరబోయిన వెంకన్న ముదిరాజ్ అసోసియేట్ ఎడిటర్ : కే రాజేంద్ర ప్రసాద్ పేజీలు : 08 వెల : 2 రూ/-

## బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడి అరెస్టు

- తీవ్రంగా స్పందించిన బండి సంజయ్
- కాంగ్రెస్ ప్రభుత్వం కూడా బీఆర్ఎస్ బాటలోనే పయనిస్తోందని విమర్శ
- అరెస్టులతో తమ వైఫల్యాలను కప్పిపుచ్చు - కోవాలని ప్రభుత్వం చూస్తోందని ఆగ్రహం
- బీజేపీ నాయకులను అక్రమంగా అరెస్టు చేశారని ఈటల రాజేందర్ ఆగ్రహం



బీజేపీ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షుడు రాంచందర్ రావు అరెస్టును కేంద్ర సహాయ మంత్రి బండి సంజయ్ తీవ్రంగా ఖండించారు. చేవెళ్లలో పార్టీ కార్యక్రమంలో పాల్గొనేందుకు వెళుతుండగా అరెస్టు చేయడంపై ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం కూడా బీఆర్ఎస్ బాటలోనే పయనిస్తోందని విమర్శించారు. అరెస్టులతో తమ వైఫల్యాలను కప్పిపుచ్చుకోవాలని ప్రభుత్వం చూస్తోందని మండిపడ్డారు. రాంచందర్ రావును, పార్టీ - మిగతా 2 లో

## మీ నాన్న కేసీఆర్ కూడా థర్డ్ క్లాసే కదా?

- కేటీఆర్ పై జగ్గారెడ్డి ఫైర్
- కేటీఆర్‌కు క్యారెక్టర్ లేదంటూ జగ్గారెడ్డి ఫైర్
- కాంగ్రెస్ పార్టీ చిల్లర పార్టీగా కనిపిస్తోందా? అని మండిపాటు
- కాంగ్రెస్ లేకపోతే అమెరికాలో జీతానికి పనిచేసేవాడివని వ్యాఖ్య
- కాంగ్రెస్ పార్టీ నుంచే రాజకీయాలు నేర్చుకున్న మీ నాన్న కేసీఆర్ కూడా థర్డ్ క్లాసే కదా?




బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ తీరుపై టీపీసీసీ వర్కింగ్ ప్రెసిడెంట్ జగ్గారెడ్డి తీవ్రస్థాయిలో విరుచుకుపడ్డారు. కాంగ్రెస్ పార్టీని విమర్శించిన కేటీఆర్‌కు క్యారెక్టర్ లేదంటూ సంచలన వ్యాఖ్యలు చేశారు. తెలంగాణ ఇచ్చిన పార్టీపై ఇలా మాట్లాడటం ఆయన రాజకీయ అపరిపక్వతకు నిదర్శనమని మండిపడ్డారు. హైదరాబాద్‌లో మీడియాతో మాట్లాడిన జగ్గారెడ్డి, కేటీఆర్‌పై ప్రశ్నల వర్షం - మిగతా 2 లో

## ప్రజల ప్రాణాలతో చెలగాటమా?




- లైసెన్స్ తీసుకున్న కేబుళ్లు తప్ప ఏవీ ఉంచవద్దు
- తెలంగాణ అత్యున్నత ధర్మాసనం హైకోర్టు ఆదేశం
- జీహెచ్ఎంసీలో కేబుళ్ల తొలగింపుపై ఎయిర్‌టెల్ పిటిషన్‌పై విచారణ
- రామంతాపూర్‌లో ఐదుగురు మరణించిన ఘటనను ప్రస్తావించిన జడ్జి
- బర్త్‌డే రోజే తండ్రికి తలకొరివి పెట్టిన బాలుడి ఘటనపై జడ్జి ఉద్వేగభరిత వ్యాఖ్యలు

జీహెచ్ఎంసీలో లైసెన్స్ తీసుకున్న కేబుళ్లు తప్ప ఏవీ ఉంచవద్దని తెలంగాణ అత్యున్నత ధర్మాసనం ఆదేశించింది. రామంతాపూర్‌లో శ్రీకృష్ణాష్టమి వేడుకల్లో భాగంగా నిర్వహించిన ఊరేగింపులో దురదృష్టవశాత్తు రథానికి కేబుల్ వైరు తగిలి ఐదుగురు మృతి చెందిన సంగతి తెలిసిందే. దీంతో - మిగతా 2 లో

## 25న తెలంగాణ కేబినెట్ భేటీ

- సీఎం రేవంత్ రెడ్డి అధ్యక్షతన సచివాలయంలో కేబినెట్ సమావేశం
- భేటీలో ముఖ్యంగా అసెంబ్లీలో కాళేశ్వరం కమిషన్ నివేదిక ప్రవేశపెట్టే తేదీలను ఖరారు
- స్థానిక ఎన్నికలపై చర్చ
- సమావేశంలో తీసుకునే నిర్ణయాన్ని బట్టి స్థానిక ఎన్నికలపై కేబినెట్ నిర్ణయం తీసుకోనుందని సమాచారం



2 లో

## తొక్కిసలాట ఘటనలపై ఎవరూ రాజీనామా చేయలేదు

- కర్ణాటక ముఖ్యమంత్రి సిద్ధరామయ్య
- ఐపీఎల్ విజయోత్సవాల్లో తొక్కిసలాట ఘటనపై అసెంబ్లీలో ముఖ్యమంత్రి ప్రకటన
- దేశంలో ఇలాంటి ఘటనలకు ఏ నాయకుడూ రాజీనామా చేయలేదన్న సిద్ధరామయ్య
- బీజేపీ పాలిత రాష్ట్రాల్లోని తొక్కిసలాటలను గుర్తుచేసిన కర్ణాటక ముఖ్యమంత్రి
- ఐదుగురు పోలీసుల సస్పెన్షన్, ఆర్‌సీబీ, కేఎస్‌సీఏపై క్రిమినల్ కేసులు
- క్షమాపణకు నిరాకరణ, ఘటనపై మరోసారి విచారం వ్యక్తం చేసిన ముఖ్యమంత్రి



ఐపీఎల్ విజయోత్సవాల సందర్భంగా జరిగిన తొక్కిసలాటలో 11 మంది మృతి చెందిన ఘటనపై కర్ణాటక ముఖ్యమంత్రి సిద్ధరామయ్య అసెంబ్లీలో కీలక వ్యాఖ్యలు చేశారు. దేశంలో ఇలాంటి విషాదకర ఘటనలు జరిగినప్పుడు ఏ నాయకుడూ బాధ్యత వహించి రాజీనామా చేయలేదని ఆయన స్పష్టం చేశారు. ముఖ్యమంత్రి వైఖరిని తీవ్రంగా నిరసిస్తూ ప్రతిపక్ష నేత ఆర్. అశోక నేతృత్వంలో బీజేపీ, జేడీ(ఎస్) సభ్యులు సభ నుంచి వాకౌట్ చేశారు. శుక్రవారం నాడు అసెంబ్లీలో ఈ ఘటనపై ప్రకటన చేసిన సిద్ధరామయ్య, ప్రతిపక్షాల విమర్శలను గట్టిగా తిప్పికొట్టారు. "గత పదేళ్లలో దేశవ్యాప్తంగా 20 తొక్కిసలాట ఘటనలు జరిగాయి. - మిగతా 2 లో

## జైలు నుంచి ఫైళ్లపై సంతకాలు చేసే రోజులు పోయాయి

- అవినీతిపై సరికొత్త అస్త్రం
- అవినీతిపై కొత్తగా తెచ్చిన మూడు బిల్లులను సమర్థించిన ప్రధాని మోదీ
- తీవ్ర ఆరోపణలతో అరెస్టయితే 30 రోజుల్లో బెయిల్ తప్పనిసరి అని వెల్లడి
- బెయిల్ రాకపోతే 31వ రోజు పీఎం, సీఎం పదవికి రాజీనామా చేయాలి
- జైలు నుంచి ఫైళ్లపై సంతకాలు చేసే రోజులు పోయాయంటూ పరోక్ష విమర్శలు
- కొత్త చట్టాలంటే ప్రతిపక్షాలకు భయం పట్టుకుందని ఎద్దేవా



అవినీతిపై తమ ప్రభుత్వం మరింత కఠినంగా వ్యవహరించబోతోందని ప్రధాని నరేంద్ర మోదీ స్పష్టం చేశారు. తీవ్రమైన అవినీతి ఆరోపణలతో అరెస్టయిన ప్రధానమంత్రి, ముఖ్యమంత్రులు, మంత్రులు 30 రోజుల్లోగా బెయిల్ పొందలేకపోతే, 31వ రోజున తమ పదవులకు రాజీనామా చేయాల్సిందేనని ఆయన అన్నారు. ఇందుకు సంబంధించిన మూడు కొత్త బిల్లులను ఆయన గట్టిగా సమర్థించారు. శుక్రవారం బీహార్‌లోని గయలో జరిగిన ఓ బహిరంగ సభలో ప్రధాని మోదీ ఈ కీలక వ్యాఖ్యలు చేశారు. ఈ కొత్త చట్టాలను చూసి ప్రతిపక్షాలు ఎందుకు భయపడుతున్నాయో ప్రజలందరికీ తెలుసని మోదీ చురకలంటించారు. ఎన్డీయే ప్రభుత్వం తీసుకొచ్చిన ఈ అవినీతి నిరోధక బిల్లుల పరిధిలోకి దేశ ప్రధాని కూడా వస్తారని ఆయన గుర్తుచేశారు. "ఈ చట్టం అమల్లోకి వస్తే, ఏ ముఖ్యమంత్రి, మంత్రి లేదా ప్రధానమంత్రి అయినా అరెస్ట్ అయిన 30 రోజుల్లోగా బెయిల్ తెచ్చుకోవాలి. లేదంటే వారు తమ పదవిని వదులుకోవాల్సి ఉంటుంది" అని ప్రధాని వివరించారు. ప్రస్తుత చట్టాల ప్రకారం, ఒక చిన్న ప్రభుత్వ ఉద్యోగి 50 గంటల పాటు అదుపులో ఉంటే సస్పెండ్ అవుతాడని, కానీ - మిగతా 2 లో

## సమస్య వచ్చాక కాకుండా ముందే జాగ్రత్తలు తీసుకోవాలి



2 లో

- కృష్ణా, గోదావరి నదుల్లో వరద ప్రవాహాలపై సీఎం చంద్రబాబు సమీక్ష
- గోదావరి, కృష్ణా నదులకు ఎగువ నుంచి వస్తున్న భారీ ప్రవాహాలు దృష్ట్యా దిగువ ప్రాంతాల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని సీఎం చంద్రబాబు కోరారు
- కాకినాడలో గ్యాస్ లీక్ ఘటనపైనా సీఎం ఆరా
- వరదలు, ఎరువుల కొరత, గ్యాస్ లీక్ ఘటనల పరిస్థితిపై వివరాలు సీఎం చంద్రబాబు అడిగి తెలుసుకున్నారు
- ఢిల్లీ పర్యటనలో ఉన్న సీఎం చంద్రబాబు రాష్ట్రంలోని పరిస్థితులపై సీఎస్, డీజీపీలతో టెలికాన్ఫరెన్స్ ద్వారా సమీక్షించారు

## ఏపీకి రూ.5,000 కోట్లు కావాలని కేంద్ర ఆర్థిక మంత్రికి విజ్ఞప్తి

- ఢిల్లీలో కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్‌తో సీఎం చంద్రబాబు భేటీ
- ఏపీకి అదనంగా రూ.5,000 కోట్లు కేటాయించాలని విజ్ఞప్తి
- పెండింగ్‌లో ఉన్న మూలధన ప్రాజెక్టుల కోసం ఈ నిధులు కోరిన సీఎం
- రాష్ట్రాల ప్రత్యేక సహాయ పథకం కింద సాయం అందించాలని అభ్యర్థన
- గతంలో ఇదే పథకం ద్వారా రాష్ట్రానికి రూ.2,010 కోట్లు వచ్చాయని వెల్లడి



ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబు తన ఢిల్లీ పర్యటనలో భాగంగా నేడు కేంద్ర ఆర్థిక శాఖ మంత్రి నిర్మలా సీతారామన్‌తో సమావేశమయ్యారు. రాష్ట్రంలో పెండింగ్‌లో ఉన్న కీలక ప్రాజెక్టులను పూర్తి చేసేందుకు అదనంగా రూ. 5,000 కోట్ల ఆర్థిక సహాయం అందించాలని ఆయన కేంద్ర మంత్రిని కోరారు. ఈ మేరకు ఆయన ఒక వినతి పత్రాన్ని సమర్పించారు. రాష్ట్రాల మూలధన పెట్టుబడుల కోసం కేంద్రం అందిస్తున్న ప్రత్యేక సహాయ పథకం కింద ఈ నిధులను కేటాయించాలని చంద్రబాబు తన వినతిపత్రంలో పేర్కొన్నారు. గతంలో ఇదే పథకం ద్వారా ఆంధ్రప్రదేశ్‌కు - మిగతా 2 లో

## కోనసీమలో గోదావరి ఉద్ధృతి.. అధికారులను అప్రమత్తం చేసిన మంత్రి అచ్చెన్నాయుడు




2 లో

- కోనసీమలో గోదావరి వరద పరిస్థితిపై మంత్రి అచ్చెన్నాయుడు సమీక్ష
- అధికారులు 24 గంటలూ అప్రమత్తంగా ఉండాలని ఆదేశాలు
- గోదావరి ఉద్ధృతితో నీట మునిగిన పలు లంక గ్రామాలు
- ప్రాణాలకు తెగించి పడవలపైనే ప్రజల రాకపోకలు
- సహాయక చర్యల్లో జాప్యం వద్దని మంత్రి కీలక సూచనలు

తెలంగాణ సేన
TELANGANA SENA TELUGU DAILY
తెలుగు దినపత్రిక
శనివారం 23 - 08 - 2025

# సంపాదకీయం

## భారత్ చైనా కరుగుతున్న మంచు




ఫిబ్రవరి 2014లో చైనా అధ్యక్షుడు క్సి జిన్పింగ్ మళ్ళీ క్రీ.పూ. నాటి 'సిల్క్ రూట్'ను పునరుద్ధరిస్తున్నాం, అని ప్రకటించినప్పుడు చైనాకు అదొక అత్యాశతో కూడిన కల అని ప్రపంచం అనుకుంది. ప్రపంచం అలా అనుకుని వుండొచ్చు, కానీ సరిహద్దున ఉన్న మనమూ అలాగే అనుకుని సరిపెట్టేసుకున్నాం. అప్పటికి ఒబామా రెండవసారి అధ్యక్షుడు కావడంతో ఆసియా%-%పసిఫిక్ కేంద్రిత అంతర్జాతీయ వ్యవహారాల్లో మనం చురుగ్గా ఉన్నాం. సరిహద్దున చైనాను నిలువరించడానికి మన దేశం 'ఆసియాన్' వాణిజ్య కూటమిలో ఉండడం 'జియో%-%పొలిటికల్'గా తగిన సమతూకం అని ఎన్డీఏ ప్రభుత్వం భావించింది. రేపు ఆ వెసులుబాటు ఏ కారణం వల్లనైనా జారిపోతే, అప్పుడు మన వైఖరి ఎలావుండాలి అనే ముందస్తు ఆలోచనను అప్పట్లో మనం చేయలేదు.ట్రంప్ వచ్చి 23 జనవరి 2017న 'ట్రాన్స్%-%ఫసిఫిక్' ఒప్పందంలో ఇకముందు అమెరికా ఉండదని ప్రకటించారు. ట్రంప్ నిర్ణయంతో చైనా తన దక్షిణ సరిహద్దున ఆగ్నేయ ఆసియా దేశాలపై ఆధిక్యత కోసం, ముడుచుకున్న కాళ్ళు కాస్తా బార్లా చాపింది! మారిన ట్రంప్ వ్యూహం వల్ల ఆసియాలో ఏమి జరుగుతోందని ఆరా తీసేంత స్థిమితం అమెరికాకు లేకపోయింది. అదను ఎంచి, మొదట 'సిల్క్ రూట్' ప్రకటించిన చైనా దాన్ని 'వన్ బెల్ట్ %-% వన్ రోడ్'గా మార్చింది. చైనా అధ్యక్షుడు జిన్పింగ్ 'సిగ్నేచర్ ప్లాన్'గా ప్రపంచ మీడియా అభివర్ణించిన 'ఓబీఓఆర్' అధికారిక ప్రకటన బీజింగ్లో 28 దేశాల అధిపతులు, వంద దేశాలకు చెందిన ప్రతినిధుల మధ్య 2017 మే 14%-%15 తేదీల్లో ఘనంగా జరిగింది. రష్యా నుంచి వ్లాదిమీర్ పుతిన్, బ్రిటన్ నుంచి తెరిస్సా మే, ఫిలిప్పీన్స్ నుంచి డి రోడ్రిగో, పాక్ నుంచి నవాజ్ షరీఫ్ వంటి వారు వచ్చారు. యూఎన్ సెక్రటరీ జనరల్ ఆంటోనియో గుటెస్, ప్రపంచ బ్యాంక్ ప్రెసిడెంట్ జిం యంగ్ కిం, ఐఎంఎఫ్ మేనేజింగ్ డైరెక్టర్ క్రిస్టియోనా లెగడ్రే ఆ రోజు అక్కడ ఉన్నారు. యాభైకి పైగా వాణిజ్య ఒప్పందాలు జరిగాయి. చివరికి అమెరికా, జపాన్ సైతం చైనాతో ఉన్న వాటి అభ్యంతరాలను పక్కన పెట్టి తమ ప్రతినిధులను బీజింగ్కు పంపాయి. అయితే భారత్ దీనికి హాజరు కాలేదు!జరిగింది ఏమిటి? అని చూసినప్పుడు ప్రపంచీకరణ ప్రభావాన్ని సకాలంలో అంచనా వేసి, ఆసియాలో అందరి కంటే ముందుగా ఆసియా, యూరప్, ఇండో%-%పసిఫిక్ దేశాలతో చైనా తన వాణిజ్య బంధనాలను ముడివేసుకుంది. ఇంకా అభివృద్ధి చెందని తన మైదాన ప్రాంతానికి 'బెల్ట్' పేరుతో ఉపరితల రవాణా ద్వారా మధ్య ఆసియా దేశాలకు తలుపులు తెరిచింది. 'రోడ్' ద్వారా సముద్ర జలాల నుంచి ఆగ్నేయ ఆసియా దేశాల్లోకి నూతన వాణిజ్య ద్వారాలను తెరిచింది. ఇదిలా ఉంటే, వారం ముందు వరకు ఈ సదస్సుకు హాజరుపై మన నిర్ణయం అసందిగ్ధంగానే మిగిలింది.ఇంతకీ ఈ చైనా చొరవపై మోదీ ప్రభుత్వ అభ్యంతరం ఏమిటి? 'బెల్ట్'లో భాగంగా చైనాలోని ఖష్గర్ నుంచి పాక్ పశ్చిమ తీరాన అరేబియన్ సముద్రంలో ఉన్న గ్వాదర్ పోర్టుకు 'చైనా%-%పాకిస్థాన్ ఎకనామిక్ కారిడార్' పేరుతో ఒక ప్రత్యేక రోడ్డును నిర్మించింది. ఇది 3 భాగాలుగా వుంది. ఇందులో మొదటిదైన 1300 కి.మీ. కారకోరం హైవే%-% చైనా నుంచి బయలుదేరి%-% పాక్ ఆక్రమిత కశ్మీర్లోకి ప్రవేశించి, అక్కణ్ణించి ఇస్లామాబాద్లోకి ప్రవేశిస్తుంది. అలా అది పాకిస్థాన్ భూభాగాన్ని తూర్పు నుంచి పడమరకు ఆసాంతం దాటి గ్వాదర్ పోర్ట్ చేరుతుంది. మోదీ ప్రభుత్వం ఇందుకు అభ్యంతరం చెబుతున్నది.మన సరిహద్దున ఉన్న పొరుగు దేశం మరొక దేశంలో నుంచి తూర్పు పడమరలను కలుపుతూ 3217కి.మీ. హైవే వేసుకుని వ్యాపారం చేసుకుంటుంటే%-% తన ప్రయోజనం కోసం పాక్ అందుకు అనుమతించింది. అయితే దాన్లో పాక్ ఆక్రమిత కశ్మీర్ ఉండడం, భారత సార్వభౌమ అధికారాన్ని ధిక్కరించడంగా మోదీ ప్రభుత్వం భావించింది. నిజానికి ఇండియా అప్పుడే దాన్ని ఒక అవకాశంగా తీసుకుని 'రికార్డు'లో అది%-% 'పాక్ ఆక్రమిత కాశ్మీర్' అనే 'క్లాజ్'తో దాన్ని అంగీకరించి ఉంటే, ఎలా ఉండేదో? కానీ అది జరగలేదు.ఇది జరిగిన నెలలోపే, బీజింగ్లో జరగవలసిన తొమ్మిదవ 'బ్రిక్స్' సదస్సు ముందస్తు సన్నాహాలపై జూన్ 10%-%12న చైనా సభ్యదేశాల ప్రతినిధులను పిలిచింది. ఇండియా అప్పటి బీజేపీ జనరల్ సెక్రటరీ రాంమాధవ్ను చైనాకు పంపి, 'వన్ బెల్ట్%-%వన్ రోడ్' ఆరంభానికి భారత్ గైర్హాజరీపై మన సమర్థనకు ఆయన్ని ప్రతినిధిగా ఎంచుకుంది. ఇది జరిగాక చైనా అధ్యక్షుడు జిన్పింగ్ 2019 అక్టోబర్ 11%-%12న ఇండియాకు సౌహార్ద పర్యటనకు వస్తే, అందుకు తగిన వేదికగా మొదట వారణాసి అనుకొని, ఆ తర్వాత దాన్ని తమిళనాడు మహాబలిపురం సముద్ర తీరానికి మార్చారు. శ్రీలంక తీరంలో చైనా తిష్ఠవేసుకున్న వేళ, ఎన్డీఏ రాజకీయ అవసరాల కోసం దక్షిణాదిన ఇటువంటి స్థల మార్పు చేశారు. వరుసగా మోదీ మూడు 'టర్మ్'ల విజయం తర్వాత 2025 నాటికి 'బ్రిక్స్' దేశాల కూటమి బలపడి, 'గ్లోబల్ సౌత్' భావన ముందుకు వచ్చింది. పైగా వచ్చే ఏడాది 'బ్రిక్స్' సదస్సుకు ఇండియా ఆతిథ్యం ఇవ్వాల్సి ఉంది. 'బ్రిక్స్' దేశాల మధ్య 'సౌత్%-%సౌత్ కోపరేషన్' తప్పనిసరి అయింది. ఈ కాలంలో చైనా%-%పాక్లతో 'ఎన్డీఏ' ప్రభుత్వం అనుసరించిన దౌత్య విధానం మాటేమిటి? సమాధానం చెప్పవలసిన అనివార్యత ఏర్పడడంతో ఆగస్టు 31న మోదీ చైనా వెళుతున్నారు. ఏడేళ్ల తర్వాత మన వైపు నుంచి మొదలైన ఈ కదలికతో, చైనా విదేశాంగ మంత్రి ఇండియాకు వచ్చివెళ్ళారు.

## ఏపీకి రూ.5,000 కోట్లు కావాలని కేంద్ర ఆర్థిక మంత్రికి విజ్ఞప్తి

**మొదటిపేజీ తరువాయి** - రూ.2,010 కోట్లు మంజూరైన విషయాన్ని ఆయన గుర్తు చేశారు. ప్రస్తుతం రాష్ట్రంలో నిలిచిపోయిన ప్రాజెక్టులను తిరిగి ప్రారంభించి, అభివృద్ధి పనులను వేగవంతం చేయడానికి ఈ అదనపు నిధులు అత్యవసరమని ఆయన వివరించినట్లు తెలిసింది.ఈ ప్రత్యేక నిధులతో పాటు, రాష్ట్రంలో చేపట్టబోయే పలు ఇతర అభివృద్ధి కార్యక్రమాలకు కూడా కేంద్ర ప్రభుత్వం ఆర్థికంగా అండగా నిలవాలని ముఖ్యమంత్రి అభ్యర్థించారు. రాష్ట్ర సర్వతోముఖాభివృద్ధికి కేంద్ర సహకారం ఎంతో కీలకమని ఆయన ఈ సందర్భంగా నొక్కిచెప్పారు. ముఖ్యమంత్రి విజ్ఞప్తిపై కేంద్ర మంత్రి సానుకూలంగా స్పందించినట్లు సమాచారం.ఈ సమావేశంలో చంద్రబాబుతో పాటు కేంద్రమంత్రి కింజరాపు రామ్మోహన్ నాయుడు, కేంద్ర సహాయమంత్రి పెమ్మసాని చంద్రశేఖర్, ఎంపీలు మాగుంట శ్రీనివాసులురెడ్డి, లావు శ్రీకృష్ణదేవరాయలు కూడా పాల్గొన్నారు.

## జైలు నుంచి ఫైళ్లపై సంతకాలు చేసే రోజులు పోయాయి



**మొదటిపేజీ తరువాయి** - ముఖ్యమంత్రులు, మంత్రులు మాత్రం జైల్లో ఉంటూ కూడా అధికార ప్రయోజనాలను అనుభవిస్తున్నారని మోదీ అన్నారు. ఇటీవల కాలంలో జైలు నుంచే ఫైళ్లపై సంతకాలు చేయడం, ప్రభుత్వ ఉత్తర్వులు జారీ చేయడం చూశామని, ఢిల్లీ మాజీ సీఎం అరవింద్ కేజ్రీవాల్ను ఉద్దేశించి పరోక్షంగా వ్యాఖ్యానించారు. నాయకుల తీరు ఇలా ఉంటే అవినీతిపై పోరాటం ఎలా సాధ్యమవుతుందని ఆయన ప్రశ్నించారు.స్వాతంత్ర్యం తర్వాత 60-65 ఏళ్లు పాలించిన కాంగ్రెస్ ప్రభుత్వాల హయాంలో అవినీతి కేసులు లెక్కలేనన్ని ఉన్నాయని, కానీ తమ ప్రభుత్వానికి ఒక్క అవినీతి మరక కూడా అంటలేదని మోదీ అన్నారు. బీహార్లోని ఆర్జేడీ అవినీతి గురించి ప్రతి చిన్న పిల్లాడికి కూడా తెలుసని ఎద్దేవా చేశారు. అవినీతిపై పోరాటాన్ని చివరి వరకు తీసుకెళ్లాలంటే ఎవరినీ వదిలిపెట్టకూడదనేది తన గట్టి నమ్మకమని చెప్పారు.కాంగ్రెస్, ఆర్జేడీ ప్రభుత్వాలు ప్రజాధనం విలువను ఎన్నడూ గుర్తించలేదని, తమ ఖజానాలు నింపుకోవడానికే దాన్ని ఉపయోగించాయని ఆరోపించారు. అందుకే వారి హయాంలో ప్రాజెక్టులు ఏళ్ల తరబడి అసంపూర్తిగా ఉండేవని, ప్రాజెక్టు ఆలస్యమయ్యే కొద్దీ దాని నుంచి డబ్బులు దండుకునేవారని ప్రధాని మోదీ తీవ్రంగా విమర్శించారు.

# సమస్య వచ్చాక కాకుండా ముందే జాగ్రత్తలు తీసుకోవాలి



**మొదటిపేజీ తరువాయి** - గోదావరి, కృష్ణా నదులకు ఎగువ నుంచి వస్తున్న భారీ ప్రవాహాలు దృష్ట్యా దిగువ ప్రాంతాల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని సీఎం చంద్రబాబు కోరారు. నష్ట నివారణకు ముందు జాగ్రత్త చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. రాష్ట్రంలో ఎరువులు, పురుగుమందుల కొరత ఉండకూడదని చెప్పారు. ఎరువుల కృత్రిమ కొరత సృష్టించినా, దారి మళ్లించినా కఠిన చర్యలు తీసుకోవాలని తెలిపారు. కాకినాడ సమీపంలో గ్యాస్ లీక్ ఘటనపైనా సీఎం ఆరా తీశారు. ఢిల్లీ పర్యటనలో ఉన్న సీఎం చంద్రబాబు రాష్ట్రంలోని పరిస్థితులపై సీఎస్, డీజీపీలతో టెలికాన్ఫరెన్స్ ద్వారా సమీక్షించారు. వరదలు, ఎరువుల కొరత, గ్యాస్ లీక్ ఘటనల పరిస్థితిపై వివరాలు అడిగి తెలుసుకున్నారు.కృష్ణా, గోదావరి నదులకు వస్తున్న వరద ప్రవాహాలు, పలు ప్రాంతాల్లో నీట మునిగిన పంటలు, నివాస సముదాయాలకు సంబంధించిన వివరాలను అధికారులు సీఎంకు తెలిపారు. కృష్ణా నదికి ఎగువ నుంచి వస్తున్న ప్రవాహాలతో శ్రీశైలం నుంచి 5.20 లక్షలు, నాగార్జున సాగర్ నుంచి 4.32 లక్షలు, పులిచింత నుంచి 4.07 లక్షలు, ప్రకాశం బ్యారేజ్ నుంచి 4.53 లక్షల క్యూసెక్కుల నీటిని దిగువకు విడుదల చేస్తున్నట్టు అధికారులు తెలిపారు. గోదావరి నదిలోనూ భారీగానే వరద ప్రవాహాలు వస్తున్నాయని ప్రస్తుతం ధవళేశ్వరం బ్యారేజ్ నుంచి 13,42,307 క్యూసెక్కుల నీరు దిగువకు విడుదల అవుతోందని వివరించారు.తప్పుడు ప్రచారాలకు తావు లేకుండా: గోదావరి వరదల కారణంగా పరివాహక ప్రాంతంలోని లంక గ్రామాలు, పోలవరం ముంపు గ్రామాలకు రాకపోకలు నిలిచిపోయాయని అధికారులు తెలిపారు. ఈ ప్రాంతాల్లో ప్రజలను ఎప్పటికప్పుడు అప్రమత్తం చేయడంతో పాటు అవసరమైన ఏర్పాట్లు చేయాలని సీఎం ఆదేశించారు. అధికారం యంత్రాంగం సమస్య వచ్చిన తరువాత స్పందించటం కంటే ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. ముందస్తు సన్నద్ధతో ప్రజలకు ఇబ్బందులు లేకుండా చూడాలని చెప్పారు. వరదలు, భారీ వర్షాలపై ఆయా ప్రాంతాల ప్రజల ఫోన్లకు నిరంతరం ఖచ్చితమైన సమాచారం ఇచ్చి తప్పుడు ప్రచారాలకు తావు లేకుండా చూడాలని దిశానిర్దేశం చేశారు.ఎరువుల కొరత లేకుండా: రాష్ట్రంలో ఎరువులు, పురుగుమందుల లభ్యత, సరఫరా అంశంపైనా వివరాలు అడిగిన సీఎం ఎరువుల కొరత సమస్య లేకుండా అధికార యంత్రాంగం పని చేయాలని సూచించారు. విజిలెన్స్ శాఖ అధికారులు అప్రమత్తంగా ఉండి ఎరువులు దారి మళ్లకుండా, ధర పెరగకుండా చూడాలని స్పష్టం చేశారు. ఎరువుల కొరత అనే సమస్య ఉన్నట్లు ఎక్కడ నుంచి సమాచారం వచ్చినా రాష్ట్ర స్థాయి నుంచి క్షేత్రస్థాయి వరకు ఉన్నతాధికారులు స్వయంగా పరిశీలించి సమస్యలను పరిష్కరించాలని దిశానిర్దేశం చేశారు.కాకినాడ జిల్లా తాళ్లరేవు మండలం ధరియాల తిప్ప సమీపంలో సముద్రంలో ఓఎన్జీసీ గ్యాస్ పైప్ లీక్ ఘటనపైనా సీఎం అధికారులతో మాట్లాడారు. రాత్రి 1.30 గంటకు గ్యాస్ లీక్తో మంటలు భారీగా ఎగిసి పడ్డాయని గంటన్నర వ్యవధిలోనే గ్యాస్ సరఫరా నిలిపివేసి లీక్?ను ఆపేశారని అలానే ఈ ఘటనలో ఎలాంటి ప్రాణనష్టం, ఆస్తినష్టం జరగలేదని అధికారులు సీఎంకి వివరించారు. లీక్ అయిన పైప్?ను మొత్తం తనిఖీ చేసి సమీప గ్రామాల ప్రజలు ఆందోళనకు గురి కాకుండా చర్యలు తీసుకోవాలని సీఎం చంద్రబాబు అధికారులను ఆదేశించారు.

## కోనసీమలో గోదావరి ఉద్ధృతి.. అధికారులను అప్రమత్తం చేసిన మంత్రి అచ్చెన్నాయుడు



**మొదటిపేజీ తరువాయి** - గోదావరి నది ఉగ్రరూపం దాల్చడంతో కోనసీమ జిల్లాలోని లంక గ్రామాలు జలదిగ్బంధంలో చిక్కుకున్నాయి. పెరుగుతున్న వరద ప్రవాహంతో ప్రజల రాకపోకలకు తీవ్ర అంతరాయం ఏర్పడింది. ఈ నేపథ్యంలో రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు జిల్లాలో వరద పరిస్థితిపై ఉన్నతాధికారులతో సమీక్ష నిర్వహించారు.జిల్లా కలెక్టర్, ఎస్పీలతో టెలిఫోన్లో మాట్లాడిన ఆయన, క్షేత్రస్థాయి పరిస్థితులను అడిగి తెలుసుకున్నారు. వరద ముప్పు పొంచి ఉన్న గ్రామాల్లో యంత్రాంగం నిరంతరం అప్రమత్తంగా ఉండాలని స్పష్టం చేశారు. సహాయక చర్యల్లో ఎలాంటి జాప్యం జరగకూడదని, అవసరమైతే ప్రజలను తక్షణమే సురక్షిత ప్రాంతాలకు తరలించాలని ఆదేశించారు. ప్రజల భద్రతే ప్రథమ కర్తవ్యంగా భావించి, 24 గంటలూ అందుబాటులో ఉంటూ పరిస్థితిని పర్యవేక్షించాలని అధికారులకు మంత్రి సూచించారు. ప్రభుత్వం కూడా ఎప్పటికప్పుడు పరిస్థితిని సమీక్షిస్తోందని ఆయన భరోసా ఇచ్చారు.మరోవైపు, క్షేత్రస్థాయిలో పరిస్థితి ఆందోళనకరంగా ఉంది. గోదావరి పరీవాహక ప్రాంతాలు వరద నీటితో నిండిపోవడంతో అనేక లంక గ్రామాలు బాహ్య ప్రపంచంతో సంబంధాలు కోల్పోయాయి. అయినవిల్లి మండలంలోని ముక్తేశ్వరం కాజ్వే వంటివి నీట మునగడంతో, స్థానిక ప్రజలు ప్రయాణాల కోసం పూర్తిగా పడవలపైనే ఆధారపడుతున్నారు. అయితే, అత్యంత ప్రమాదకరంగా ఎలాంటి లైఫ్ జాకెట్లు ధరించకుండానే ప్రయాణిస్తుండటం ఆందోళన కలిగిస్తోంది. లైఫ్ జాకెట్లు లేకుండా ప్రయాణికులను ఎక్కించుకోవద్దని జిల్లా కలెక్టర్ స్పష్టమైన ఆదేశాలు ఇచ్చినా, వాటిని అమలు చేయడంలో స్థానిక అధికారులు శ్రద్ధ తీసుకోవడం లేదనే విమర్శలు వినిపిస్తున్నాయి.

# తొక్కిసలాట ఘటనలపై ఎవరూ రాజీనామా చేయలేదు

**మొదటిపేజీ తరువాయి** -
హిమాచల్ ప్రదేశ్లోని నైనాదేవి ఆలయంలో 162 మంది, రాజస్థాన్లోని చాముండాదేవి ఆలయంలో 250 మంది, ఉత్తరప్రదేశ్లోని హత్రాస్లో 121 మంది ప్రాణాలు కోల్పోయారు. ఆయా సమయాల్లో బీజేపీ ప్రభుత్వాలే అధికారంలో ఉన్నాయి. అప్పుడు ఎవరైనా బాధ్యత తీసుకున్నారా? రాజీనామా చేశారా?" అని ఆయన ప్రశ్నించారు. విదేశాల్లో జరిగిన ఘటనలను కూడా ఆయన ఉదహరించారు.ఘటన జరిగిన రోజు తాను ఏం చేశారో వివరిస్తూ, "నా 42 ఏళ్ల రాజకీయ జీవితంలో ఇంతటి విషాదం చూడలేదు. ఈ ఘటన నన్ను ఇప్పటికీ కలచివేస్తోంది. ఆ రోజు సాయంత్రం 5:30 గంటల వరకు మరణాల గురించి నాకు తెలియదు. లండన్ నుంచి వచ్చిన మనవడిని తీసుకుని విధానసౌధ వద్ద ఆర్సీబీ ఆటగాళ్ల సన్మాన కార్యక్రమానికి వెళ్లాను. విషయం తెలిసిన వెంటనే ఆసుపత్రులకు వెళ్లి మృతదేహాలను చూసి తీవ్రంగా చలించిపోయాను" అని సిద్ధరామయ్య తెలిపారు.ప్రభుత్వం తీసుకున్న చర్యల గురించి మాట్లాడుతూ, "ఈ ఘటనపై వెంటనే మేజిస్టీరియల్ విచారణకు, ఆ తర్వాత జ్యుడీషియల్ కమిషన్ విచారణకు ఆదేశించాం. ఐదుగురు సీనియర్ పోలీసు అధికారులను సస్పెండ్ చేశాం. అనుమతి లేకుండా కార్యక్రమం నిర్వహించిన ఆర్సీబీ, కర్ణాటక స్టేట్ క్రికెట్ అసోసియేషన్ (కేఎస్సీఏ)లపై క్రిమినల్ కేసులు నమోదు చేసి, కేసును సీఐడీకి అప్పగించాం. కేవలం క్షమాపణ చెబితే న్యాయం జరగదు, చర్యలు తీసుకుంటేనే జరుగుతుంది. మా బాధ్యతలను మేము నిర్వర్తించాం" అని స్పష్టం చేశారు.అయితే ముఖ్యమంత్రి సమాధానంతో ప్రతిపక్షాలు సంతృప్తి చెందలేదు. "అసలు అనుమతి లేని కార్యక్రమానికి ప్రభుత్వం ఎలా ఒప్పుకుంది? ఉపముఖ్యమంత్రి శివకుమార్ అక్కడకు ఎందుకు వెళ్లారు?" అని ప్రతిపక్ష నేత అశోక ప్రభుత్వాన్ని నిలదీశారు. దీనికి ముఖ్యమంత్రి తనకు ఆ విషయం తెలియదని బదులిచ్చారు. కార్యక్రమాన్ని 10 నిమిషాల్లో ముగించాలన్న పోలీసుల అభ్యర్థన మేరకే తాను అక్కడికి వెళ్లానని డీకే శివకుమార్ వివరణ ఇచ్చారు.ముఖ్యమంత్రి క్షమాపణ చెప్పడానికి నిరాకరించి, కేవలం విచారం మాత్రమే వ్యక్తం చేయడాన్ని ఖండిస్తున్నామని, ప్రభుత్వ వైఖరికి నిరసనగా వాకౌట్ చేస్తున్నామని అశోక ప్రకటించారు. దీంతో బీజేపీ, జేడీ(ఎస్) ఎమ్మెల్యేలు సభ నుంచి బయటకు వెళ్లిపోయారు.

## మీ నాన్న కేసీఆర్ కూడా థర్డ్ క్లాసే కదా?



**మొదటిపేజీ తరువాయి** - కురిపించారు. "వందేళ్ల చరిత్ర ఉన్న కాంగ్రెస్ పార్టీ మీకు థర్డ్ క్లాస్ పార్టీగా, చిల్లర పార్టీగా కనిపిస్తోందా? ఆ పార్టీ నుంచే రాజకీయాలు నేర్చుకున్న మీ నాన్న కేసీఆర్ కూడా థర్డ్ క్లాసే కదా?" అని నిలదీశారు. సోనియా గాంధీ వల్లే తెలంగాణ సాధ్యమైందని స్వయంగా కేసీఆర్ అసెంబ్లీలో చెప్పిన మాటలను కేటీఆర్ మరిచిపోయారా అని ధ్వజమెత్తారు.తెలంగాణ రాకపోయి ఉంటే కేటీఆర్ కుటుంబం పరిస్థితి ఏంటో ఆలోచించుకోవాలని జగ్గారెడ్డి హితవు పలికారు. "సోనియా గాంధీ తెలంగాణ ఇవ్వకపోతే మీరు అమెరికాలో జీతం మీద బతికేవారు. మీ కుటుంబం వేల కోట్లు సంపాదించే అవకాశం ఉండేది కాదు" అని ఘాటుగా విమర్శించారు. తెలంగాణ ఇచ్చిన తర్వాత సోనియా గాంధీ ఇంటికి వెళ్ళి కలిసినప్పుడు లేనిది, ఇప్పుడు కాంగ్రెస్ చిల్లర పార్టీగా ఎందుకు కనిపిస్తోందని ఆయన ప్రశ్నించారు.పదేళ్లు మంత్రిగా పనిచేసినా కేటీఆర్కు రాజకీయ పరిణతి రాలేదని, బాధ్యతారహితంగా మాట్లాడుతున్నారని జగ్గారెడ్డి అన్నారు. ఆయన తాత, నానమ్మ బతికి ఉంటే ఇలాంటి మాటలకు చెంప మీద కొట్టేవారని వ్యాఖ్యానించారు. కేసీఆర్ చేసిన దీక్ష కూడా నాటకంలో భాగమేనని ఆయన ఆరోపించారు. తాను సచివాలయంలో సమీక్షలు నిర్వహిస్తే బీఆర్ఎస్ నేతలు విమర్శలు చేస్తున్నారని, ప్రజల సమస్యల పరిష్కారం కోసమే తాను సమీక్షలు చేస్తానని, వాటిని ఆపేది లేదని స్పష్టం చేశారు.

## 25న తెలంగాణ కేబినెట్ భేటీ



**మొదటిపేజీ తరువాయి** - ఈనెల 25న మరోసారి తెలంగాణ కేబినెట్ సమావేశం జరగనుంది. సీఎం రేవంత్ రెడ్డి అధ్యక్షతన ఈనెల 25న సచివాలయంలో కేబినెట్ సమావేశం జరగనుంది. ఈ భేటీలో ముఖ్యంగా అసెంబ్లీలో కాళేశ్వరం కమిషన్ నివేదిక ప్రవేశపెట్టే తేదీలను ఖరారు చేయనున్నట్టు సమాచారం. కాళేశ్వరం నివేదికపై ఎప్పుడు చర్యలు తీసుకుంటారని ఇటీవల హైకోర్టు రాష్ట్ర ప్రభుత్వాన్ని ప్రశ్నించగా.. అసెంబ్లీలో నివేదిక ప్రవేశపెట్టిన అనంతరం చర్యలు తీసుకుంటామని న్యాయస్థానానికి ప్రభుత్వం సమాధానం ఇచ్చింది.ఈ నేపథ్యంలో కాళేశ్వరం నివేదికను అసెంబ్లీలో ప్రవేశ పెట్టేందుకు ఈ భేటీలో తేదీలను ఖరారు చేయనున్నట్టు తెలుస్తోంది. అయితే మరికొద్ది రోజుల్లో వినాయక ఉత్సవాలు మొదలవబోతుండగా.. ఉత్సవాల అనంతరమే అసెంబ్లీ సమావేశం ఉంటుందని కూడా వినిపిస్తోంది. అలాగే స్థానిక ఎన్నికలపై చర్చించనున్నట్టు సమాచారం. సమావేశంలో తీసుకునే నిర్ణయాన్ని బట్టి స్థానిక ఎన్నికలపై కేబినెట్ నిర్ణయం తీసుకోనుందని సమాచారం.

# ప్రజల ప్రాణాలతో చెలగాటమా?




**మొదటిపేజీ తరువాయి** - విద్యుత్ స్తంభాలపై కేబుల్ వైర్లను యుద్ధప్రాతిపదికన తొలగించాలని విద్యుత్? శాఖ మంత్రి భట్టి విక్రమార్క అధికారులను ఆదేశించారు. క్షేత్రస్థాయి సిబ్బంది కేబుళ్లను ఎక్కడికక్కడ తొలగించారు. దీనిపై ఎయిర్టెల్ సంస్థ దాఖలు చేసిన పిటిషన్పై జస్టిస్ నగేశ్ భీమపాక మరోసారి విచారణ చేపట్టారు. ప్రజల ప్రాణాలకు బాధ్యులెవరని న్యాయమూర్తి పిటిషనర్లను ప్రశ్నించారు.ఉద్వేగభరిత వ్యాఖ్యలు : ప్రజల ప్రాణాలతో చెలగాటం ఆడటంపై జస్టిస్ నగేష్ భీమపాక తీవ్రవ్యాఖ్యలు చేశారు. రామంతాపూర్లో ఐదుగురు మరణించిన ఘటన గురించి న్యాయమూర్తి ప్రస్తావించారు. బర్త్డే రోజే తన తండ్రికి తలకొరివి పెట్టిన బాలుడి ఘటనపై ఉద్వేగభరిత వ్యాఖ్యలు చేశారు. కేకు కోయాల్సిన 9 ఏళ్ల బాలుడు తలకొరివి పెట్టడం కలిచివేసిందని జస్టిస్ నగేశ్? భీమపాక అన్నారు. విద్యుత్ ప్రమాదంపై ఎవరికి వారు చేతులు దులుపేసుకుంటే ఎలా అని సూటిగా ప్రశ్నించారు. పునరావృతం కావొద్దు : పసి హృదయం పగిలిపోయింది, అందరం బాధ్యులమేనని న్యాయమూర్తి అన్నారు. సమాజం సిగ్గుతో తలదించుకోవాలని, చలన రహిత చట్టాలతో ప్రజల ప్రాణాలు ఎలా కాపాడగలమని ఆగ్రహం వ్యక్తం చేశారు. వైర్ల బరువుతో స్తంభాలు ఒరిగిపోతున్నాయన్న పిటిషనర్ల వాదనపై జస్టిస్ నగేష్ ఆగ్రహం వ్యక్తం చేశారు. మామూళ్లతో కొందరు విద్యుత్? ఉద్యోగుల జేబులు బరువెక్కుతున్నాయని అన్నారు. ఒకరినొకరు నిందించుకోకుండా ఇలాంటివి పునరావృతం కానివ్వొద్దని సూచించారు.చట్టాలు కఠినంగా ఉంటే అమలు చేయలేం, సులభంగా ఉంటే ప్రజలు ఆచరించరని వ్యాఖ్యానించారు. స్తంభాలపై అన్ని వైర్లు నల్లగా ఉన్నందున గుర్తుపట్టలేకపోయామని విద్యుత్ శాఖ అధికారులు తెలిపారు. కరెన్సీనోట్లపై ఉన్న గాంధీని మాత్రం బాగానే గుర్తుపడతారని జస్టిస్ నగేష్ భీమపాక అధికారులకు చురకలంటించారు.కరెంటు తీగలు తగిలి : రామంతాపూర్లోని గోకులేనగర్లో ఆదివారం (ఆగస్టు 17)న అర్ధరాత్రి శ్రీకృష్ణాష్టమి వేడుకల్లో భాగంగా నిర్వహించిన ఊరేగింపు రథానికి విద్యుత్ తీగలు తగిలి ఐదుగురు మృతి చెందిన సంగతి తెలిసిందే. ఘటనాస్థలిలోనే నలుగురు, ఆసుపత్రిలో చికిత్స తీసుకుంటూ మరొకరు ప్రాణాలు విడిచారు. కృష్ణాష్టమి కారణంగా ఆదివారం నాడు రాత్రి ఊరేగింపు ఉత్సవాలు చేపట్టిన క్రమంలో రథాన్ని లాగుతున్న వాహనం మరమ్మతుకు గురికావడంతో దాన్ని పక్కన నిలిపివేసిన యువకులు, రథాన్ని చేతులతో లాగుతూ అలా ముందుకు తీసుకెళ్లారు. ఈ క్రమంలో రథానికి పైన ఉన్న కరెంటు తీగలు తగిలాయి. దీంతో రథాన్ని లాగుతున్న తొమ్మిది మందికి విద్యుత్? షాక్ కొట్టడంతో వారంతా ఒక్కసారిగా విసిరేసినట్లు దూరంగా ఎక్కడికక్కడ పడిపోయారు.ఈ ఘటనతో ఒక్కసారిగా భయభ్రాంతులకు గురైన స్థానికులు వెంటనే ప్రాథమిక చికిత్స చేపట్టి దగ్గరలోని ఆసుపత్రికి తరలించారు. అప్పటికే నలుగురు మృతి చెందినట్లు డాక్టర్లు ధ్రువీకరించారు. మృతిచెందిన వారిలో కృష్ణయాదవ్ (21), సురేశ్ యాదవ్(34), రాజేంద్రరెడ్డి(45), శ్రీకాంత్ రెడ్డి(35), రుద్రవికాస్(39) ఉన్నట్లు గుర్తించారు. ఈ ఘటనతో విద్యుత్? శాఖ మొత్తం ఉలిక్కిపడింది. ఉన్నతాధికారులు భట్టి విక్రమార్కకు విషయం చెప్పగా ఆయన ఈ కేబుళ్లను తొలగించాలని ఆదేశించిన విషయం తెలిసిందే. దీంతో కేబుళ్లను తొలగించిన కొన్ని చోట్ల ఇంటర్నెట్ సౌకర్యం కూడా పోయింది. ఇంటి నుంచి పని చేస్తున్న సాఫ్ట్?వేర్? ఉద్యోగులు సోషల్? మీడియాలో అసహనం వ్యక్తం చేసిన సంగతి తెలిసిందే.

## బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడి అరెస్టు



**మొదటిపేజీ తరువాయి** - కార్యకర్తలను వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేశారు.

**అరెస్టులపై ఈటల రాజేందర్ ఆగ్రహం**

బీజేపీ నాయకులను అక్రమంగా అరెస్టు చేశారని మల్కాజ్గిరి ఎంపీ ఈటల రాజేందర్ విమర్శించారు. ఈ ప్రభుత్వం చేయాల్సింది అరెస్టులు కాదని, సమస్యల పరిష్కారంపై దృష్టి సారించాలని ఆయన సూచించారు. నిరంకుశ విధానాలు మానకపోతే ప్రజాక్షేత్రంలో మట్టి కరవడం ఖాయమని జోస్యం చెప్పారు.కాగా, జీహెచ్ఎంసీలో సమస్యల పరిష్కారం కోరుతూ బీజేపీ నేడు సచివాలయ ముట్టడికి పిలుపునిచ్చింది. ఈ నేపథ్యంలో పలువురు నాయకులను పోలీసులు అరెస్టు చేశారు. మొయినాబాద్ వద్ద పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు రాంచందర్ రావును పోలీసులు అదుపులోకి తీసుకున్నారు.

# పోరాటాలే పరిష్కారం..



**నిరంతర ఉద్యమాలతోనే రాచకొండ ప్రాజెక్ట్..**

**అఖిల భారత రైతు సంఘం ఉపాధ్యక్షులు సారంపల్లి మల్లారెడ్డి**

**22-08-2025 సంస్థాన్ నారాయణపురం**

**తెలంగాణ సేన న్యూస్ :** రాచకొండ ప్రాజెక్టు సాధన కోసం నిరంతర ఉద్యమాలే పరిష్కారం చూపుతాయని అఖిల భారత రైతు సంఘం ఉపధ్యక్షులు సారంపల్లి మల్లారెడ్డి అన్నారు.శుక్రవారం యాదాద్రి భువనగిరి జిల్లా నారాయణపురం మండల కేంద్రంలోని రాఘవేంద్ర ఫంక్షన్ హాల్లో రైతు వ్యవసాయ కార్మిక సంఘం ఆధ్వర్యంలో సుర్కంటి శ్రీనివాస్ రెడ్డి అధ్యక్షతన నిర్వహించిన రాచకొండ ఎత్తిపోతల ప్రాజెక్టు సాధన సదస్సులో విశ్రాంత ఇంజనీర్ల సంఘం నాయకులు పి. ఇంద్రసేనారెడ్డి తో కలిసి మాట్లాడారు.ఇరిగేషన్ శాఖ అంటే శాఖ అంటే పాలకులకు, అధికారులకు ఏటీఎం లాంటిదన్నారు.ఎంత ఆలస్యం చేస్తే అంతా ఎస్టిమేషన్ పెంచుకొని ప్రభుత్వ ఖజానాని దోచుకోవడమే వాళ్ల పనన్నారు.రాష్ట్రంలో 18 భారీ,36 మధ్యతరహా ప్రాజెక్టులు ప్రారంభించి 26 ఏండ్లు గడుస్తున్నా ఒక్కటి పూర్తి చేయలేదన్నారు.బడ్జెట్లో రూ.22,340 కోట్లు కేటాయించినప్పటికీ రూ .10,300కోట్లు మాత్రమే విడుదల చేశారన్నారు.విడుదల చేసిన డబ్బులు జీత బత్యాలకు వడ్డీలకే సరిపోతున్నాయన్నారు.నీళ్లు,నిధులు నియామకాల పేరుతో అధికారంలోకి వచ్చిన బీఆర్ఎస్ ప్రభుత్వంలో సైతం ప్రజలకు నీళ్లు రాలేదన్నారు.ఇరిగేషన్ ప్రాజెక్టులపై 13.5 శాతం ఉన్న కమిషన్ ను 50 శాతానికి పెంచుకున్నారన్నారు. కాళేశ్వరం ప్రాజెక్టుపై విజిలెన్స్ కమిషన్ 37 మంది ఇంజనీర్ల ను జైలుకు పంపవచ్చని తేల్చి చెప్పిందన్నారు. పోరాటాలు చేయకుండా చేయకుండా పాలకులు ప్రజలకు ఇప్పటివరకు ఏది ఇచ్చిన దాఖలాలు లేవన్నారు.ప్రజా పోరాటాలు పాలకులకు బాధ్యతలను గుర్తు చేస్తాయిన్నారు.రాచకొండ లిఫ్ట్ ఇరిగేషన్ ప్రాజెక్టు కోసం అవిశ్రాంత పోరాటాలు అవసరమన్నారు.కమిటీలను ఏర్పాటు చేసుకొని రాజకీయాలకతీతంగా ఐక ఉద్యమాలు చేపట్టాలన్నారు.ఈ సందర్భంగా తెలంగాణ విశ్రాంత ఇంజనీర్ల సంఘం నాయకులు పి.ఇంద్రసేనారెడ్డి మాట్లాడుతూ శివన్న గూడెం రిజర్వాయర్ నుంచి నారాయణపురం,చౌటుప్పల్ మండలాలకు సాగునీరు ఇచ్చేందుకు రాచకొండ ఎత్తిపోతల ప్రాజెక్టు నిర్మాణానికి అధికారుల్లో కదలిక మొదలైందన్నారు.ఈ ప్రాంత ఎమ్మెల్యే రాజగోపాల్ రెడ్డి చొరవ చూపుతున్నప్పటికీ ప్రభుత్వం,అధికారుల్లో చలనం కనిపించడం లేదన్నారు. రాజకీయాలకు అతీతంగా అన్ని వర్గాల ప్రజలు రైతులు ప్రభుత్వాన్ని ప్రభుత్వ యంత్రాంగాన్ని కదలించేందుకు ప్రజలు ఉద్యమాలకు సిద్ధంగా ఉండాలన్నారు.క్షామ పీడిత ప్రాంతమైన మునుగోడును సస్యశ్యామలం చేసేందుకు గోదావరి జలాలు సైతం వచ్చే అవకాశాలు ఉన్నాయన్నారు.ఆంధ్రకు గోదావరి నీళ్లు ఇచ్చేందుకు కేంద్ర ప్రభుత్వం రూపొందించిన గోదావరి మూసి లింక్ ప్రాజెక్టు ఇచ్చంపల్లి నుంచి కృష్ణా కావేరి కాలువను శివ్వన్నగూడెం మీదిగా తీసుకుపోవాలని కేంద్ర జల వనరుల శాఖ మంత్రి ముఖ్య సలహా దారు వెదిర శ్రీరాం రెడ్డి కోరినట్టు చెప్పారు.ఈ ప్రాజెక్టు వస్తె కరువు పీడిత మునుగోడు ఒక సెంటు లేకుండా మాగానిగా మారుతుందన్నారు.ప్రభుత్వాలకు ప్రజల నుంచి వత్తిడి ఉంటే తప్ప ఈ ప్రాజెక్టులు వచ్చే అవకాశం లేదన్నారు. ఈ కార్యక్రమంలో రైతు సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు బొంతల చంద్రారెడ్డి, యాదాద్రి భువనగిరి జిల్లా ఉపాధ్యక్షులు ఎం.డి. జహంగీర్, ప్రధాన కార్యదర్శి మాటూరు బాలరాజు,సీఐటీయు జిల్లా కోశాధికారి దోనూరు నర్సిరెడ్డి,జి.శ్రీనివాస చారి, సీనియర్ నాయకులు దొంతగొని పెద్దుల్,దోడ యాదిరెడ్డి,తుమ్మల నర్సిరెడ్డి,పల్లె పుష్పారెడ్డి, రంగారెడ్డి జిల్లా నాయకులు అవుల యాదయ్య,తదితరులున్నారు.

## కాంగ్రెస్ వైఫల్యాలపై బీజేపీ సచివాలయం ముట్టడి

**పోలీసుల అరెస్టులను ఖండించిన బిజెపి పార్టీ జిల్లా మాజీ కార్యదర్శి చిలువేరు దుర్గయ్య**



**తెలంగాణ సేన న్యూస్ :** కాంగ్రెస్ ప్రభుత్వ వైఫల్యాలను ఎండగడుతూ భారతీయ జనతా పార్టీ ఆధ్వర్యంలో సచివాలయం ముట్టడి కార్యక్రమం చేపట్టిన సందర్భంలో, రాష్ట్ర వ్యాప్తంగా పార్టీ కార్యకర్తలపై పోలీసులు ముందస్తు అరెస్టులు, అక్రమ అరెస్టులు చేయడం తీవ్రంగా ఖండించబడింది. ఈ సందర్భంగా గట్టుప్పల్ మండలం బిజెపి పార్టీ జిల్లా మాజి కార్యదర్శి చిలువేరు దుర్గయ్య మాట్లాడుతూ, "ప్రజా ఉద్యమాలను అణచివేయడానికి చేసిన పోలీసులు అరెస్టులు, నిర్బంధాలు ప్రజాస్వామ్యానికి విరుద్ధం. ప్రజల కోసం, రైతుల కోసం, నిరుద్యోగుల కోసం పోరాటం ఆపబడదు. అక్రమ అరెస్టులతో ఉద్యమాన్ని ఎప్పటికీ ఆపలేరు" అని స్పష్టం చేశారు. బిజెపి నాయకులు కాంగ్రెస్ ప్రభుత్వంపై విరుచుకుపడుతూ, "ప్రజల సమస్యల పరిష్కారంలో విఫలమైన ఈ ప్రభుత్వం అవినీతికి, అప్రజాస్వామిక విధానాలకు పాల్పడుతోంది. దీనిపై ప్రజా పోరాటం మరింత ఉధృతం అవుతుంది" అని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో బిజెపిమండలప్రధాన కార్యదర్శులు నాగులగాని శ్రీనివాస్, ఈడేం రాజు, విరమళ్ళ రాజుగౌడ్, శ్రీశైలం, శంకర్, యాదగిరి,బిక్షం , రమేష్ ,రాజు,నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## మొక్కలు నాటడం ప్రతి ఒక్కరి బాధ్యత

**ఎమ్మెల్యే రామారావు పటేల్**



**ముధోల్:ఆగష్టు 22:తెలంగాణ సేన న్యూస్ :** ముధోల్, మొక్కలు నాటడం ప్రతి ఒక్కరి బాధ్యత అని ముధోల్ ఎమ్మెల్యే రామారావు పటేల్ అన్నారు. శుక్రవారం మండల కేంద్రమైన ముధోల్ లోని రవీంద్ర ప్లే స్కూల్ లో విద్యార్థులతో కలిసి మొక్కలను నాటారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ మొక్కలు జీవకోటికి ఆధారమన్నారు. మొక్కలను ప్రతి ఇంటి పరిసరాల్లో నాటీ వాటిని సంరక్షించాల్సిన బాధ్యత అందరిదన్నారు. అనంతరం ఎమ్మెల్యేని రబింద్రా పాఠశాల ప్రిన్సిపల్ ఆసంవార్ సాయినా థ్,ఉపాధ్యాయులు ఘనంగా శాలువాతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల డైరెక్టర్ భీమ్ రావు దేశాయ్, ఏపీవో శిరీష, నాయకులు తాటివార్ రమేష్,సతీష్ రెడ్డి, ధర్మపురి శ్రీనివాస్ ,జీవన్, కదం సంతోష పటేల్, బత్తి నోళ్ల సాయి తో పాటు తదితరులున్నారు.

# తెలంగాణ ఉద్యోగుల "జంగ్ సైరన్"

**పాలనా సంక్షోభం వైపు అడుగులు**

**వెంక గారి భూమయ్య సీనియర్ జర్నలిస్ట్ విశ్లేషణ**

**9848559863**

**నిర్మల్:ఆగష్టు 22:తెలంగాణ సేన న్యూస్ :** తెలంగాణ ఉద్యోగ సంఘాల జేఏసీ పిలుపుతో రాష్ట్రంలో ఉద్యోగులు చేపట్టిన "జంగ్ సైరన్" ఉద్యమం కేవలం ఒక సాధారణ నిరసనగా కాకుండా, ప్రభుత్వానికి తీవ్రమైన సవాళ్లను విసిరేలా కనిపిస్తోంది. ప్రభుత్వం గతంలో ఇచ్చిన అనేక హామీలను నెరవేర్చకపోవడం, ఉద్యోగుల సమస్యలను పరిష్కరించడంలో జాప్యం చేయడం వంటి కారణాలతో ఈ ఉద్యమం ఊపందుకుంది. ఈ పరిణామం రాష్ట్ర పాలనపై, ఆర్థిక వ్యవస్థపై, చివరికి రాజకీయ భవిష్యత్తుపై కూడా తీవ్ర ప్రభావం చూపే అవకాశం ఉంది.ఉద్యోగుల ఆగ్రహానికి కారణాలు వేతన సవరణ ( పి ఆర్ సి), కరువు భత్యం (డి ఏ) బకాయిల చెల్లింపులు, రిటైర్మెంట్ బెనిఫిట్స్ మరియు ఉద్యోగుల ఆరోగ్య పథకం (ఈ హెచ్ ఎస్) అమలులో జాప్యం వంటి అంశాలతో ముడిపడి ఉన్నాయి. ఆర్థికంగా ప్రభుత్వం నిధుల కొరతను ఎదుర్కొంటున్నప్పటికీ, ఈ జాప్యం ఉద్యోగుల్లో విశ్వాసాన్ని సన్నగిల్లేలా చేసింది. రిటైర్ అయిన ఉద్యోగులకు రెండేళ్లు గడిచినా పింఛను, ఇతర బెనిఫిట్స్ అందకపోవడం వారి ఆర్థిక భద్రతను ప్రశ్నార్థకం చేస్తోంది."జంగ్ సైరన్" లో భాగంగా 200కు పైగా ఉద్యోగ సంఘాలు పోరాటంలో చేరాయి. దీనివల్ల రాష్ట్రవ్యాప్తంగా ప్రభుత్వ కార్యాలయాల్లో కార్యకలాపాలు నిలిచిపోయే ప్రమాదం ఉంది. రెవెన్యూ, వైద్యం, విద్య, పంచాయతీ రాజ్ వంటి కీలక శాఖల్లో పాలన పూర్తిగా స్తంభించిపోయే అవకాశం ఉంది. ఇది ప్రభుత్వ సేవలు, ప్రజలకు అందాల్సిన సంక్షేమ పథకాలపై తీవ్ర ప్రభావం చూపుతుంది. సాధారణ ప్రజలు ప్రభుత్వ కార్యాలయాల చుట్టూ తిరగాల్సిన పరిస్థితి ఏర్పడుతుంది. ప్రభుత్వ కార్యకలాపాలు పూర్తిగా నిలిచిపోతే ప్రజలకు రాజ్యాంగం కల్పించిన ప్రాథమిక హక్కులకు భంగం వాటిల్లినట్లు అవుతుంది. పాలన వ్యవస్థ కుప్పకూలితే అది రాజ్యాంగపరమైన సంక్షోభంగా పరిణమించే అవకాశం లేకపోలేదు.ఈ ఆందోళన వల్ల ప్రభుత్వంపై కేవలం ఆర్థిక ఒత్తిడి మాత్రమే కాకుండా, రాజకీయ, సామాజిక ఒత్తిళ్లు కూడా పెరుగుతాయి. ప్రజల్లో ప్రభుత్వ వ్యతిరేకత పెరిగే అవకాశం ఉంది. రాబోయే ఎన్నికల సమయంలో ఇది ప్రభుత్వానికి తీవ్ర నష్టాన్ని కలిగించవచ్చు. ప్రధాన ప్రతిపక్షాలు ఈ సమస్యను తమ రాజకీయ ప్రయోజనాల కోసం వాడుకునే అవకాశం ఉంది. ఒక ఉద్యోగి కుటుంబం కేవలం ఒక ఓటు మాత్రమే కాకుండా, సమాజంలో ఒక బలమైన శక్తి. వారి మద్దతు కోల్పోవడం ప్రభుత్వానికి పెను నష్టం.ఈ సమస్యను పరిష్కరించడానికి ప్రభుత్వం తక్షణమే స్పందించాలి. ఉద్యోగ సంఘాలను చర్చలకు పిలిచి, వారి డిమాండ్లను సావధానంగా వినడం అత్యంత అవసరం. కేవలం ఆందోళనను ఉపసంహరించుకోమని కోరడం కాకుండా, డిమాండ్ల పరిష్కారానికి ఒక స్పష్టమైన, సమయబద్ధమైన కార్యాచరణ ప్రణాళికను ప్రకటించాలి. పి ఆర్ సి బకాయిలు, డి ఎ, రిటైర్మెంట్ బెనిఫిట్స్ చెల్లింపులపై ఒక క్యాలెండర్‌ను రూపొందించి, దాన్ని ఉద్యోగులతో పంచుకోవడం ద్వారా వారిలో విశ్వాసం కల్పించవచ్చు. ఒకవేళ ప్రభుత్వం ఈ సమస్యను నిర్లక్ష్యం చేస్తే, ఉద్యమం మరింత తీవ్రరూపం దాల్చి, రాష్ట్రంలో రాజకీయ అస్థిరతకు దారితీయవచ్చు. "జంగ్ సైరన్" ఉద్యమం కేవలం ఒక ఉద్యోగుల పోరాటం మాత్రమే కాదు, ఇది ప్రభుత్వ పాలనపై, ప్రజల సంక్షేమంపై తీవ్ర ప్రభావం చూపే ఒక కీలకమైన పరిణామం. ఈ పరిస్థితిని ప్రభుత్వం ఎలా ఎదుర్కొంటుందనేది రాబోయే రోజుల్లో తేలుతుంది. సెప్టెంబర్ 1న పెన్షన్స్ విద్రోహ దినంగా, అక్టోబర్ 12న చలో హైదరాబాద్ కార్యక్రమాన్ని చేపట్టనున్న ఉద్యోగ సంఘాలు, ఉద్యోగుల సహకారం లేకుండా ఏ ప్రభుత్వం కూడా సులభంగా పాలన సాగించలేదు. అందుకే వారి డిమాండ్లను పరిష్కరించడం ప్రభుత్వానికే మంచిది.

**"జంగ్ సైరన్"తో స్థానిక ఎన్నికలకు సవాళ్లు**

నిర్ణీత గడువులోగా స్థానిక ఎన్నికలు జరగాల్సిన తరుణంలో, ప్రభుత్వానికి ఈ ఉద్యమం మరింత సంక్లిష్టమైన పరిస్థితిని సృష్టిస్తోంది. ఉద్యోగులు స్థానిక ఎన్నికల ప్రక్రియలో కీలక పాత్ర పోషిస్తారుబీ పోలింగ్ విధులను నిర్వహించడం, ఓట్ల లెక్కింపులో పాల్గొనడం వంటి బాధ్యతలను వారే చేపడతారు. ప్రభుత్వంతో ఉద్యోగ సంఘాల సంబంధాలు క్షీణిస్తే, ఎన్నికల నిర్వహణలో తీవ్రమైన అవాంతరాలు ఏర్పడతాయి. ఇది ఎన్నికల ప్రక్రియను ఆలస్యం చేయడమే కాకుండా, పారదర్శకతపై కూడా అనుమానాలను రేకెత్తిస్తుంది. ఒకవేళ ఉద్యోగులు విధులను బహిష్కరిస్తే, అది ప్రభుత్వానికి రాజకీయంగా పెద్ద దెబ్బ అవుతుంది. ప్రభుత్వ వ్యతిరేకతను పెంపొందించడానికి ప్రతిపక్ష పార్టీలకు ఇది ఒక అస్త్రంగా మారుతుంది. ఈ నేపథ్యంలో, ఉద్యోగుల ఆందోళనను ఉపశమింపజేయడం ప్రభుత్వానికి కేవలం పాలనాపరమైన అవసరం మాత్రమే కాకుండా, ఎన్నికల ముందు ఒక రాజకీయ అనివార్యతగా మారింది. ఉద్యోగుల మద్దతు లేకపోతే ఎన్నికలలో విజయం సాధించడం అసాధ్యం అని ప్రభుత్వానికి తెలుసు. అందువల్ల, ఎన్నికల సవాళ్లను ఎదుర్కోవడానికి ప్రభుత్వం తక్షణమే ఉద్యోగులతో ఒక పరిష్కారానికి రావాల్సిన ఒత్తిడిలో ఉంది.



## వాసవి కన్యకాపరమేశ్వరి ఆలయంలో శ్రావణ మాసం పూజలు



**తెలంగాణ సేన న్యూస్ :** గజ్వేల్ లోని రామాలయంలో గల శ్రీ వాసవి కన్యకాపరమేశ్వరి అమ్మవారి ఆలయంలో శ్రావణ మాసం చివరి శుక్రవారం సందర్భంగా ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో వాసవి కన్యకా పరమేశ్వరి అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించి 56 రకాల పిండి వంటలు అమ్మవారికి సమర్పించిన మహిళా మణులు, ఈ కార్యక్రమంలో పాల్గొన్న కిరణ వర్తక సంఘం అధ్యక్షుడు సిద్ది బిక్షపతి, నాచారం దేవస్థానం డైరెక్టర్ జగ్గయ్యగారి శేఖర్,అయ్యప్ప దేవాలయం కమిటీ చైర్మన్ ఎర్రం శ్రీనివాస్,ఆర్యవైశ్య మహాసభ పట్టణ అధ్యక్షుడు అత్తెల్లి శ్రీనివాస్, గంగిశెట్టి వెంకటేశం, పాల్గొని వారు మాట్లాడుతూ అందరికి శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి అమ్మవారి కరుణాకటాక్షాలు ఉండాలని కోరుకుంటూ శ్రావణమాసం చివరి శుక్రవారం పురస్కరించుకొని ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో అమ్మవారికి ప్రత్యేక పూజలు వివిధ రకాల పిండి వంటలు సమర్పించడం జరిగిందని ఇంతటి చక్కటి కార్యక్రమానికి సహకరించిన ప్రతి ఒక్కరికి ధన్యవాదాలు తెలిపారు.ఈ కార్యక్రమంలో శంకర్ పంతులు, సిద్ది నవీన్,ఉప్పల కృష్ణమూర్తి, నాగేంద్రం, కాశినాధ్, సిద్ది రామచంద్రం,ఉప్పల చంద్రశేఖర్, కైలాస ప్రశాంత్, తేరాల రాజు, గందే యాదగిరి, బిక్కుమాళ్ళ నాగరాజు, సిరిపురం సత్యనారాయణ, రామారం రమేష్, బచ్చు రవి,గంగిశెట్టి భాస్కర్, ఆంజనేయులు,అత్తెల్లి నాగేందర్,తోట శ్రవణ్,ఎర్రం విక్రాంత్,గంగిశెట్టి నాగమణి, తురునూరి శారదా,జగ్గయ్యగారి లత, సిద్ది నాగ శ్రీ, వైశ్య సోదరులు సోదరీమణులు భారీ ఎత్తున పాల్గొన్నారు.

## నేనింతే... ప్రతి సమావేశంలో ఇదే తీరు




**తానూర్:ఆగష్టు 22:తెలంగాణ సేన న్యూస్ :** నేనింతే.. ప్రతి సమావేశాల్లో ఇలానే ప్రవర్తిస్తానని తానూర్ తహసిల్దార్ మహేందర్ నాథ్ శుక్రవారం నిర్వహించిన శాంతి కమిటీ సమావేశంలో ప్రవర్తించిన తీరుపై అక్కడున్న అధికారులు, నాయకులు, పలువురు అగ్రహం వ్యక్తం చేస్తున్నారు. వివరాలు లోకెళితే మండల కేంద్రంలోని ఎం ఎస్ ఆర్ ఫంక్షన్ హాల్ లో గణేష్ మండపాలు నిర్వాహకులకు అధికారులకు శాంతి కమిటీ సమావేశాన్ని నిర్వహించారు ఈ సందర్భంగా అధికారులు సర్వసాధారణంగా నిల్చోని మాట్లాడతారు. కానీ తహసిల్దార్ మహేందర్ నాథ్ కుర్చీలో కూర్చొని మాట్లాడడం విహాదస్పదంగా మారింది. ఏది ఏమైనా మండలానికి ముఖ్య శాఖ రెవెన్యూ అధికారి యే ఇలా కూర్చొని మాట్లాడడం పై మండల నాయకులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.

## కాంగ్రెస్ బీజేపీ ప్రభుత్వాలు రైతులకు యూరియ అందించడంలో విఫలం అయింది




**తెలంగాణ సేన న్యూస్ :** బిజెపి కాంగ్రెస్ ఎంపీలను పార్లమెంటుకు పంపింది తెలంగాణ కోసం పోరాడడానికే కదా,వీళ్లకు రైతు గోస గుర్తొస్తలేదా బుర్ర రాము గౌడ్,మాజీ రాష్ట్ర అధ్యక్షులు ఆమ్ ఆద్మీ పార్టీ తెలంగాణ.హేమ సుదర్శన్ జిల్లోజు మాజీ తెలంగాణ ఆమ్ ఆద్మీ పార్టీ మహిళా అధ్యక్షురాలు ప్రత్యేక రాష్ట్ర సాధన ఉద్యమంలోని ప్రధాన ఆకాంక్ష కూడా ఇదే. కానీ జరుగుతున్నది ఏమిటి? యూరియా కోసం రైతుల పడిగాపులు. పెద్ద పెద్ద క్యూ లైన్లు. తోపులాటలు, తొక్కిసలాటలు, పోలీసుల కాపలాలు, తెల్లవారక ముందు నుంచే వరుసలో నిల్చోవడం, నిలబడే సత్తువ లేక తమ బదులుగా చెప్పులను పెట్టడం.ఒకటేమిటి చూసేవారికి కడుపు తరుక్కుపోతోంది. జడి వానలో తడుస్తూ నిల్చోవాల్సి రావడం అన్నింటికన్నా దారుణం.తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా యూరియా కొరత రైతులను తీవ్ర ఇబ్బందులకు గురిచేస్తుంది వర్షాకాలం మరియు రబీ సీజన్ సమయంలో యూరియా అత్యవసరం అవుతుంది కానీ రాష్ట్ర ప్రభుత్వం రైతులకు యూరియాను అందించడంలో విఫలం అయింది. రాష్ట్రానికి 8.30 మెట్రిక్ లక్షల టన్నుల యూరియా కేటాయించబడింది కానీ ఇప్పటివరకు 5.32 లక్షల మెట్రిక్ టన్నుల యూరియా మాత్రమే అందజేయబడింది. రైతులు రోడ్లమీద గంటల తరబడి నిరసనలు తెలుపుతూ యూరియా కోసం నాన్న అవస్థలు పడుతుంటే ప్రభుత్వానికి చీమ కుట్టినట్టు కూడా లేదు.యూరియా సమస్య ఉంది అని తెలంగాణ ప్రభుత్వం ఢిల్లీలో పార్లమెంట్లో నిరసన తెలిపింది కానీ ఇక్కడ వ్యవసాయ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు మాత్రం యూరియా కొరత లేదు రోడ్లపైకి వచ్చే వారందరూ రైతులు కాదు రాజకీయం కోసం వారందరూ రోడ్లపైకి వస్తున్నారని అనడం సిగ్గుచేటు. ప్రభుత్వ పెద్దల అండతో కొందరు బడా వ్యాపారస్తులు బ్లాక్ మార్కెట్లో యూరియాను అమ్ముతున్నారు వారిని కట్టడి చేయవలసిన బాధ్యత ప్రభుత్వంపై ఉంది.ఇప్పటికైనా రైతులకు సకాలంలో యూరియాను సరఫరా చేసి మరి సమస్యలను తీర్చాలి లేదంటే రైతుల పక్షాన నిలబడి ఆమ్ ఆద్మీ పార్టీ పోరాటం చేస్తుంది .రైతులు రోడ్లమీద నిలబడి నిరసన తెలుపుతూ ఉంటే ముఖ్యమంత్రి ఢిల్లీలో చెక్కర్లు కొడుతూ తన పదవిని కాపాడుకొనే పనిలో నిమగ్నమయ్యారు.ఖబర్దార్ రేవంత్ రెడ్డి రైతులకు న్యాయం చేయకపోతే నిన్ను ముఖ్యమంత్రి పదవి నుండి తొలగించాలని రైతులు పోరాటాలు చేయడానికి సిద్ధంగా ఉన్నారు వారికి ఆమ్ ఆద్మీ పార్టీ అండగా ఉంటుంది.యూరియా అందకపోతే పంటలు ఎదగవు మరియు దిగుబడి రాదు దీంతో రైతులు అప్పులపాలై ఆత్మహత్య చేసుకోవాల్సిన పరిస్థితి ఏర్పడుతుంది కాబట్టి ప్రభుత్వం వెంటనే యూరియాను సరఫరా చేసి రైతు ఆత్మహత్యలను నివారించాలి.ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారు మీరు ఢిల్లీ చుట్టూ తిరగడం కాదు పల్లెల్లో తిరిగి రైతు సమస్యలను తెలుసుకొని వారికి అండగా నిలబడాలి మళ్లీ పాత రోజులు తీసుకొస్తాం అంటే ఇదేనా మీరు తీసుకొచ్చిన పాత రోజులు ఖబర్దార్ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి రైతులకు న్యాయం చేయని పక్షంలో పెద్ద ఎత్తున పోరాటాలకు ఆమ్ ఆద్మీ పార్టీ సిద్ధంగా ఉంది.ప్రపంచంలో రైతును ఏడిపించిన ఏ ప్రభుత్వం కూడా నిలబడలేదు కాబట్టి వెంటనే రైతులకు న్యాయం చేయాలని ఆమ్ ఆద్మీ పార్టీ డిమాండ్ చేస్తుంది.ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు మామిడి శెట్టి శివాజీ, దర్శనం రమేష్, బత్తిని తిరుపతయ్య పాల్గొన్నారు.

## మెగాస్టార్ చిరంజీవికి జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన గుడాల రాధాకృష్ణ



**తెలంగాణ సేన న్యూస్ :** సిద్దిపేట జిల్లా గజ్వేల్ ప్రజ్ఞాపూర్ మున్సిపల్ కు చెందిన ఆర్యవైశ్య నాయకులు లయన్స్ క్లబ్ పాస్ట్ రీజియన్ చైర్మన్ గుడాల రాధాకృష్ణ మెగాస్టార్ చిరంజీవి కి పుట్టిన రోజు సందర్భంగా వారికి ప్రత్యేక అభినందనలు శుభాకాంక్షలు తెలిపారు, గతంలో చిరంజీవితో కలిసి తీసుకున్న ఛాయాచిత్రాలను సోషల్ మీడియాలో షేర్ చేసుకున్నారు శుక్రవారం గజ్వేల్ లో గుడాల రాధాకృష్ణ మాట్లాడుతూ మన అందరి ఆత్మీయ సినీ నటుడు మెగాస్టార్ చిరంజీవి జన్మదినం సందర్భంగా వారికి జన్మదిన శుభాకాంక్షలు, ఫేస్ బుక్ లో తెలియజేయడం జరిగిందని, వారు ఇలాంటి పుట్టినరోజు వేడుకలు మరెన్నో జరుపుకోవాలని భవిష్యత్తులో మరింత ఉన్నత శిఖరాలకు చేరుకోవాలని కోరుకోవడం జరిగిందని అన్నారు.

# ఘనంగా పనుల జాతర కార్యక్రమం







**కొత్తగూడ - గంగారం తెలంగాణ సేన :** తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా ఘనంగా పనుల జాతర కార్యక్రమం కొత్తగూడ గంగారం ఉమ్మడి మండలాల్లో పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపన భూమి పూజ లబ్ధిదారులకు సంబంధిత పత్రాలు అందజేసిన తెలంగాణ రాష్ట్ర పంచాయతీరాజ్ శాఖ గ్రామీణ అభివృద్ధి శాఖ స్త్రీ శిశు సంక్షేమ శాఖ మంత్రివర్యులు డాక్టర్ అనసూయ సీతక్క అర్హులైన ప్రతి ఒక్కరికి నూతన రేషన్ కార్డులు మంజూరు, దేశంలో ఎక్కడా లేనివిధంగా సన్నబియ్యం పథకం ప్రవేశపెట్టిన ఇందిరమ్మ ప్రభుత్వం,పేద బడుగు బలహీన వర్గాల అభ్యున్నతికి కృషి చేస్తున్న ఇందిరమ్మ ప్రభుత్వం రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణ అభివృద్ధి, స్త్రీ శిశు సంక్షేమ శాఖ మంత్రి ధనసరి అనసూయ సీతక్క పనుల జాతర-2025, కార్యక్రమంలో భాగంగా పనుల ప్రారంభోత్సవాలు, కొత్తగా చేపట్టే పనుల భూమి పూజా కార్యక్రమాలు, శుక్రవారం కొత్తగూడ, గంగారం మండల కేంద్రలలో వివిధ అభివృద్ధి పనులకు శంకుస్థాపన, చేసి హరితహారం కార్యక్రమంలో మొక్క నాటారు, అనంతరం గంగారం రైతు వేదికలో రేషన్ కార్డుల పంపిణీ చేశారు.కొత్తగూడ మండల కేంద్రంలో 12, లక్షల వ్యయంతో నిర్మించనున్న అంగన్వాడి కేంద్రానికి భూమి పూజ చేశారు.తిరుమలగండి - పూట్టల భూపతి గ్రామాల మధ్య 1,కొట్టి 60 లక్షలతో నిధులతో రోడ్డు పనులకు శంకుస్థాపన చేశారు.గంగారం హాస్టల్ గుంపు, ఎంపీడీవో కార్యాలయం ప్రాంగణంలో మొక్క నాటి నీరు పోసారు.1కోటి 50 లక్షల నిధులతో నిర్మించనున్న గంగారం మండలం ప్రజా పరిషత్ కార్యాలయ నూతన భవన్ నిర్మాణం కోసం భూమి పూజ చేసారు.గంగారం కేంద్రంలోనీ రైతు వేదికలో మండలానికి చెందిన (825) లబ్ధిదారులకు రేషన్ కార్డులు పంపిణీ చేసారు.ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ రాష్ట్రవ్యాప్తంగా పనుల జాతర - 25, కార్యక్రమాన్ని ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా చేపట్టి నిర్వహిస్తుందని, గ్రామాల అభివృద్ధికి కృషి చేస్తున్నామని, దేశంలో ఎక్కడా లేనివిధంగా రాష్ట్రంలో సన్న బియ్యం పంపిణీ, రైతు భరోసా, బీమా, పెట్టుబడి సహాయం, రుణమాఫీ వడ్డీలేని రుణాలు, 200 వందల యూనిట్ల ఉచిత విద్యుత్, మహ లక్ష్మీ పథకం అమలు, గృహ జ్యోతి పథకం కింద 500 లకే సబ్సిడీ గ్యాస్ పంపిణీ, ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణం పథకం ప్రవేశపెట్టి అర్హులైన ప్రతి ఒక్కరికి ఇండ్లు మంజూరు చేయడం జరుగుతుందన్నారు.గతంలో రేషన్ కార్డులు పంపిణీ లేక ప్రజలు అనేక ఇబ్బందులకు గురయ్యారని, ప్రస్తుతం ఇందిరమ్మ ప్రభుత్వంలో రాష్ట్ర వ్యాప్తంగా రేషన్ కార్డులు పంపిణీ చేయడం జరుగుతుందన్నారు.మహిళలకు వడ్డీ లేని రుణాలు అందించి వారి ఆర్థిక అభివృద్ధి కోసం ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న స్వయం సహాయక సంఘాల ద్వారా మహిళలకు బస్ లు, పెట్రోల్ పంపులు నిర్వహణ, ఇందిరా మహిళా శక్తి క్యాంటీన్ల నిర్వహణ, చేస్తుందన్నారు,గంగారం మండలంలో మహిళల ఆర్థిక అభివృద్ధి కోసం సోలార్ ఉత్పత్తి, కోళ్ళ ఫామ్ హార్టికల్చర్ వ్యవసాయ, సహకార, గ్రామీణ ప్రాంతాల్లో దొరికే ఉత్పత్తుల వినియోగం పై తదితర రంగాల్లో ఉపాధి అవకాశలు కల్పించేందుకు ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందని, మంత్రి అన్నారు,రాష్ట్ర వ్యాప్తంగా యూరియా పంపిణీ కోసం కేంద్ర ప్రభుత్వంతో చర్చలు జరిపి కొరత నివారణకు పకడ్బందీ ఏర్పాట్లు చేస్తున్నట్లు, రైతులు ఎలాంటి ఆందోళన చెందాల్సిన అవసరం లేదని తెలిపారు,ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ స్థానిక సంస్థలు లెనిన్ వత్సల్ టోప్పో, ఎస్పీ సుధీర్ రామ్నాథ్ కేకన్, రెవెన్యూ డివిజనల్ అధికారినీ కృష్ణవేణి, డిఆర్డిఓ ప్రాజెక్ట్ డైరెక్టర్ మధుసూదన రాజు, జెడ్పి సీఈవో పురుషోత్తం, డిపిఓ హరిప్రసాద్, డిఎసఓ ప్రేమ్ కుమార్, ఏడిఏ శ్రీనివాస్, సిడిపిఓ నిలోఫర్ అజ్మీ, తహసిల్దార్ బాల కృష్ణ, ఏంపిడిఓ మున్నార్, ఈఈ ట్రైబల్ వెల్ఫేర్, పంచాయతీ రాజ్, వీరభద్రం, విద్యాసాగర్, తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థుల సమగ్రాభివృద్ధియే లక్ష్యం

**సమీక్షా సమావేశంలో వీసీ ప్రొఫెసర్ గోవర్ధన్**



**తెలంగాణ సేన ( ప్రతినిధి బాసర ) ఆగస్టు 22 :** నిర్మల్ జిల్లా :-ఆర్జీయూకేటీ బాసరలో వైస్ చాన్స్‌లర్ ప్రొఫెసర్ గోవర్ధన్ అధ్యక్షతన జరిగిన సమీక్షా సమావేశంలో ప్రొఫెసర్ మురళీధర్షన్, విభాగాధి పతులు హాజంయ్యారు. ఈ సమావేశంలో విద్యా కార్యక్రమాలు సజావుగా కొనసాగుతున్న విధానం, విద్యార్థుల తరగతులు, ల్యాబ్‌లు, సెమినార్లు, ప్రాజెక్టులు రాబోయే విద్యా ప్రణాళికలపై చర్చించారు. క్యాంపస్ సౌకర్యాలు, వసతి గృహాల్లో వాతావరణం, ఆహార వసతులు, శుభ్రత, ఆరోగ్య సౌకర్యాలు లైబ్రరీ, క్రీడా తదితర సదుపాయాలపై సమగ్ర సమీక్ష చేపట్టారు.వైస్ చాన్స్‌లర్ ప్రొఫెసర్ గోవర్ధన్ మాట్లాడుతూ – "విద్యార్థుల విద్యా నాణ్యతను పెంపొందించడం, వారికి సౌకర్యవంతమైన వాతావరణాన్ని కల్పించడం మన ప్రధాన బాధ్యత. ప్రతి విభాగాధిపతి, సెక్షన్ హెడ్, అధ్యాపకులు, సిబ్బంది సమన్వయంతో పనిచేస్తేనే క్యాంపస్‌లో సమగ్ర అభివృద్ధి సాధ్యమవుతుంది" అని అన్నారు.అలాగే విద్యార్థుల శ్రేయస్సు కోసం మెంటారింగ్ సిస్టమ్, కౌన్సిలింగ్, నైపుణ్యాభివృద్ధి శిక్షణలు, పరిశోధన అవకాశాలు, పరిశ్రమలతో అనుసంధానం వంటి అంశాలను మరింత బలోపేతం చేయాలని సూచించారు.విద్యార్థుల సమస్యలను సమయానుసారం పరిష్కరించడం, వారికి భద్రత, ఆరోగ్యం, సృజనాత్మక అభివృద్ధి కలిగించే వాతావరణాన్ని కల్పించేందుకు తగిన చర్యలు తీసుకోవాలని వీసీ సంబంధిత అధికారులను ఆదేశించారు.ఈ సమావేశంలో హాజరైన విభాగాధిపతులు, అసోసియేట్ డీన్స్, సిబ్బంది వీసీ సూచనలను ఆమోదిస్తూ, విద్యార్థుల కోసం మరింత నాణ్యమైన సేవలు అందించేందుకు కట్టుబడి ఉన్నామని హామీ ఇచ్చారు.

తెలంగాణ సేన
TELANGANA SENA TELUGU DAILY
తెలుగు దినపత్రిక
శనివారం 23 - 08 - 2025

## బాసరలో పంచాయతీరాజ్ శాఖ ఆధ్వర్యంలో పనుల జాతర



**తెలంగాణ సేన ( ప్రతినిధి బాసర ) ఆగస్టు 22 :** నిర్మల్ జిల్లా బాసర మండల కేంద్రంలో పంచాయతీరాజ్ శాఖ ఆధ్వర్యంలో స్థానిక కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు.మమ్మాయి రమేష్,ఎంపీడీవో.దేవేందర్ రెడ్డి, పంచాయతీ కార్యదర్శి. ప్రసాద్ గౌడ్ పనుల జాతర పనులను ప్రారంభించారు. పొలాలకు మట్టి రోడ్లు,అంతర్గత సీసీ రోడ్లు,వాటర్ షెడ్లు, పశువుల కొట్టాలు, నర్సరీల పెంపకం, తదితర పనులు చేపడతామన్నారు. పశువుల షెడ్డు నిర్మాణం కొరకు రాష్ట్ర ప్రభుత్వం 85 వేల రూపాయల యూనిట్ ను మంజూరు చేస్తుందన్నారు.ప్రతి ఒక్క రైతు రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన పనుల జాతరను సద్వినియోగం చేసుకోవాలన్నారు.

## కాంగ్రెస్ పార్టీలో చేరిన హుజూరాబాద్ బీఆర్ఎస్ నాయకులు

**తనుగుల పాక్స్ చైర్మెన్ పోల్సాని వెంకటేశ్వర్ రావు,బిజిగిరి షరీఫ్ మాజీ సర్పంచ్ యుగంధర్ రెడ్డి కాంగ్రెస్ లో చేరిక..**

**కాంగ్రెస్ ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలకు,ప్రణవ్ నాయకత్వాన్ని బలపరిచేందుకు పార్టీలో చేరుతున్నట్లు వెల్లడి**







**తెలంగాణ సేన హుజురాబాద్ ప్రతినిధి ఆగస్టు 22 :** రానున్న స్థానిక సంస్థల ఎన్నికలకు ముందు బీఆర్ఎస్ పార్టీకి గట్టి ఎదురుదెబ్బ తగిలింది.జమ్మికుంట మండల పరిధిలోని తనుగుల,బిజిగిరి షరీఫ్ గ్రామాల పరిధిలోని పలువురు నాయకులు బీఆర్ఎస్ పార్టీకి రాజీనామా చేసి కాంగ్రెస్ పార్టీలో చేరారు.ఈ మేరకు కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు ప్రణవ్.తనుగుల పాక్స్ చైర్మెన్ పోల్సాని వెంకటేశ్వర్ రావు,బిజిగిరి షరీఫ్ గ్రామ తాజా,మాజీ సర్పంచ్ కటంగురి యుగంధర్ రెడ్డి లు పార్టీలో చేరారు.అనంతరం వారు మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వంలోకి వచ్చిన 18 నెలల్లో అనేక సంక్షేమ పథకాలు అమలు చేస్తూ పేదవాడికి వెన్నెముకలాగా మారిందని,ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత సొసైటీలకు రెండు సార్లు కొనసాగింపు ఇచ్చినందుకు ప్రభుత్వానికి,హుజూరాబాద్ ఇంచార్జి గా ఉన్న ప్రణవ్ కు ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలిపారు.రానున్న రోజుల్లో హుజూరాబాద్ నియోజకవర్గ అభివృద్ధి ప్రణవ్ తోనే సాధ్యమని ఆ వంతుగా కృషి చేస్తామని తెలిపారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.

## కాళి కుర్చీలతో దర్శనమిస్తున్న పనుల జాతర కార్యక్రమం

**పార్టీలకు అతీతంగా జరిగే పనులు జాతర కార్యక్రమని ప్రజల్లోకి తీసుకెళ్లడంలో విఫలమైన చిన్నగుడురు మండల అధికారులు**



**మహుబుబాబాద్ జిల్లా చిన్న గూడూరు తెలంగాణ సేన ఆగస్టు 22 :** కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన రెండు సంవత్సర కాలంలో చిన్నగుడురు గ్రామపంచాయతీ పరిధిలో పలు అభివృద్ధి కార్యక్ర ౦మాలు, చేపట్టడం జరిగింది. దిని ఉద్దేశించి రాష్ట్ర ప్రభుత్వం గ్రామ పంచాయతీలలో పనుల, జాతర, కార్యక్ర మాన్ని ,గ్రామపంచాయతీ గ్రామ సభలో కాంగ్రెస్ ప్రభుత్వం. అధికారంలోకి వచ్చాక గ్రామంలో చేప్పనట్టిన పనుల మీద పార్టీలకు అతీతంగా పనులు జాతర గ్రామ సభ నిర్వహించి చేపట్టిన సంక్షేమ కార్యక్రమాల గురించి ప్రజలకు,అవగాహన,కల్పించాల్సింది.ఇలాంటి కార్యక్రమానికి ప్రజలు ఎవరూ రాకపోయేసరికి కాళి కుర్చీలు దర్శనమిస్తున్నాయి ప్రజల్లోకి కార్యక్రమాన్ని తీసుకు పోవడంలో అధికారులు విఫలమయ్యారని గ్రామ ప్రజలు చర్చించుకుంటున్నారు.

## కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం వల్లనే తెలంగాణలో యూరియా కొరత

**చిన్నగూడూరు మండల యూత్ కాంగ్రెస్ లీడర్ గాడి పెల్లి జీవన్**



**మహుబుబాబాద్ జిల్లా చిన్న గూడూరు మండలం తెలంగాణ సేన ఆగస్టు 22 :** రాష్ట్రానికి రావలసిన 9.80 లక్షల మెట్రిక్ టన్నుల యూరియాను బిజెపి ప్రభుత్వం ఇవ్వకుండా కుట్ర చేస్తూ కేవలం 5.32 లక్షల మెట్రిక్ టన్నుల యూరియా మాత్రమే సరఫరా చేసి తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ ప్రభుత్వాన్ని ఇబ్బందులకు గురి చేయడం బిజెపి ప్రభుత్వ వైఖరిని చిన్నగూడూరు మండల యూత్ కాంగ్రెస్ నాయకులు గాడి పెల్లి జీవన్ తెలిపారు తెలంగాణ రాష్ట్రం నుంచి గెలిచిన బిజెపి పార్టీ ఎంపీలు కేంద్ర మంత్రులు ఉన్న తెలంగాణ రైతులు యూరియా కోసం అరిగోశలు పడుతుంటే మీ కనులకు కనబడడం లేదాని? ప్రశ్నించారు పార్లమెంటు ఆవరణలో కాంగ్రెస్ ఎంపీలు ధర్నా ఆందోళన చేస్తేనే 50 వేల మెట్రిక్ టన్నుల యూరియాను తక్షణమే సరఫరా చేస్తామని కేంద్ర ప్రభుత్వం ప్రకటించిందని గుర్తు చేశారు వెంటనే తెలంగాణకు వాటకు రావలసిన యూరియా కొరత లేకుండా కేంద్ర ప్రభుత్వం చూడాలని డిమాండ్ చేశారు.

## మార్వాడి గో బ్యాక్ స్వచ్ఛంద బంద్ విజయవంతం



**తెలంగాణ సేన న్యూస్ ఆగస్టు 22 :** మిడ్జిల్ మండలం వ్యాప్తంగా మార్వాడి గో బ్యాక్ అనే ఒక నిదానం మార్వాడి వ్యాపార పై నిరసన నేడు తెలంగాణ రాష్ట్ర బంద్ పిలుపుమేరకు లో మిడ్జిల్ మండల లోని స్వచ్ఛందంగా దుకాణాలు మూసివేశారు. ఈ సందర్భంగా వ్యాపార సంఘం అధ్యక్షులు గంజి కృష్ణ మాట్లాడుతూ మార్వాడీలు ప్రజలకు బిజినెస్ అవకాశం లేకుండా చేస్తున్నారని తమ వస్తువులు తక్కువ ధరకు ఇక్కడ విక్రయిస్తూ స్థానిక తెలుగు వ్యాపారులకు గిరాకి లేకుండా చేస్తున్నారని పేర్కొన్నారు. వాచ్మెన్ నుంచి సర్వెంట్ల వరకు తమ వారికి ఉద్యోగ ఉపాధి కల్పిస్తున్నారు తమ స్థానికుల ఉద్యోగులు ఇవ్వడం లేదని విమర్శించారు స్థానికులకు ఉపాధి లేకుండా ఉన్న వ్యాపారులకు గిరాకీ లేకుండా చేస్తూ ఇక్కడ ప్రజలను తీవ్ర ఇబ్బందులు గురి చేస్తున్నారని ఈ విషయం పరిధిలోకి తీసుకోవలసిన అవసరం ఎంతైనా ఉందన్నారు నాణ్యత లేని వస్తువులను తక్కువ ధరకు విక్రమిస్త ప్రజలను మోసం చేస్తూ వ్యాపారం చేసుకుంటున్నారని ఇది ఎంతవరకు సమాజాన్ని ప్రశ్నించారు. ఈ విధానం స్వాగతం పలకవలసిన అవసరం ఎంతైనా ఉందని తెలిపారు నిరసన కార్యక్రమం పరిధిలోకి తీసుకొని అన్ని వ్యాపార సముదాయాలు బందు పార్టీ పాటించినందుకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు ఈ కార్యక్రమంలో వ్యాపార సంఘం సభ్యులు పాల్గొన్నారు

# సిపిఎస్ అంతం-పి ఆర్ టి యు తెలంగాణ పంతం

**నిర్మల్:ఆగష్టు 22:తెలంగాణ సేన న్యూస్ :** ఆగస్టు 24 దీక్షను విజయవంతం చేయండి.తెలంగాణ రాష్ట్రంలోని ఉద్యోగ ఉపాధ్యాయులకు ప్రస్తుతం ఉన్న సిపిఎస్ ను రద్దు పరిచి, ఓ పి ఎస్ సాధనే లక్ష్యంగా ఆగస్టు 24న హైదరాబాదులోని ఇందిరా పార్కు నందు జరుప తలపెట్టిన వివరణ దీక్షను విజయవంతం చేయాలని తెలంగాణ పిఆర్టియు నిర్మల్ జిల్లా ప్రధాన కార్యదర్శి సొప్పర్ వార్ శంకర్ పిలుపునిచ్చారు.తెలంగాణ రాష్ట్ర సాధనే లక్ష్యంగా, చేస్తున్న ఉద్యోగాలను పణంగా పెట్టి తెలంగాణ ప్రాంతంలోని ప్రభుత్వ ఉద్యోగులు ఉపాధ్యాయులు ప్రజలతో కలిసి సకలజనుల సమ్మె చేపట్టడంతో ఉద్యమం ఉవ్వెత్తున ఎగిసి పడిందని తద్వారా తెలంగాణ రాష్ట్రం ఏర్పడిందని గుర్తు చేశారు. తెలంగాణ ఉద్యమ సాధన సమయంలో తెలంగాణ రాష్ట్రం సాధించుకున్న తర్వాత సిపిఎస్ విధానాన్ని రద్దుపరిచి ఓ పి ఎస్ విధానాన్ని రాష్ట్రంలో అమలు చేసుకోవడం జరుగుతుందని గత ముఖ్యమంత్రి చంద్రశేఖర రావు ఉద్యోగుల వద్ద నమ్మబలికారని గుర్తు చేశారు. ముఖ్యమంత్రి పీఠం అధిష్టించగానే కెసిఆర్ ఉద్యోగులకు నమ్మకద్రోహం చేయడం జరిగిందన్నారు. కేంద్ర ప్రభుత్వం 2014, జూన్ 18న రాష్ట్రములో సిపిఎస్ మరియు ఓపిఎస్ లో ఏది అమలు చేస్తారో సూచించమని కోరడం జరిగిందన్నారు. సమాధానంగా 2014ఆగస్టు 23 న ,జీవో 28 ద్వారా రాష్ట్రంలో సిపిఎస్ విధానాన్ని అమలు పరిచిన కెసిఆర్ ఉద్యోగుల పట్ల నమ్మకద్రోహానికి పాల్పడ్డారని విమర్శించారు. తెలంగాణ పిఆర్టియు వ్యవస్థాపక అధ్యక్షులు గాల్ రెడ్డి హర్షవర్ధన్ రెడ్డి కెసిఆర్ ను స్వయంగా కలిసి ఉద్యమ సమయంలో చేసిన వాగ్దానాన్ని గుర్తుచేసినప్పటికీ ముఖ్యమంత్రి పెడచెవిన పెట్టడం జరిగిందన్నారు. సిపిఎస్ విధానానికి వ్యతిరేకంగా ఉద్యమాన్ని లేవనెత్తిన ఏకైక ఉపాధ్యాయ సంఘ నాయకుడు హర్ష వర్ధన్ రెడ్డి అని , ఉద్యోగ ఉపాధ్యాయులతో కలిసి ఇందిరా పార్క వద్ద నిరసన దీక్ష చేపట్టడం జరిగిందన్నారు. ఆగస్టు 24 నిజమైన సిపిఎస్ విద్రోహ దినంగా గుర్తించాలన్నారు. ఉపాధ్యాయుల హక్కులను పణంగా పెట్టి, తమ వ్యక్తిగత ప్రయోజనాలు , పైరవీలు ధ్యేయంగా భావించి తమది పెద్ద ఉపాధ్యాయ సంఘంగా చెప్పు కోనే నాయకులు ముఖ్యమంత్రి చంద్రశేఖర రావుకు భజనపరులుగా మారిన వైనం ఉపాధ్యాయులు గమనించాలన్నారు. రాష్ట్రంలో రేవంత్ రెడ్డి ప్రభుత్వం ఏర్పడిన తర్వాత హర్షవర్ధన్ రెడ్డి చేసిన పోరాటాల ఫలితంగా భాషా పండితులు, వ్యాయామ ఉపాధ్యాయుల ఉన్నతీకరణ జరిగిందన్నారు. టెట్ తో సంబంధం లేకుండాగెజిటెడ్ ప్రధానోపాధ్యాయులకు, స్కూల్ అసిస్టెంట్లకు పదోన్నతులు కల్పించిన ఘనత హర్షవర్ధన్ రెడ్డికి దక్కుతుందన్నారు. గాల్ రెడ్డి హర్షవర్ధన్ రెడ్డి ఆధ్వర్యంలో ఆగస్టు 24న ఇందిరా పార్కులో జరగనున్న సిపిఎస్ వివరణ దీక్షకు అధిక సంఖ్యలో ఉపాధ్యాయులు తరలివచ్చి విజయవంతం చేయాలని సూచించారు.



## పట్టణాలు, గ్రామంలో పడక వేసిన శానిటేషన్ పనులను వేగవంతం చేయాలి



**మహుబుబాబాద్ జిల్లా తెలంగాణ సేన ఆగష్టు 22 :** తెలంగాణ రాష్ట్రంలోని కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చినక గ్రామాలలో శానిటేషన్ పనులు మొత్తం పడక వేసిన పరిస్థితి నెలకొని ఉందని సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ తెలంగాణ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు పాయం చిన్న చంద్రన్న అన్నారు. నేడు మహబూబాబాద్ మున్సిపాలిటీలో ప్రతినిధి బృందంగా వినతిపత్రం ఇచ్చారు. అనంతరం ఆయన మాట్లాడుతూ మునిసిపాలిటీ పరిధిలో చెత్తాచెదారం పేరుకుపోయి మురికి వాసనతో కంపు కొడుతున్నటువంటి తరణం నెలకొని ఉందని ఇటువంటి పరిస్థితుల్లో ప్రజలకు అనేక ఇబ్బందులు ఎదుర్కొంటూ విష జ్వరాలతో ముఖ్యముగా మలేరియా, డెంగ్యూ వివిధ వ్యాధులతో ఇబ్బంది పడుతున్నరని అన్నారు.కొందరు చనిపోతున్నారు. ఈ పరిస్థితుల్లో సిపిఐ (ఎంఎల్) మాస్ లైన్ గ్రామస్థాయి నుండి సర్వేలు నిర్వహించి ప్రభుత్వం అవలంబిస్తున్నటువంటి ద్వంద వైఖరిని విడనాడి ప్రజలకు మెరుగైన పరిపాలనను అందించాలని డిమాండ్ చేశారు. మాది సంక్షేమం ప్రభుత్వం అంటున్న రేవంత్ రెడ్డి చెబుతున్న మాటలలో ఏమాత్రం నిజాయితీ లేదనిఅన్నారు. మల్టీపర్పస్ వర్కర్లకు కనీసం జీతాలు కూడా చెల్లించే పరిస్థితి లేదని స్థానిక సంస్థలు ఎన్నికలు జరగకపోవడంతో పంచాయతీకి నిధులు లేక కనీసం బ్లీచింగ్ పౌడర్లు దోమల నివారణ ఫాగింగ్లు చేయించే పరిస్థితి లేదన్నారు. మురికి కాలువలో పేరుకుపోయిన మురికిని తొలగించే పరిస్థితి లేదని, వివిధ పంచాయతీలో ట్రాక్టర్లు రిపేర్లు ఉన్నాయని పేరుతో చెత్తాచెదారం పేర్కపోయినటువంటి పరిస్థితి నెలకొని ఉందన్నారు. అధికారులు స్పెషల్ ఆఫీసర్లు తక్షణమే దృష్టిని కేంద్రీకరించి పేర్కొన్న చెత్తచెదారాన్ని తొలగించి శానిటేషన్ పనులను వేగవంతం చేయాలని వారు డిమాండ్ చేసారు.అనంతరం కమిషన్ ఆఫీస్ లో కు వినతి పత్రం ఇచ్చారు. ఇంకా ఈ కార్యక్రమం లో సిపిఐ (ఎంఎల్) మాస్ లైన్ వరంగల్ ఉమ్మడి జిల్లా కార్యదర్శి కొత్తపల్లి రవి, %జూఎశ్రీ% జిల్లా నాయకులు యాకుబ్ పాషా, ప్రవీణ్ %ఖఱబఎ౦% నాయకులు ఇస్లావత్ రామచందర్ తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

# టౌన్ ప్లానింగ్ అధికారిపై ఫిర్యాదు

**టౌన్ ప్లానింగ్ విభాగంలో భారీ అవకతవకలు**

**హుజురాబాద్ లో సెట్ బ్యాక్, అనుమతులు లేని నిర్మాణాలపై చర్యలు శూన్యం**

**అధికారులు స్పందించకపోతే లోకాయుక్త లో ఫిర్యాదు చేస్తా**

**ఆల్ ఇండియా స్టూడెంట్స్ బ్లాక్ తెలంగాణ రాష్ట్ర కన్వీనింగ్ కమిటీ మెంబర్ కొలుగూరి సూర్యకిరణ్**



**తెలంగాణ సేన హుజురాబాద్ ప్రతినిది ఆగష్టు 22 :** హుజురాబాద్ టౌన్ ప్లానింగ్ అధికారిపై మున్సిపల్ కమిషనర్ %ఓ% డైరెక్టర్ ఆఫ్ అడ్మినిస్ట్రేషన్ (సీడిఎంఎ )కు మరియు డి టి %ఓ% సీ పి డైరెక్టర్ కు వేరు వేరుగా ఫిర్యాదు చేసినట్లు ఆల్ ఇండియా స్టూడెంట్స్ బ్లాక్ తెలంగాణ రాష్ట్ర కన్వీనింగ్ కమిటీ మెంబర్ కొలుగూరి సూర్యకిరణ్ తెలిపారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ హుజురాబాద్ పట్టణంలో సెట్ బ్యాక్ తీసుకోకుండా మరియు అనుమతులు లేకుండా యదేచ్ఛగా తమ ఇష్టానుసారంగా అక్రమ నిర్మాణాలు చేపడుతున్నారు అదేవిధంగా అనుమతులు పొందిన నిర్ణీత స్థలంలో కాకుండా తమ ఇష్టానుసారంగా నిర్మాణాలు చేపడుతూ ప్రభుత్వానికి రావలసిన ఆదాయానికి గండి కొడుతున్నారు ఇట్టి నిర్మాణాలను అడ్డుకొని చర్యలు తీసుకోవలసిన టౌన్ ప్లానింగ్ అధికారి వాటిని పట్టించుకోకపోవడం పలు అనుమానాలకు తావిస్తోంది ఇట్టి విషయమై మున్సిపల్ కమిషనర్ హుజురాబాద్ గారికి ఫిర్యాదు చేయగా ఎటువంటి చర్యలు తీసుకోలేదని ఇదే విషయాన్ని జిల్లా కలెక్టర్ గారికి ప్రజావాణిలో ఫిర్యాదు చేసినప్పటికీ వారు కూడా ఎటువంటి చర్యలు తీసుకోలేదని ఆవేదన వ్యక్తం చేశారు అందుకే ఈ విషయాన్ని కమిషనర్ అండ్ డైరెక్టర్ ఆఫ్ మున్సిపల్ అడ్మినిస్ట్రేషన్ గారి దృష్టికి తీసుకు వచ్చినట్లు తెలిపారు ఇప్పటికైనా స్పందించి బాధ్యులపై చర్యలు తీసుకోవాలని లేని పక్షంలో లోకాయుక్త లో ఫిర్యాదు చేస్తానని తెలిపారు.

## ముధోల్‌లో ఘనంగాపోలాల అమావాస్య





**ముధోల్ 22 ఆగస్టు (తెలంగాణ సేన న్యూస్) :** మండల కేంద్రమైన ముధోల్‌తో పాటు వివిధ గ్రామాల్లో శుక్రవారం ఎడ్ల పొలాల అమావాస్య పండుగను ప్రజలు భక్తి శ్రద్ధలతో ఘనంగా జరుపుకున్నారు.ఈసందర్భంగా రైతులు తమ నేస్తమైన బసవన్న లకు ప్రత్యేకంగా నూతన దుస్తు వులతో అలంకరించి గ్రామాల్లో ని ఆలయాల చుట్టూ ప్రదక్షణ లు చేసిన తర్వాత ప్రధాన కూడళ్లలో ఏర్పాటు చేసిన తోర ణాల వద్ద వేద పండి తుల మంత్రోచ్ఛారణల మధ్య ప్ర త్యేక పూజలు నిర్వహించారు. సం వత్సరం పాటు తమకు చేదో డు వాదోడుగా ఉండే బసవన్నల పం డుగ అయిన పొలాల అమావా స్యను భక్తిశ్రద్ధలతో జరుపుకోవడం ఆనందంగా ఉందన్నారు. వివిధ రకాల వంటకాలను తయారు చేసి బస్వన్నలకు తినిపించారు. గ్రామా ల్లో ఎక్కడ చూసినా పొలాల అమ వాస్య సందడి కనిపించింది. చిన్న పెద్ద అనే తేడా లేకుండా ప్రతి ఒక్కరు ఉత్సాహంగా పొలాల పండుగలో పాల్గొన్నారు.

## విద్యార్థులకు మెనూ ప్రకారం భోజనం అందించాలి



**ముధోల్:ఆగష్టు 22:తెలంగాణ సేన న్యూస్ :** విద్యార్థులకు మెనూ ప్రకారం భోజనాన్ని అందించాలని ఎన్ ఎస్ యూఐ ముధోల్ నియోజకవర్గ నాయకులు శశికుమార్ అన్నారు. శుక్రవారం ఏర్పాటు చేసిన విలేకరులు సమావేశంలో ఆయన మాట్లాడారు. ముధోల్ నియోజకవర్గంలోని పాఠశాలలు, కళాశాలలు సందర్శిస్తానని తెలియజేశారు. విద్యార్థులకు నాణ్యతతో కూడిన భోజనాన్ని అందించే విధంగా చూడాలన్నారు. ప్రతి పాఠశాలలు, కళాశాలను సందర్శించి విద్యార్థులకు అందిస్తున్న భోజనం వివరాలను అడిగి తెలుసుకుంటానని పేర్కొన్నారు.మెనూ ప్రకారం భోజనంలో ఏమైనా నిర్లక్ష్యం అధికారులపై తక్షణమే చర్యలు తీసుకునేలా చూస్తామని తెలియజేశారు.

## శాంతియుత వాతావరణంలో గణేష్ ఉత్సవాలు జరుపుకోవాలి

**ముధోల్ సీఐ మల్లేష్**



**తానూ ర్,ఆగస్టు 22(తెలంగాణ సేన న్యూస్):** ప్రతి ఒక్కరు కలిసి మెలసి ఉంటూ అన్ని మతాలకు చెందిన ప్రజలు శాంతియుత వాతావరణం లో పండుగలు జరుపుకుంటు మత సామరస్యానికి ప్రతీకగా నిలవాలని ముధోల్ సీఐ మల్లేష్ అన్నార,మండల కేంద్రమైన తానూర్ లోని ఎంఎస్ఆర్ పంక్షన్ హాల్ లో శుక్రవారం నిర్వహించిన శాంతి కమిటి సమావేశంలో పాల్గొని మాట్లాడారు, ప్రతి మండపాల్లో నిర్వాహకులు పోలీసులు నిర్ణయించిన నియమాలను కచ్చితంగా పాటించాలని కోరారు,గణేష్ మండపాల నిర్వాహకులు నిమజ్జనం రోజు ఏలాంటి అవాంఛనీయ

**సంఘటనలు జరగకుండా పోలీసులకు**

సహకరించాలన్నారు, పరిమితికి మించి డీజె సౌండ్లను పెట్టరాదని హెచ్చరించారు,ఎలాంటి గొడవలకు తావులే కుండా శోభయాత్ర ప్రశాంతంగా జరుపుకోవాలని అన్నారు, పోలీసులు గణేష్ మండపాల నిర్వాహకులకు అందుబాటులో ఉంటామని అన్నారు, ఈ కార్యక్రమంలో మండల ప్రత్యేకాధికారి శ్రీనివాస్, తాసిల్దార్ మహేందర్,ఎంపీడీవో నసీరోద్దీన్ ,ఎస్సై జుబేర్, లైన్ మెన్,ఉత్సవ ఉత్సవ కమిటీ, సభ్యులు,ముస్లీం మతపెద్దలు, గణపతి మండపాల నిర్వాహకులు,తదితరులు, పాల్గొన్నారు.

## గ్రామ పంచాయతీ సిబ్బందికి ఉపాధి హామీ వర్కర్‌కు ఘన సన్మానం



**కొత్తగూడ తెలంగాణ సేన :** మహబూబాబాద్ జిల్లా కొత్తగూడ మండల కేంద్రం గుండంపల్లి గ్రామపంచాయతీ కార్యాలయంలో పంచాయతీ సిబ్బందికి మరియు ఉత్తమ ఉపాధి హామీ వర్కర్ కు ఘన సన్మానం చేసిన గ్రామస్తులు ఉపాధి హామీ వర్కర్ గట్టి లక్ష్మీనారాయణ. ఫీల్డ్ అసిస్టెంట్ బొల్లం భాగ్యమ్మ.కనకం రామక్క.సందీప్ ఇతర సిబ్బందికి సన్మానం చేశారు.ఈ కార్యక్రమంలో స్పెషల్ ఆఫీసర్ విష్ణువర్ధన్ పంచాయతీ కార్యదర్శి భవాని కాంగ్రెస్ పార్టీ మండల ప్రధాన కార్యదర్శి క్లస్టర్ బిట్ల శ్రీనివాస్ కొట్టే%శీ% వెంకన్న. మార్త కోటయ్య మైదం వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

## వైద్యఆరోగ్య శాఖ మంత్రి దామోదర రాజనర్సింహ నియోజకవర్గం లో వైద్యుల నిర్లక్ష్యం

**గర్భిణి మహిళను దూషిస్తూ, వైద్యం చేయడానికి నిరాకరించిన గైనకాలజిస్ట్**



**తెలంగాణ సేన న్యూస్:(సంగారెడ్డి జిల్లా) :** ఆందోల్ నియోజకవర్గం జోగిపేట్ ప్రభుత్వ ఆసుపత్రికి చికిత్స కోసం వచ్చిన ఏడు నెలల గర్భిణి మహిళ సాయిభవాని గర్భసంచిలో సమస్య ఉందని జోగిపేట నుండి సంగారెడ్డి ప్రభుత్వ ఆసుపత్రికి వెళ్లగా, జోగిపేట ఆసుపత్రిలో కుట్లు కూడా వేయరా? ఇక్కడి వరకు రావాలా అంటూ తనను తిప్పి పంపించారని ఆవేదన వ్యక్తం చేసిన మహిళ తిరిగి జోగిపేట ఆసుపత్రికి వెళ్లగా అక్కడి గైనకాలజిస్ట్ తస్లీం బూతులు తిడుతూ దురుసుగా ప్రవర్తించిందని ఆరోపించిన సాయిభవాని గర్భిణి మహిళను అని కూడా చూడకుండా తన భార్యను సంగారెడ్డి నుండి జోగిపేటకు తిప్పించారని, తమతో దురుసుగా ప్రవర్తించిన వైద్యురాలు తస్లీంపై కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేసిన మహిళ భర్త..హెల్త్ మినిస్టర్ దామోదర్ రాజనర్సింహ నియోజకవర్గంలోనే ఇలాంటి పరిస్థితి ఉంటే రాష్ట్రమంతటా ఎలాంటి దుస్థితి ఉందో అంటూ విమర్శిస్తున్న ప్రజలు.

## కీర్గుల్‌కెలో ఘనంగా పొలాల అమావాస్య వేడుకలు



**తెలంగాణ సేన ( ప్రతినిధి బాసర ) ఆగస్టు 22 :** నిర్మల్ జిల్లా :-బాసర మండలం కీర్గుల్ గ్రామంలో పొలాల అమావాస్య సంబరాలు అంగరంగ వైభవంగా జరిగాయి. రైతులు తమ బసవన్నలను ప్రత్యేక అలంకరణ చేసి భాజా భజంత్రీల నడుమ హనుమాన్ దేవాలయం చుట్టూ ప్రదక్షిణలు చేయించారు. అనంతరం వాటికి నైవేద్యాలు సమర్పించి ప్రత్యేక పూజలు చేసి రైతన్నలు తమ మొక్కులు చెల్లించు కున్నారు. గ్రామంలో పాడి పంటలు సమృద్ధిగా పండాలని,కుటుంబం చల్లగా ఉండాలని రైతులు బసవన్నలను వేడుకున్నారు.

## తెలంగాణ శ్యామ్,పృథ్వీరాజ్ లను వెంటనే విడుదల చెయ్యాలని

**దళిత సంఘ నాయకుడు మొగులయ్య డిమాండ్**



**తెలంగాణ సేన న్యూస్:(సంగారెడ్డి జిల్లా) :** అందోల్ నియోజకవర్గం జోగిపేట్ పట్టణంలో మార్వాడీ గుజరాతి గో బ్యాక్ నేడే బందును కొనసాగిస్తూ దళిత సంఘ నాయకుడు మొగులయ్య మాట్లాడుతూ.ఒక దళిత యువకులపై మార్వాడిలు గుజరాతి వ్యాపారసులు దాడి చేయడానీ తీవ్రంగా ఖండిస్తున్నాం. దాడిని ఖండిస్తూ ప్రశ్నించిన తెలంగాణ శ్యామ్,పృథ్వీరాజ్ పై నిన్న రాత్రి అక్రమ కేసులు పెట్టి ఇద్దరిని అరెస్టు చేశారు.పృథ్వీరాజ్ని నల్లగొండ పోలీస్ స్టేషన్ కి తరలించారు.జీడిమెట్ల పోలీస్ స్టేషన్ కి తెలంగాణ శ్యామ్ ను తరలించారు.ఇద్దరినీ వెంటనే విడుదల చేయాలని. దళిత సంఘాల నాయకుడు మొగులయ్యే అన్నారు. విడుదల చేయకుంటే దళిత సంఘాలు కలిసి పెద్ద ఎత్తున ఆందోళన చేస్తామని హెచ్చరించారు.తెలంగాణ వ్యాప్తంగా మార్వాడి గో బ్యాక్ ఉద్యమం ఊపందుకుంది . మార్వాడి వ్యాపారాలతో స్థానికుల ఉపాధి అవకాశాలు దెబ్బతింటున్నాయన్న కారణాలతో పలుచోట్ల వ్యాపారులు బందుకు పిలుపునిచ్చారు. నిన్నటి వరకు సోషల్ మీడియాలో చెక్కర్లు కొడుతున్న ఈ నినాదం నేడు రాష్ట్ర వ్యాప్తంగా అన్ని జిల్లాలలో బంధు విజయవంతంగా కొనసాగిందని ఆయన మాట్లాడారు.

# కాంగ్రెసొచ్చింది క్యూలైన్లు తెచ్చింది: జగదీశ్‌రెడ్డి '



సమైక్య రాష్ట్రంలో కాంగ్రెస్ పాలనలో ఎరువుల కోసం రైతుల క్యూలైన్లు చూశాం.. తెల్లవారుజాము నుంచే బారులు తీరేవారు. లైన్లలో గంటల తరబడి నిలబడలేక చెప్పులను క్యూలైన్‌లో పెట్టేవారు. 'సమైక్య రాష్ట్రంలో కాంగ్రెస్ పాలనలో ఎరువుల కోసం రైతుల క్యూలైన్లు చూశాం.. తెల్లవారుజాము నుంచే బారులు తీరేవారు. లైన్లలో గంటల తరబడి నిలబడలేక చెప్పులను క్యూలైన్‌లో పెట్టేవారు. ఇప్పుడు తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ సర్కార్ వచ్చింది. మళ్లీ క్యూలైన్లను తెచ్చింది' అని మాజీ మంత్రి జగదీశ్‌రెడ్డి మండిపడ్డారు. గురువారం నల్లగొండలో ఆయన మీడియాతో మాట్లాడుతూ కేసీఆర్ హయంలో పదేండ్లు రాష్ట్రంలో ఎక్కడా కూడా ఎరువుల కొరత అనేది కనిపించలేదని, క్యూలైన్లు లేవని గుర్తుచేశారు. సోయిలేని సీఎం, కొందరు మంత్రుల కమీషన్ల దందా యూరియా కొరతకు కారణమని ఆరోపించారు.

**చేతకాని పాలన వల్లే యూరియా కొరత: సత్యవతి**

నర్సింహులపేట, ఆగస్టు 21: సీఎం రేవంత్‌రెడ్డికి వ్యవసాయంపై కనీస అవగాహన, ప్రభుత్వంపై పట్టు లేవని మాజీ మంత్రి సత్యవతిరాథోడ్ అన్నారు. కాంగ్రెస్ సర్కారు చేతకాని పాలన వల్లే రాష్ట్రంలో యూరియా కొరత వచ్చిందని విమర్శించారు. మహబూబాబాద్ జిల్లా నర్సింహులపేటలోని పీఏసీఎస్ గోదాం వద్ద గురువారం యూరియా కోసం రైతులు బారులు తీరి ఉండగా ఆమె వారితో మాట్లాడి సమస్యలు అడిగి తెలుసుకున్నారు. అనంతరం మాటాడుతూ నాట్లు పూర్తి చేసుకున్న రైతులకు యూరియా అవసరముందనే అవగాహనలేని రేవంత్‌రెడ్డి ముఖ్యమంత్రిగా ఉండడం ప్రజల దురదృష్టకరమని మండిపడ్డారు.

**అసమర్థ కాంగ్రెస్ సర్కారు: మాలోత్ కవిత**

మరిపెడ, ఆగస్టు 21: మహబూబాబాద్ జిల్లా ఎల్లంపేటలో యూరియా కోసం రైతులు ధర్నా చేయగా మాజీ ఎంపీ, బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షురాలు మాలోత్ కవిత నిరసనలో పాల్గొన్నారు. అనంతరం ఆమె మాట్లాడుతూ కాంగ్రెస్‌ది అసమర్థ పాలన అని విమర్శించారు. రైతులు యూరియా కోసం తీవ్ర ఇబ్బందులు పడుతుంటే.. ప్రభుత్వానికి రైతుల సమస్యను పరిష్కరించాలనే చిత్తశుద్ధి లేదని మండిపడ్డారు. బీఆర్ఎస్ పాలనలో ఎప్పుడూ రైతులు రోడ్డెక్కిన ఘటనలు లేవని తెలిపారు.

**కాంగ్రెస్ ప్రభుత్వ ఏజెంట్‌గా కలెక్టర్: సుదర్శన్‌రెడ్డి**

చెన్నారావుపేట, ఆగస్టు 21: వరంగల్ జిల్లా కలెక్టర్ కాంగ్రెస్ ప్రభుత్వ ఏజెంట్‌లా వ్యవహరిస్తున్నారని నర్సంపేట మాజీ ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్‌రెడ్డి విమర్శించారు. గురువారం చెన్నారావుపేటలోని సహకార సంఘంలో యూరియా కోసం రైతులు గంటల తరబడి పడిగాపులు కాశారు. యూరియాను కొద్ది మందికే ఇవ్వగా సుమారు 300 మంది రైతులకు అందకపోవడంతో వారు అధికారులపై ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా పెద్ది సుదర్శన్‌రెడ్డి రైతులను శాంతింపచేశారు. సుదర్శన్‌రెడ్డి విలేకరులతో మాట్లాడుతూ యూరియా కొరత లేదన్న కలెక్టర్ వ్యాఖ్యలను తీవ్రంగా ఖండిస్తున్నామని తెలిపారు

**రైతులకు రేవంత్‌రెడ్డి క్షమాపణ చెప్పాలి: చిరుమర్తి**

నకిరేకల్, ఆగస్టు 21: తెలంగాణ రైతన్నలకు యూరియా ఇవ్వలేని సీఎం రేవంత్‌రెడ్డి క్షమాపణ చెప్పి పదవికి రాజీనామా చేయాలని నకిరేకల్ మాజీ ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య డిమాండ్ చేశారు. మంత్రులు, కాంగ్రెస్ ఎమ్మెల్యేలకు సొసైటీలకు వెళ్లే దమ్ముందా? అని ప్రశ్నించారు. రైతుల సహనాన్ని పరీక్షించొద్దని, యూరియా కోసం పడికాపులు కాస్తున్న రైతుల ముందుకు వెళ్లి నిలబడితే కాంగ్రెస్ ఎమ్మెల్యేలను, మంత్రులను తరిమి తరిమి కొడతారని చెప్పారు. గురువారం నల్లగొండ జిల్లా నకిరేకల్‌లోని తాటికల్ పీఏసీఎస్ గోదాములో యూరియా స్టాక్‌ను పరిశీలించారు. అక్కడే యూరియా కోసం బారులు తీరిన రైతులతో మాట్లాడారు.

**కాంగ్రెస్ పాలనలో తీరని వ్యథ: ఎర్రబెల్లి**

పర్వతగిరి, ఆగస్టు 21: 'అయ్యా.. యూరియా కోసం అరిగోస పడుతున్నం.. పొద్దటి నుంచి తిండి లేకుండా లైన్‌లో నిల్చున్నం.. ఎరువు ఎప్పుడిస్తారోనని పడిగాపులు కాస్తున్నం.. నాలుగు రోజులుగా తిరుగుతున్నా ఒక్క బస్తా కూడా దొరకలేదు.. దయచేసి మాకు యూరియా ఇప్పించండి సారూ' అంటూ మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు ముందు రైతులు తమ గోడు వెళ్లబోసుకున్నారు. సీఎం రేవంత్‌రెడ్డి రైతుల కష్టాలను అర్థం చేసుకుంటలేదు.. వచ్చే స్థానిక ఎన్నికల్లో తగిన గుణపాఠం చెప్తామంటూ ఆగ్రహం వ్యక్తంచేశారు. గురువారం వరంగల్ జిల్లా పర్వతగిరిలో పలు కార్యక్రమాలకు హాజరై వెళ్తుండగా ఎర్రబెల్లితో రైతులు ఆవేదనను చెప్పుకున్నారు. కేసీఆర్ పదేండ్ల పాలనలో రైతులకు సరిపడా యూరియా అందడంతో నిశ్చింతగా ఉన్నామని గుర్తుచేసుకున్నారు. ఈ సందర్భంగా ఎర్రబెల్లి మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో అన్నదాతకు కష్టాలు తీరని వ్యథగా మిగిలాయని మండిపడ్డారు.

**సర్కారుకు ప్రణాళిక లేదు: రెడ్యానాయక్**

కురవి, ఆగస్టు 21: కాంగ్రెస్ ప్రజాప్రతినిధులకు ముందస్తు ప్రణాళిక లేదు.. వ్యవసాయంపై ముఖ్యమంత్రి, మంత్రులకు పరిజ్ఞానం లేదని డోర్నకల్ మాజీ ఎమ్మెల్యే డీఎస్ రెడ్యానాయక్ ధ్వజమెత్తారు. మహబూబాబాద్ జిల్లా కురవిలోని సొసైటీ ఆధ్వర్యంలో యూరియా బస్తాల కోసం సంత ఆవరణలో ఉన్న రైతులతో రెడ్యానాయక్ మాట్లాడారు. వ్యవసాయ అధికారి నర్సింహారావు, రూరల్ సీఐ సర్వయ్యను అడిగి పరిస్థితి తెలుసుకున్నారు. కురవి సొసైటీకి 444 బస్తాలు వస్తే.. 2000 మంది రైతులు పడిగాపులు కాస్తున్నారని, ఓట్లేయించుకుని గెలిచిన నాయకులు ఎక్కడికి పోయారని ప్రశ్నించారు. దేశంలో యూరియా లేకపోవడం కాదని, సీఎంకి అవగాహన లేకపోవడం వల్లనే రైతులు గోస పడుతున్నారని మండిపడ్డా

# ఒకే కుటుంబంలో ఐదుగురు అనుమానాస్పద మృతి

ఒకే కుటుంబంలో ఐదుగురు అనుమానాస్పద స్థితి లో మృతి చెందారు. ఈ ఘటన సైబరాబాద్ కమిషనరేట్ పరిధిలో చోటుచేసుకున్నది. మృతులంతా ఒకే కుటుంబానికి చెందినవారు. ఒకే కుటుంబంలో ఐదుగురు అనుమానాస్పద స్థితి లో మృతి చెందారు. ఈ ఘటన సైబరాబాద్ కమిషనరేట్ పరిధిలో చోటుచేసుకున్నది. మృతులంతా ఒకే కుటుంబానికి చెందినవారు. మియాపూర్ పోలీస్‌స్టేషన్ పరిధిలోని మక్తామహబూబ్‌పేట్‌లో ఉప్పరి లక్ష్మయ్య(60), ఆయన భార్య వెంకటమ్మ(55), కుమారుడు భగవత్ నివసిస్తున్నారు. లక్ష్మయ్య కూలీగా, వెంకటమ్మ పాఠశాల బస్సు అటెండర్‌గా, కుమారుడు ఆటో డ్రైవర్‌గా పనిచేస్తున్నారు. ముగ్గురు కుమార్తెలకు లక్ష్మయ్య వివాహం చేశాడు. రెండో కూతురు కవిత, అల్లుడు అనిల్, వీరి కుమారుడు యువాన్ష్ లంగర్ హౌజ్ లో నివాసం ఉంటున్నారు. కూలీ పనులు చేసుకునే అల్లుడు అనిల్ కొంతకాలంగా ఉపాధి లభించక నాలుగైదు రోజుల క్రితం మక్తా మహబూబ్‌పేటలోని మామఇంటికిసమీపంలో అద్దెకుఉం టున్నాడు. బుధవారం అనిల్ భార్య కవిత, కుమారుడు యువాన్ష్‌తో కలిసి అనిల్ తన మామ లక్ష్మ య్య ఇంటికి వచ్చాడు. రాత్రి భోజనం పూర్తి చేసుకుని నిద్రకు ఉపక్రమించారు. ఉదయం ఎంత పిలిచినా తలుపు తీయకపోవటంతో సమీప బంధువులు బలవంతంగా తలుపులు తెరిచి ఇంట్లోకి వెళ్లి చూసే సరికి లక్ష్మయ్య, వెంకటమ్మ, అనిల్, కవిత, యువాన్ష్ విగత జీవులుగా పడి ఉన్నారు. భోజనంలో విష పదార్థం కలుపుకొని ఆత్మహత్యకు పాల్పడి ఉండొచ్చని పోలీసులు అనుమానిస్తున్నారు



# రైతులకు పొన్నం క్షమాపణ చెప్పాలి

**యూరియా కొరతకు బీఆర్ఎస్సే కారణమని ఎలా మాట్లాడ్తరు?**

**కేసీఆర్ సర్కార్ హయాంలో లేని కొరత.. ఇప్పుడెందుకు వచ్చింది?**

**బీఆర్ఎస్ నేత రావుల ధ్వజం**

రాష్ట్రంలో యూరియా కొరతతో అన్నదాతలు అరిగోస పడుతుంటే.. ఆ కొరతకు కారణం బీఆర్ఎస్సే అని మంత్రి పొన్నం ప్రభాకర్ వ్యాఖ్యానించారని, ఈ విషయంలో ఆయన రైతులకు క్షమాపణ చెప్పాలని బీఆర్ఎస్ నేత రావుల శ్రీధర్‌రెడ్డి డిమాండ్ చేశారు. ఆర్ఎస్సే అని మంత్రి పొన్నం ప్రభాకర్ వ్యాఖ్యానించారని, ఈ విషయంలో ఆయన రైతులకు క్షమాపణ చెప్పాలని బీఆర్ఎస్ నేత రావుల శ్రీధర్‌రెడ్డి డిమాండ్ చేశారు. గురువారం తెలంగాణభవన్‌లో విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. 'కేసీఆర్ సర్కార్ హయాంలో లేని కొరత.. ఇప్పుడెందుకు వచ్చింది. రైతులకు యూరియా అందించలేని ప్రభుత్వాన్ని దద్దమ్మ అని కాకుండా ఇంకేమి అంటారు. యూరియాపై ముందస్తు ప్రణాళికలు లేకుండా




చేతులు ముడుచుకుని కూర్చున్న కాంగ్రెస్ ప్రభుత్వానిది చేతకాని తనం కాదా?. యూరియా కోసం కేసీఆర్ హయాంలో రైతుల క్యూలైన్లు ఎప్పుడైనా చూశారా?' అని ప్రశ్నల వర్షం కురిపించారు. కృత్రిమ కొరత అంటున్నారు కదా.. మంత్రులు పొన్నం, పొంగులేటి యూరియా పంపిణీ కేంద్రాలకు వచ్చి చూడాలని రావుల సవాల్ విసిరారు. రాష్ట్రంలో యూరియా కొరతకు కారణమైన కాంగ్రెస్ ప్రభుత్వం థర్డ్‌గ్రేడ్ ప్రభుత్వం కాదా? బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ చేసిన వ్యాఖ్యల్లో తప్పేముంది? అని రావుల శ్రీధర్‌రెడ్డి నిలదీశారు. మంత్రి పొన్నం.. కేటీఆర్‌ది డర్టీ మైండ్ అంటూ అనుచిత వ్యాఖ్యలు చేస్తున్నారని, వాస్తవంగా చెప్పాలంటే.. రాష్ట్రంలోని అన్ని వర్గాలను మోసం చేస్తున్న ముఖ్యమంత్రి, మంత్రులది అసలైన డర్టీ మైండ్ అని నిప్పులు చెరిగారు. ఏదైనా మాట్లాడేటప్పుడు ఇంగితం ప్రదర్శించాలని మంత్రి పొన్నంకు హితవు పలికారు.

**మంత్రుల ప్రచారంతోనే కృత్రిమ కొరత: కిషన్‌రెడ్డి**

రాష్ట్రంలో సరిపడా యూరియా లేదంటూ మంత్రుల ప్రచారంతోనే కృత్రిమ కొరత ఏర్పడిందని కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి విమర్శించారు. కొరత ఉందనే కారణంతో అక్రమంగా స్టోర్ చేశారని ఆరోపించారు. రాష్ట్రంలో 11 ఏండ్లలో ఏనాడూ యూరియా కొరత లేదని కిషన్‌రెడ్డి స్పష్టంచేశారు. రాష్ట్రంలో యూరియా నిల్వలు ఏమయ్యాయో తెలియడం లేదని అనుమానం వ్యక్తంచేశారు

# క్షేత్ర స్థాయి వాస్తవాలను, రైతుల గోసను కండ్లకు కడుతుండటమే నేరమట!..



'నమస్తే తెలంగాణ'పై మంత్రి పొన్నం నిందలు రాష్ట్రంలో వరి నాట్లు వేసుకుని... యూరియా కోసం రైతులు ఆరాటపడుతున్నరు. సొసైటీ, పంచాయతీ ఆఫీసుల వద్ద పడిగాపులుకాస్తున్నరు. కొన్నిచోట్ల ఒక్కో రైతుకు ఒక్కటే సంచి ఇస్తుంటే.. మరికొన్నిచోట్ల అది కూడా దొరక్క రైతులు ఉట్టిచేతులతో ఇంటిబాట పడుతున్నారు. రాష్ట్రంలో వరి నాట్లు వేసుకుని%ొా% యూరియా కోసం రైతులు ఆరాటపడుతున్నరు. సొసైటీ, పంచాయతీ ఆఫీసుల వద్ద పడిగాపులుకాస్తున్నరు. కొన్నిచోట్ల ఒక్కో రైతుకు ఒక్కటే సంచి ఇస్తుంటే.. మరికొన్నిచోట్ల అది కూడా దొరక్క రైతులు ఉట్టిచేతులతో ఇంటిబాట పడుతున్నారు. యూరియా లోడు ఎప్పుడు వస్తుందో తెలియక తెల్లవారుజాము నుంచే నిద్రాహారాలు మానుకుని నిరీక్షిస్తున్నారు. గంటల తరబడి నిలబడలేక, వర్షంలో తడుస్తూ నిరీక్షించలేక వయసు సహకరించని రైతులు.. క్యూలో పాస్‌పుస్తకాలు పెడుతున్నారు. ఇదంతా కొందరు ప్రభుత్వ పెద్దలకు సహించడంలేదు. బాధను భరించలేక రైతులు బజారెక్కితే అమాత్యులు తమ కిరీటాలు నేలకూలినట్టు అవమానంగా భావిస్తున్నారు. ఆందోళనలు కేవలం కొన్ని పత్రికలు, టీవీలు సృష్టిగా అభివర్ణిస్తున్నారు. గురువారం మంత్రి పొన్నం ప్రభాకర్ చేసిన వ్యాఖ్యలను గమనిస్తే 'బీఆర్ఎస్ నాయకులు కొంత మంది జమై.. యూరియా కోసం క్యూలో చెప్పులు పెట్టి.. రైతుల్లో ఆందోళన కలిగిస్తూ.. కృత్రిమ కొరత సృష్టిస్తున్నారు' అని ఆరోపించారు. సర్కారును బదనాం చేయడమే లక్ష్యంగా ప్రత్యేక ఎజెండా పెట్టుకొని 'నమస్తే తెలంగాణ' క్యూలైన్‌లో చెప్పులు పెట్టిన ఫొటోలు ప్రచురిస్తూ వార్తలు రాస్తుండగా, టీన్యూస్ ఆ దృశ్యాలు చూపించి రైతుల్లో ఆందోళన కలిగిస్తున్నదని విమర్శించారు. గురువారం కరీంనగర్‌లోని కాంగ్రెస్ కార్యాలయంలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో పొన్నం ప్రభాకర్ మాట్లాడుతూ యూరియా కేంద్ర ప్రభుత్వం రసాయనాల వ్యవహారాల శాఖ పరిధిలోకి వస్తుందని స్పష్టంచేశారు. కేంద్ర సహాయమంత్రి బండి సంజయ్‌కుమార్, కేంద్ర మంత్రులు బాధ్యత తీసుకోవాలని డిమాండ్ చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వానికి వచ్చిన మంచి పేరును జీర్ణించుకోలేక.. బీఆర్ఎస్ ప్రత్యేక ఎజెండా పెట్టుకొని ఇదంతా చేస్తున్నదని అన్నారు. బీఆర్ఎస్ వాళ్లే చెప్పులు పెట్టి, ఫొటోలు తీసిన ఘటనలు ఉన్నాయని చెప్పారు. 'అంటే.. రాష్ట్రంలో యూరియా కొరత లేదా?' అని విలేకరులు ప్రశ్నించగా.. కొరత ఉన్న మాట వాస్తవమేనని, కేంద్రం నుంచి రావాల్సిన యూరియాలో 60 శాతమే వచ్చిందని పొన్నం ప్రభాకర్ తెలిపారు. రావాల్సినంత యూరియా రాకపోవడం వల్ల ఇబ్బంది ఉన్న మాట వాస్తవమేనని అంగీకరించారు. ఇప్పటికైనా కేంద్ర ప్రభుత్వం మానవత్వంతో తెలంగాణ రైతులకు అవసరమైనంత యూరియా సరఫరా చేయాలని కోరారు. కేంద్ర సహాయమంత్రి బండి సంజయ్ ప్రాతినిధ్యం వహిస్తున్న కరీంనగర్ లోక్‌సభ నియోజకవర్గంలోనూ రైతులు రోడ్డెక్కి ధర్నా చేస్తున్నారని తెలిపారు. కాబట్టి బండి సంజయ్ కూడా సమాధానం చెప్పాల్సి ఉంటుందని డిమాండ్ చేశారు

# తిరుమల శ్రీవారిని దర్శించుకున్న నాగచైతన్య-శోభిత జంట.. వీడియో



కలియుగదైవం తిరుమల(శ్రీ వేంకటేశ్వర స్వామివారి) టాలీవుడ్ స్టార్ జంట దర్శించుకుంది.

కలియుగదైవం తిరుమల శ్రీ వేంకటేశ్వర స్వామివారినిటాలీవుడ్ స్టార్ జంట దర్శించుకుంది. గురువారం ఉదయం వీఐపీ విరామ దర్శన సమయంలో టాలీవుడ్ స్టార్ హీరో అక్కినేని నాగ చైతన్య శోభితదంపతులు స్వామివారి సేవలో పాల్గొన్నారు. ఉదయం ఆలయానికి వచ్చిన ఈ జంటకు తిరుమల తిరుపతి దేవస్థానం అధికారులు స్వాగతం పలికి దర్శన ఏర్పాట్లు చేశారు. అనంతరం రంగనాయకుల మండపంలో పండితులు వేదాశీర్వచనం చేసి స్వామివారి తీర్థప్రసాదాలు అందజేశారు. నాగచైతన్య శోభిత జంట స్వామివారిని దర్శించుకుని ఆలయం బయటకు వస్తున్న దృశ్యాలు సోషల్ మీడియాలో వైరల్ అవుతున్నాయి

# ఎరువుల సంక్షోభాన్ని పరిష్కరించండి

**ఎరువుల సంక్షోభాన్ని పరిష్కరించండి**

**తెలంగాణకు యూరియా సరఫరా చేయండి**

**కేంద్ర మంత్రి నడ్డాకు ఎంపీలు సురేశ్‌రెడ్డి, వద్దిరాజు వినతి**



తెలంగాణలో రోజురోజుకూ తీవ్రతర మవుతున్న ఎరువుల సంక్షోభాన్ని తక్షణమే పరిష్కరించాలని బీఆర్ఎస్ పార్లమెంటరీ పార్టీ లీడర్ కేఆర్ సురేశ్‌రెడ్డి, డిప్యూటీ లీడర్ వద్దిరాజు రవిచంద్ర కేంద్ర ప్రభుత్వాన్ని కోరారు. ెలంగాణలో రోజురోజుకూ తీవ్రతర మవుతున్న ఎరువుల సంక్షోభాన్ని తక్షణమే పరిష్కరించాలని బీఆర్ఎస్ పార్లమెంటరీ పార్టీ లీడర్ కేఆర్ సురేశ్‌రెడ్డి, డిప్యూటీ లీడర్ వద్దిరాజు రవిచంద్ర కేంద్ర ప్రభుత్వాన్ని కోరారు. గురువారం కేంద్ర ఎరువులు, రసాయనాలశాఖ మంత్రి జేపీ నడ్డాను పార్లమెంట్‌లోని ఆయన చాంబర్‌లో కలిశారు. యూరియా కోసం తెలంగాణ రైతులు పడుతున్న కష్టాలను ఏకరువుపెట్టారు. వెంటనే తెలంగాణ సాగు అవసరాలకు సరిపడా యూరియాను సరఫరా చేయాలని విజ్ఞప్తిచేశారు. తమ విజ్ఞప్తికి కేంద్ర మంత్రి సానుకూలంగా స్పందించి తక్షణమే 2 లక్షల మెట్రిక్ టన్నుల యూరియాను పంపించేందుకు అంగీకరించినట్టు వెల్లడించారు. పార్లమెంట్‌లో రాజీలేని పోరాటంప్రస్తుత పార్లమెంట్ సమావేశాల్లో బీఆర్ఎస్ రాజీలేని పోరాటం చేసిందని పార్లమెంటరీ పార్టీ డిప్యూటీ లీడర్ వద్దిరాజు రవిచంద్ర తెలిపారు. గురువారం ఢిల్లీ తెలంగాణ భవన్‌లో బీఆర్ఎస్ పార్లమెంటరీ పార్టీ ఫ్లోర్ లీడర్ కేఆర్ సురేశ్‌రెడ్డితో కలిసి విలేకరులతో మాట్లాడుతూ.. మార్పు తెస్తామని పదే పదే చెప్పిన కాంగ్రెస్ డొల్లతనం యూరియా కొరతతో తేలిపోయిందని ఎద్దేవాచేశారు. ఏపీ సర్కారు నిర్మిస్తున్న బనకచర్లను బీఆర్ఎస్ తీవ్రంగా వ్యతిరేకించిందని స్పష్టంచేశారు. బీసీలకు 42శాతం రిజర్వేషన్ కోటాపై కాంగ్రెస్ నాటకాన్ని పార్లమెంట్ సాక్షిగా ఎత్తిచూపామని వెల్లడించారు

# ఏపీ వైసీపీ కీలక నిర్ణయం.. ఉప రాష్ట్రపతి ఎన్నికల్లో ఆ కూటమికే మద్దతు



ఉప రాష్ట్రపతి ఎన్నికపై వైసీపీ కీలక నిర్ణయం తీసుకుంది. ఎన్డీయే ప్రతిపాదించిన అభ్యర్థి రాధాకృష్ణన్‌కే తమ మద్దతు ఉంటుందని స్పష్టం చేసింది. అమరావతి : ఉప రాష్ట్రపతి ఎన్నికపై వైసీపి కీలక నిర్ణయం తీసుకుంది. ఎన్డీయేప్రతిపాదించిన అభ్యర్థి రాధాకృష్ణన్‌కే తమ మద్దతు ఉంటుందని వైసీపీకి చెందిన కీలక నాయకుడు, ఎమ్మెల్సీ బొత్స సత్యనారాయణప్రకటించారు. గురువారం ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు. కాంగ్రెస్ పార్టీకి వ్యతిరేకంగా వైసీపీ ఏర్పడిందని అన్నారు. గతంలో ఉప రాష్ట్రపతి ఎన్నికల్లోనూ ఎన్డీయేకు మద్దతు ఇచ్చామని గుర్తు చేశారు. అదేవిధంగా పార్లమెంట్‌లో పలు బిల్లుల ఆమోదానికి మద్దతు ఇచ్చినట్లు గుర్తు చేశారు. నంబర్ గేమ్ ఉండొద్దనే ఉద్దేశంతో ఎన్డీయేకు మద్దతు ఇస్తున్నామని వెల్లడించారు. అప్పట్లో ప్రణబ్ ముఖర్జీకి మద్దతిచ్చామని తెలిపారు. ఎన్డీయే రాష్ట్రపతి అభ్యర్థి ద్రౌపది ముర్ముకు మద్దతిచ్చామని అన్నారు. రైతు చట్టాలకు, 2019లో ఆర్టికల్ 370 రద్దుకు, వన్ నేషన్ వన్ ఎలక్షన్ చట్ట ప్రతిపాదనకు వైసీపీ మద్దతు ఇచ్చామని తెలిపారు. 2013లో అవిశ్వాస తీర్మాన సమయంలోనూ మోదీ ప్రభుత్వానికి మద్దతు తెలిపామని బొత్స వెల్లడించారు. ఉప రాష్ట్రపతి అభ్యర్థిగా రాధాకృష్ణన్ పేరు ఖరారు చేసిన అనంతరం బీజేపీకి చెందిన నాయకులు వైసీపీ నాయకులను సంప్రదించారు. ఉప రాష్ట్రపతి ఎన్నికల్లో మద్దతు తెలుపాలని కోరిన మీదట వైసీపీ సానుకూలంగా స్పందించి ఎన్డీయేకు మద్దతును ప్రకటించింది

# దరిద్రపుగొట్టు.. అసమర్థ పాలన రాష్ట్రంలోని



యూరియా కొరతపై బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ తీవ్రంగా స్పందించారు. రేవంత్‌రెడ్డి అసమర్థ పాలనను ఎక్స్ వేదికగా ఎండగట్టారు. రాష్ట్రంలోని యూరియా కొరతపై బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ తీవ్రంగా స్పందించారు. రేవంత్‌రెడ్డి అసమర్థ పాలనను ఎక్స్ వేదికగా ఎండగట్టారు. వనపర్తి జిల్లా ఆత్మకూరు పీఏసీఎస్‌లో ఉంచిన చెప్పుల క్యూ వద్ద అలసిపోయి నిద్రిస్తున్న రైతు ఫొటోను ట్యాగ్ చేసిన కేటీఆర్.. ఎరువుల కోసం అన్నదాతలు పడుతున్న కష్టాలను కండ్లకు కట్టారు. 'రేవంత్‌డ్డీ.. నీ దరిద్రపుగొట్టు పాలనకు దక్కిన అసమర్థ ఆస్కార్ అవార్డు ఇది. ఈ ఫొటోను ఫ్రేమ్ కట్టించుకుంటావో, మెడలో వేసుకొని ఊరేగుతావో నీ ఇష్టం'అని ఎద్దేవా చేశారు. 'చేతగాని పాలనతో అన్నదాతలను కాయకష్టం చేసి అందరి కడుపునింపే అన్నదాతను పాదరక్షల పాల్జేసిన నీ పాపం ఊరికేపోదని ఆవేదన వ్యక్తం చేశారు

## సర్కార్ బడులకు పూర్వ వైభవం తేవాలి



ఒకప్పుడు ప్రభుత్వ పాఠశాలలు వేలాది మంది పిల్లలతో కళకళలాడేవి. ఊళ్లలో చదువుకోవడానికి పిల్లలకు సర్కారు బడులే ఉండేవి. పెద్దపెద్ద పట్టణాలలో మాత్రమే ఒకటి, రెండు ప్రైవేటు స్కూళ్లు ఉండేవి. అయినా ఎక్కువ మంది పిల్లలు ప్రభుత్వ పాఠశాలల్లోనే చదువుకునేవారు. ధనవంతులు, పేదలు అన్న తేడా లేకుండా ఒక కుటుంబంలా అందరూ ఒకే దగ్గర విద్యనభ్యసించేవారు. ఇప్పుడు పెద్ద పెద్ద హోదాల్లో ఉన్న ఐఏఎస్, ఐపీఎస్‌లతో పాటు.. ఉన్నతోద్యోగాలు చేస్తున్నవారిలో ఎక్కువ మంది సర్కారు బడుల్లో చదివినవారే. వ్యాపారాల్లోనూ దిగ్గజాలుగా ఎదిగి స్థిరపడినవారెందరో సర్కారు బడుల్లో చదివినవారే. అలాంటి సర్కారు బడులకు మళ్లీ పూర్వ వైభవం రావాలి. అది జరగాలంటే ప్రజలే చైతన్యవంతులు కావాలి. ఇటీవల కొంతమంది ఉద్యోగులు తమ పిల్లలను ప్రభుత్వ బడుల్లో చేర్పించి ఆదర్శంగా నిలుస్తున్నారు. మహబూబాబాద్ జిల్లా కేసముద్రం మండలం కల్వలలోని ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో 65 మంది విద్యార్థులుండగా, మూడు రోజుల్లోనే ఆ సంఖ్య 130కి చేరింది. ప్రభుత్వ ఉపాధ్యాయుడు ఎస్కే సయ్యద్ తన కూతురును, వీఆర్ఏగా పనిచేస్తున్న పెసర మహేష్ తన కుమారుడిని, నవోదయ పాఠశాలలో గెస్ట్ లెక్చరర్‌గా పనిచేస్తున్న పెద్దారపు సంపత్ తన కూతురును ప్రభుత్వ బడులలో చేర్పించారు. అలాగే సిద్దిపేట జిల్లా చేర్యాల మండలం ఆకునూరు గ్రామానికి చెందిన సీపీఐ నాయకుడు అందె అశోక్ తన కుమారుడిని గ్రామంలోని ప్రభుత్వ పాఠశాలలో చేర్పించారు. గ్రామ, మండల స్థాయిలలోని అధికారులు, ఉపాధ్యాయులు తమ పిల్లలను అక్కడి ప్రభుత్వ పాఠశాలల్లో చేర్పించిన పక్షంలో స్థానికులకు స్ఫూర్తి కలుగుతుంది. సర్కారు బడులకు పూర్వ వైభవం తెచ్చేలా ఉపాధ్యాయులు, ప్రభుత్వం ప్రత్యేక దృష్టి పెడితే, మార్పు తప్పకుండా వస్తుంది.

## కందిరీగ కుట్టిన వెంటనే ఇలా చేయండి..



పొరపాటున కందిరీగ కుడితే ఏం చేయాలి? కందిరీగ కుట్టడం వల్ల కలిగే వాపు, నొప్పి నుండి వెంటనే ఎలా ఉపశమనం పొందాలి ? అనే విషయాల గురించి ఇప్పుడు తెలుసుకుందాం.. కందిరీగ అంటే ఒక రకమైన కీటకం. ఇవి కుట్టినప్పుడు చాలా నొప్పిగా ఉంటుంది. అంతేకాకుండా అవి కుట్టిన ప్లేస్‌లో వాపు, చర్మం ఎర్రగా మారడం, దురద వంటి లక్షణాలు కూడా కనిపిస్తాయి. కొందరికి ఇది అలెర్జీ కలిగేలా కూడా ఉంటుంది. ఈ నొప్పిని భరించడం చాలా కష్టం. సమస్య తీవ్రమైతే, చర్మంపై దద్దుర్లు లేదా జ్వరం వంటి సమస్యలు కూడా రావచ్చు. కానీ మీరు సకాలంలో ఈ ఇంటి నివారణలను పాటిస్తే, ఈ రకమైన సమస్యలను నివారించవచ్చు. దీనితో పాటు మీరు నొప్పి, వాపు నుండి కూడా ఉపశమనం పొందుతారు.

**ఐస్ :**కందిరీగ కుట్టడం వల్ల మంటగా అనిపిస్తే, ప్రభావిత ప్రాంతంపై ఐస్ రాయాలి. ఇలా చేయడం వల్ల మంట, వాపు నుండి ఉపశమనం లభిస్తుంది. మీరు దీన్ని రోజుకు 2 నుండి 4 సార్లు చేయవచ్చు.

**తేనెజి :** మీకు కందిరీగ కుట్టినట్లయితే, ప్రభావిత ప్రాంతంపై తేనె రాయండి. ఇది వాపు, నొప్పి నుండి మీకు ఉపశమనం ఇస్తుంది. దీనితో పాటు ఏదైనా చిన్న గాయం ఉంటే, అది నయం చేయడంలో సహాయపడుతుంది.

**బేకింగ్ సోడా పేస్ట్ :** కందిరీగ కుట్టినప్పుడు, మీరు ప్రభావిత ప్రాంతంపై బేకింగ్ సోడా పేస్ట్‌ను అప్లై చేయండి. ఇలా చేయడం వల్ల వాపు, మంట రెండింటి నుండి మీకు కొంత ఉపశమనం లభిస్తుంది. ఈ నివారణలను పాటించడం ద్వారా మీరు ఉపశమనం పొందుతారు. సమస్య తీవ్రంగా ఉంటే వైద్యుడిని సంప్రదించండి

### ఏసీ ఉన్న గదిలో బకెట్‌తో నీళ్లు పెట్టుకోవాలి..

## ఇలా ఎందుకో తెలుసా



ఏసీ ఉన్న గదిలో కచ్చితంగా బకెట్ నీరు పెట్టుకోవాలని నిపుణులు చెబుతుంటారు. ఇలా ఎందుకో ఈ కథనంలో కూలంకషంగా తెలుసుకుందాం. ఏసీ ఓ నిత్యావసరంగా మారిపోయిన రోజులు ఇవి. ఉక్కపోత, వేడి నుంచి ఏసీ తక్షణ ఉపశమనాన్ని ఇస్తుంది. అయితే, నిరంతరం ఏసీలో గడిపితే కొన్ని అనారోగ్యాల బారిన కూడా పడాల్సి వస్తుందని నిపుణులు హెచ్చరిస్తున్నారు. ఈ సమస్యలన్నిటికీ ఒకే ఒక పరిష్కారం ఏసీ గదిలో బకెట్ నీళ్లు పెట్టుకోవడమే అని కూడా చెబుతున్నారు. మరి ఏసీ గదిలో బకెట్ నీళ్లతో కలిగే ఉపయోగాలు ఏమిటో ఈ కథనంలో తెలుసుకుందాం. ఏసీ కారణంగా గదిలోని వాతావరణం పొడి బారుతుంది. గాలిని ఏసీ చల్లబరిచే క్రమంలో తేమ శాతం కూడా తగ్గుతుంది. దీంతో, ఏసీలో ఎక్కువ సేపు ఉండే వారిలో చర్మం పొడిబారడం, దురదలు, పెదవులపై పగుళ్లు, కళ్ల దురదలు, గొంతు, ముక్కులో అసౌకర్యం వంటి సమస్యలు వేధిస్తాయి. ఇక సైనస్ వంటి వ్యాధులు ఉన్న వారికి ఏసీలో నరకం తప్పదు. ఈ సమస్యలన్నిటినీ గదిలో బకెట్ నీటిని పెట్టుకోవడం ద్వారా పరిష్కరించుకోవచ్చని నిపుణులు చెబుతున్నారు. బకెట్‌లోని నీరు సహజసిద్ధమైన హ్యూమిడిఫయ్యర్‌లా పనిచేస్తుంది. నీరు క్రమంగా ఆవిరిగా మారి గాల్లో తేమ శాతం ఆరోగ్యకర స్థాయిలో కొనసాగేలా చేస్తుంది. దీంతో, చర్మం పొడిబారదు. శ్వాస సంబంధిత సమస్యలు కూడా దరిచేరవు. రాత్రిళ్లు నిద్ర కూడా బాగా పడుతుంది. హ్యూమిడిఫయ్యర్‌ల లాగా గదిలో భారీ శబ్దం కూడా ఉండదు.

గాల్లో తేమ శాతం తగ్గడం ఆరోగ్యంపైనే కాకుండా పర్యావరణంపైన కూడా ప్రతికూల ప్రభావం చూపుతుందని నిపుణులు చెబుతున్నారు. దీని వల్ల ఇంట్లో చెక్క ఫర్నీచర్‌లో పగుళ్లు ఏర్పడతాయి. ఇంట్లోని మొక్కలు కూడా వడిలిపోతాయి. ఇలాంటప్పుడు గదిలో బకెట్ నీరు పెట్టుకుంటే సమస్య చిటికెలో పరిష్కారం అవుతుంది. స్టాటిక్ ఎలక్ట్రిసిటీ ముప్పు కూడా తగ్గుతుంది. ఏసీ గదిలో నిద్రిస్తున్నప్పుడు కొందరిలో గొంతు తడారిపోయి పలుమార్లు మెళకువ వస్తుంది. ఫలితంగా మరునాడు ఉదయం అలసటతో నిద్ర లేవాల్సి వస్తుంది. అదే గదిలో బకెట్ నీరు గనక ఉంటే, గాల్లో తేమ శాతం నిలకడగా ఉండి కంటి నిండా నిద్రపడుతుంది. మరుసటి రోజు ఉత్సాహంగా నిద్ర లేవగలుగుతారు. అయితే, గదిలో ఓ మూలన లేదా కిటికీకి పక్కన బకెట్ నీటిని పెట్టాలని నిపుణులు చెబుతున్నారు. గాలి బాగా వీచే ప్రదేశంలో బకెట్ ఉండాలి. సువాసన కోసం బకెట్‌లో మీకు నచ్చిన ఆయిల్ లేదా నిమ్మ పెచ్చులు కూడా వేయొచ్చు. ఇది సింపుల్ టెక్నిక్ అయినా కూడా ఫలితాలు మాత్రం ఊహించనంత మెరుగ్గా ఉంటాయని అనుభవజ్ఞులు చెబుతున్నారు.

### పర్యాటకులకు ఐఆర్‌సీటీసీ గుడ్‌న్యూస్..!

## భారత్ గౌరవ్ రైలులో తొమ్మిదిరోజుల కార్తీకమాసం స్పెషల్ దివ్యదక్షిణ యాత్ర..!




ఎంతో పవిత్రమైన కార్తీకమాసంలో పలు ఆలయాలను దర్శించుకోవాలని పలువురు భావిస్తుంటారు. ముఖ్యంగా శివాలయాలను దర్శించుకోవాలనుకుంటున్నారు. పుణ్యక్షేత్రాలను దర్శించుకోవాలనుకుటున్న వారికి ఐఆర్‌సీటీసీ టూరిజం ప్రత్యేక టూర్ ప్యాకేజీని ప్రకటించింది. దివ్యదక్షిణ యాత్ర విత్ జ్యోతిర్లింగ యాత్ర పేరుతో స్పెషల్ టూర్ ప్యాకేజీని తీసుకువచ్చింది. ఈ ప్యాకేజీలో ప్రయాణం నవంబర్ 6న ప్రారంభం కానున్నది. టూర్ ప్యాకేజీలో తొమ్మిదిరోజులు, ఎనిమిది రాత్రుల పాటు పర్యటన కొనసాగుతున్నది.ప్యాకేజీలో తిరువణ్ణామలైలోని అరుణాచలం, రామేశ్వరంలోని రామేశ్వరస్వామి, మధురైలో మీనాక్షి అమ్మవారు, కన్యాకుమారిలో రాక్ మెమోరియల్, కుమారి అమ్మన్ ఆలయం, త్రివేండ్రంలో అనంతపద్మనాభ స్వామి ఆలయం, తిరుచ్చిలో రంగనాథస్వామి, తంజావూరులోని బృహదీశ్వర ఆలయాలను సందర్శించేందుకు అవకాశం కల్పిస్తున్నది. ఈ టూర్ ప్యాకేజీలో పర్యటన హైదరాబాద్ నుంచి ప్రారంభమవుతుంది. భువనగిరి, జనగాం, కాజీపేట, వరంగల్, మహబూబాబాద్, డోర్నకల్ జంక్షన్, ఖమ్మం, మదిర, విజయవాడ, తెనాలి, చీరాల, ఒంగులో, కావలి, నెల్లూరు, గూడురు, రేణిగుంట స్టేషన్లలోనూ రైలు ఆగుతుంది. ఇక పర్యటన భారత్ గౌరవ్ టూరిజం రైలులో కొనసాగుతుంది.

**పర్యటన కొనసాగేదిలా..**

కార్తీక మాసం ప్రత్యేక దివ్య దక్షిణ్ యాత్ర తొలిరోజు నవంబర్ 6న సికింద్రాబాద్ రైల్వేస్టేషన్ నుంచి మొదలువుతుంది. మధ్యాహ్నం 12 గంటలకు పర్యాణికులు భారత్ గౌరవ్ రైలులో మొదలవుతుంది. మధ్యాహ్నం ఒంటిగంటకు బోనగిరికి చేరుతుంది. రోజురోజు వేకువ జామున 1.20గంటలకు కావలి రైల్వేస్టేషన్‌కు రైలు వెళ్తుంది. ఉదయం 7.30 గంటలకు తిరువణ్ణామలై చేరుతుంది. ఆ తర్వాత హోటల్‌కు చేరుకొని దర్శనాలు పూర్తి చేసుకుంటారు. రాత్రి 10గంటలకు స్టేషన్‌కు చేరుకొని రామేశ్వరానికి ప్రయాణమవుతారు. మూడోరోజు ఉదయం 6.30 గంటలకు కుడాల్‌నగర్ స్టేషన్‌కు చేరుకుంటారు. అక్కడి నుంచి రోడ్డుమార్గం ద్వారా రామేశ్వరం చేరుకుంటారు. రామేశ్వర స్వామి దర్శనంతో పాటు ఇతర పర్యాటక ప్రాంతాలకు వీక్షించేందుకు వెళ్తారు. రాత్రి రామేశ్వరంలోనే బస ఉంటుంది. నాలుగో బస్సు ద్వారా మధురైకి బయలుదేరుతారు. అక్కడ మీనాక్షి అమ్మవారి ఆలయంలో దర్శనాలు చేసుకుంటారు. సాయంత్రం వరకు షాపింగ్ చేసుకోవచ్చు. రాత్రి 11.30గంటలకు కన్యాకుమారికి వెళ్లేందుకు కుడాల్‌నగర్ రైల్వేస్టేషన్‌కు వెళ్తారు. ఐదోరోజు కన్యాకుమారి చేరుకొని హోటల్‌కు వెళ్తారు. ఆ తర్వాత రాక్ మెమోరియల్, గాంధీ మండపం, సన్‌సెట్ పాయింట్‌ని సందర్శిస్తారు. రాత్రికి కన్యాకుమారిలోనే బస ఉంటుంది. ఆరో రోజు కన్యాకుమారి నుంచి కొచ్వెల్లి చేరుకొని త్రివేండ్రం చేరుకొని అనంత పద్మనాభ స్వామి దర్శనానికి వెళ్తారు. ఆ తర్వాత కొచ్వెల్లికి చేరుకొని తిరుచిరాపల్లికి వెళ్తారు. ఏడో రోజు శ్రీరంగం చేరుకొని ఆలయానికి వెళ్తారు. లంచ్ చేసుకొని 60 కిలోమీటర్ల దూరంలో ఉన్న తంజావూరుకి వెళ్తారు. అక్కడ బృహదీశ్వర ఆలయాన్ని సందర్శిస్తారు. ఆ తర్వాత తిరుగు ప్రయాణమవుతారు. ఎనిమిదో రోజు ఉదయం 8 గంటలకు రేణికుంట చేరుతారు. తొమ్మిదో రోజు వేకువ జామున 2.30గంటలకు సికింద్రాబాద్ రైల్వేస్టేషన్‌కు చేరుకోవడంతో పర్యటన ముగుస్తుంది.

**మూడు కేటగిరిలు.. ప్యాకేజీ ధరలు ఇవే..**

ఈ కార్తీక మాసం స్పెషల్ టూర్ ప్యాకేజీని మూడు కేటగిరిల్లో ఐఆర్‌సీటీసీ అందిస్తున్నది. స్లీపర్, థర్డ్ ఏసీ, సెకండ్ ఏసీ కేటగిరిలో అందుబాటులో ఉన్నాయి. స్లీపర్ కేటగిరికి రూ.14,250, థర్డ్ ఏసీకి రూ.21,900, సెకండ్ ఏసీకి రూ.28,450 చెల్లించాల్సి ఉంటుంది. ప్యాకేజీలో రైలు టికెట్, హోటల్‌లో బస, బస్సు సౌకర్యం ఉంటుంది. అలాగే మార్నింగ్ టీ, బ్రేక్‌ఫాస్ట్, లంచ్, డిన్నర్ కవర్ అవుతాయి. ఇక పర్యాటకులందరికీ ఇన్సురెన్స్ ఉంటుంది. స్లీపర్ కేటగిరిలోని పర్యాటకులకు నాన్ ఏసీ గదుల్లో వసతి ఉంటుంది. అలాగే, నాన్ ఏసీ వాహనాల్లో ప్రయాణం ఉంటుంది. థర్డ్ ఏసీలోని వారికి ఏసీ గదుల్లో వసతి, నాన్ ఏసీ వాహనాల్లో ప్రయాణం కల్పిస్తారు. కంఫర్ట్ కేటగిరిలోని అందరికీ ఏసీ గదుల్లో వసతి, ఏసీ వాహనంలో ప్రయాణం కల్పిస్తారు. ప్యాకేజీలో బుక్ చేసుకునేందుకు వెబ్‌సైట్‌లో సంప్రదించాలని ఐఆర్‌సీటీసీ కోరింది. లేకపోతే సికింద్రాబాద్ జోనల్ కార్యాలయం, విజయవాడ, తిరుపతి, విశాఖపట్నంలోని రైల్వేస్టేషన్లలోని కార్యాలయాల్లో సంప్రదించాలని విజ్ఞప్తి చేసింది.

## ఆన్‌లైన్‌లో బుక్ చేస్తే రాకెట్‌లో వచ్చేస్తుంది!



ఏదైనా వస్తువు ఆన్‌లైన్‌లో ఆర్డర్ చేస్తే.. చాలా వేగంగా రాకెట్‌లా డెలివరీ చేస్తామని కంపెనీలు చెబుతూ ఉంటాయి.

ఆన్‌లైన్‌లో బుక్ చేస్తే రాకెట్‌లో వచ్చేస్తుంది!

'డెలివరీ రాకెట్' ప్రయోగం చేసిన చైనా సంస్థ సెపోచ్

అలీబాబా ఈ-కామర్స్‌కు చెందిన 20 కిలోల ప్యాకేజీలతో ప్రయోగం

ఏదైనా వస్తువు ఆన్‌లైన్‌లో ఆర్డర్ చేస్తే.. చాలా వేగంగా రాకెట్‌లా డెలివరీ చేస్తామని కంపెనీలు చెబుతూ ఉంటాయి. అయితే రాకెట్‌లా కాదు.. అచ్చంగా రాకెట్‌తోనే డెలివరీ చేస్తే!? భూమ్మీద ఏ మూలనో, వేల కిలోమీటర్ల దూరంలోనో ఉన్నా.. గంటా, రెండు గంటల్లోనే ప్యాకేజీలు చేతికి అందితే!? చైనాకు చెందిన ప్రైవేటు రాకెట్ సంస్థ సెపోచ్ గత నెల 29న చైనా తూర్పు తీర ప్రాంతంలో ఈ తరహా ప్రయోగం నిర్వహించింది. సరుకు రవాణా కోసం ప్రత్యేకంగా స్టెయిన్‌లెస స్టీలు రాకెట్ ప్రాథమిక రూపాన్ని అభివృద్ధి చేసింది. మళ్లీ మళ్లీ వినియోగించగల (పునర్వినియోగ) ఈ రాకెట్ ఎత్తు 26.8 మీటర్లు, బరువు 57 టన్నులు. దీనిలోని కంటెయినర్‌లో సుమారు 10 టన్నుల మేర సరుకులను మోసుకెళ్లగలదు. ప్రస్తుతం రాకెట్ కంటెయినర్‌లో ప్రముఖ ఈ కామర్స్ సంస్థ అలీబాబా అనుబంధ సంస్థ టావోబావోకు చెందిన 20 కిలోల బరువున్న ప్యాకేజీలను పెట్టి ప్రయోగాత్మకంగా పరిశీలించారు. రాకెట్ 125 సెకన్ల పాటు మంటలు విరజిమ్ముతూ 2.5 కిలోమీటర్ల ఎత్తుకు చేరుకుందని.. తర్వాత షాంగ్‌డోంగ్ ప్రావిన్స్ తీరానికి సమీపంలో సముద్రంలో నిలువునా ల్యాండ్ అయిందని సెపోచ్ సంస్థ తెలిపింది. ఆ రాకెట్‌ను రికవరీ చేశామని, అది ఏమాత్రం దెబ్బతినలేదని.. తమ ప్రయోగం విజయవంతమైందని ప్రకటించింది. ఈ ఏడాది చివరి నాటికి పూర్తిస్థాయి ప్రయోగం చేస్తామని తెలిపారు. కాగా, అమెరికా రక్షణశాఖ, వైమానిక దళం, రాకెట్ ల్యాబ్స్ ప్రైవేటు సంస్థ కలసి.. 'డెలివరీ రాకెట్'ను అభివృద్ధి చేయడంపై పనిచేస్తున్నాయి. అయితే అమెరికా ఆయుధాలను రవాణా చేసేందుకు దానిని రూపొందిస్తున్నారు.

## జస్ట్ రూ. 25 తో దేశం మొత్తం చుట్టేయొచ్చు




కేవలం రూ. 25లతో దేశం మొత్తం చుట్టేయొచ్చు అంటే నమ్మగలరా. ఇది నిజంగా నిజం. ఈ రైలు దేశవ్యాప్తంగా ప్రయాణిస్తుంది. దాదాపు 8 వేల కిలోమీటర్లు మేర ప్రయాణిస్తుంది. భారతదేశం భిన్న సంస్కృతులకు.. ప్రకృతి అందాలకు.. చారిత్రక ప్రదేశాలకు.. ఆధ్యాత్మిక ప్రాంతాలకు నెలవు. అలాంటి దేశాన్ని చుట్టేయాలనే కోరిక ఎవరికి ఉండదు? అలాంటి వారి కోసం "జాగృతి యాత్ర" పేరుతో ప్రత్యేక రైలును కేంద్రం తీసుకువచ్చింది. 2008 నుంచి ఈ రైలు నడుస్తోంది. కానీ ఈ రైలు గురించి చాలా తక్కువ మందికి మాత్రమే తెలుసు. ఈ రైలు ప్రధాన ఉద్దేశ్యం వ్యాపారం ద్వారా భారతదేశ నిర్మాణం. ఈ రైలులో ప్రయాణించడం ద్వారా యువత పారిశ్రామికవేత్తలుగా మారడానికి అవసరమైన నైపుణ్యాలు.. అలాగే స్ఫూర్తిని పొందవచ్చు. ఈ రైలు ప్రయాణంతో పాటు జ్ఞానాన్ని సైతం పెంచుకోవచ్చు. అయితే ఈ రైలులో ఎలా ప్రయాణించాలి.. టికెట్ బుకింగ్ ఎలా చేసుకోవాలి.. ఎంత ఖర్చవుతుందనే వివరాలు ఇప్పుడు తెలుసుకుందాం..

**ఏడాదికి ఒక్కసారి..**

ఈ రైలు ఏడాదికి ఒక్కసారి మాత్రమే నడుస్తుంది. ఈ రైలు ప్రయాణానికి 500 మంది ప్రయాణికులను మాత్రమే అనుమతిస్తారు. ఇక ఈ రైలు ప్రయాణంలో యువతకు పారిశ్రామికవేత్తలకు సంబంధించిన మెళకువలు నేర్పిస్తారు. కేవలం 15 రోజుల్లో ఈ రైలు సుమారు 8,000 కిలోమీటర్లు ప్రయాణిస్తుంది. ఢిల్లీ నుండి ప్రారంభం.. ఈ రైలు ఢిల్లీ నుండి ప్రారంభమవుతుంది. మొదటి స్టాప్ అహ్మదాబాద్. ఆ తర్వాత ముంబై, బెంగళూరు మీదుగా మధురై చేరుకుంటుంది. అక్కడి నుండి ఒడిశాలోకి ప్రవేశించి.. మధ్య భారతదేశం ద్వారా తిరిగి ఢిల్లీకి చేరుకుంటుంది. ఈ రైలు ప్రయాణంలో అనేక తీర్థయాత్రా స్థలాలతోపాటు పర్యాటక ప్రదేశాలను సైతం సందర్శించే అవకాశం కల్పిస్తారు.

**ఈ ఏడాది.. ఈ యాత్ర ఎప్పుడు? ఎలా నమోదు చేసుకోవాలి?**

ఈ యాత్ర ప్రతి ఏడాది నవంబర్ నుంచి ప్రారంభమవుతుంది. అయితే అందుకోసం ముందుగానే పేరు నమోదు (రిజిస్ట్రేషన్) చేసుకోవాలి. ఈ రైలులో ప్రయాణించడానికి వయస్సు 21 నుండి 27 సంవత్సరాల మధ్య మాత్రమే ఉండాలి. ఈ ఏడాది ఈ యాత్ర నవంబర్ 7వ తేదీన ప్రారంభమై.. నవంబర్ 22వ తేదీతో ముగుస్తుంది.

**ఇలా బుక్ చేసుకోవాలి..**

సీటును బుక్ చేసుకోవడానికి % https: //www. jagritiyatra.com%/ అనే వెబ్‌సైట్‌ను సందర్శించి పేరు నమోదు చేసుకోవాల్సి ఉంది. ఈ రైలులో ప్రయాణించడానికి యువతను మల్టీ-లెవల్ సెలక్షన్ ప్రాసెస్ తర్వాతే ఎంపిక చేస్తారు. ఈ యాత్ర కోసం అక్టోబర్ 15వ తేదీ వరకు పేర్లు నమోదు చేసుకోవచ్చు.

**కేవలం రూ. 25..**

కేవలం రూ.25 ఖర్చుతో అద్భుత ప్రయాణం సాధారణ రైలు టికెట్ల కంటే ఈ రైలు ప్రయాణానికి అయ్యే ఖర్చు చాలా స్వల్పం. మీరు ఈ యాత్రకు సంబంధించిన నిబంధనలకు అర్హులు అయితే.. కేవలం రూ.25 మాత్రమే టికెట్ ధర చెల్లించాల్సి ఉంటుంది. అంటే జస్ట్ రూ.25తో భారతదేశం మొత్తం చుట్టేయవచ్చు!

# రాజీవ్ స్వగృహ టవర్లు సేల్



రాజీవ్ స్వగృహ కార్పొరేషన్‌కు చెందిన టౌన్‌షిప్‌లలో అసంపూర్తిగా ఉన్న బహుళ అంతస్థుల భవనాల (3 టవర్లు) విక్రయం ద్వారా ప్రభుత్వానికి రూ.70.11 కోట్ల ఆదాయం వచ్చింది. నగర శివార్లలోని పోచారం టౌన్‌షిప్‌లో రెండు టవర్లను, గాజుల రామారంలో ఒక టవర్‌ను బుధవారం లాటరీ ద్వారా అమ్మేశారు.రాజీవ్ స్వగృహ కార్పొరేషన్‌కు చెందిన టౌన్‌షిప్‌లలో అసంపూర్తిగా ఉన్న బహుళ అంతస్థుల భవనాల (3 టవర్లు) విక్రయం ద్వారా ప్రభుత్వానికి రూ.70.11 కోట్ల ఆదాయం వచ్చింది. నగర శివార్లలోని పోచారం టౌన్‌షిప్‌లో రెండు టవర్లను, గాజుల రామారంలో ఒక టవర్‌ను బుధవారం లాటరీ ద్వారా అమ్మేశారు. కాగా, చదరపు అడుగుకు పోచారంలో రూ.1,650, గాజుల రామారంలో రూ.1,995గా ధరల్ని నిర్ణయించారు.ఇందులో భాగంగా పోచారంలో 72 ఫ్లాట్లతో ఉన్న ఓ టవర్‌ను ఎన్‌టీపీసీ ఎంప్లాయీస్ అసోసియేషన్‌కు రూ.13.78 కోట్లకు, 122 ఫ్లాట్లున్న మరో టవర్‌ను గాయత్రీ ఎడ్యుకేషన్ అండ్ కల్చరల్ ట్రస్టుకు రూ.30 కోట్లకు అమ్మేశారు. అలాగే గాజుల రామారంలోని 112 ఫ్లాట్లున్న టవర్‌ను ఎఫ్‌సీఐ ఎంప్లాయీస్ అసోసియేషన్‌కు రూ.26.33 కోట్లకు విక్రయించారు

# ఎకరా రూ.70 కోట్లు.. రూ.547 కోట్లకు 7.8 ఎకరాల్ని కొన్న గోద్రెజ్




హైదరాబాద్ రియల్ ఎస్టేట్ రంగంపై గోద్రెజ్ కన్నేసింది. కూకట్‌పల్లి హౌసింగ్ బోర్డు (కేపీహెచ్‌బీ)కు చెందిన 7.8 ఎకరాల భూమిని ఈ-వేలం ద్వారా విక్రయించగా, రూ.547 కోట్లకు సదరు సంస్థ కొన్నది మరి. ఎకరం రూ.70 కోట్లు పలకడం విశేషం. కేపీహెచ్‌బీ భూములకు భలే గిరాకీహైదరాబాద్, ఆగస్టు 20 (నమస్తే తెలంగాణ) : హైదరాబాద్ రియల్ ఎస్టేట్ రంగంపై గోద్రెజ్ కన్నేసింది. కూకట్‌పల్లి హౌసింగ్ బోర్డు (కేపీహెచ్‌బీ)కు చెందిన 7.8 ఎకరాల భూమిని ఈ-వేలం ద్వారా విక్రయించగా, రూ.547 కోట్లకు సదరు సంస్థ కొన్నది మరి. ఎకరం రూ.70 కోట్లు పలకడం విశేషం. హౌజింగ్ బోర్డు బుధవారం చేపట్టిన వేలంలో గోద్రెజ్ ప్రాపర్టీస్‌తోపాటు అరబిందో రియల్టీ, ప్రెస్టీజ్ ఎస్టేట్స్, అశోక బిల్డర్ వంటి ప్రముఖ నిర్మాణ రంగ సంస్థలు పోటీపడ్డాయి. ఈ క్రమంలోనే ఒక్కో ఎకరం రూ.70 కోట్లకు గోద్రెజ్ సంస్థ కొనుగోలు చేసింది.హైటెక్ సిటీకి సమీపంలో ఉన్న ఈ ప్రాంతంలో ఇప్పటికే అనేక సంస్థలకు చెందిన బహుళ అంతస్థుల భవనాలున్నాయి. ఈ లావాదేవీతో త్వరలో గోద్రెజ్ ఆధ్వర్యంలోనూ మరో ప్రతిష్టాత్మక ప్రాజెక్టు ఇక్కడ రానున్నది. కాగా, ఈ భూముల వేలానికి హౌసింగ్ బోర్డు గత నెలలోనే నోటిఫికేషన్ ఇచ్చింది. ఎకరాకు రూ.40 కోట్లను కనీస ధరగా నిర్ణయించింది. దీంతో గోద్రెజ్ అత్యధిక ధరతో బిడ్ దాఖలు చేసినట్టు హౌసింగ్ బోర్డు వైస్ చైర్మన్ గౌతం తెలిపారు.

### ఆన్‌లైన్ గేమింగ్‌తో భారీ నష్టం.. యేటా 45 కోట్ల మంది రూ.20 వేల కోట్లు నష్టపోతున్నారు : ప్రభుత్వం అంచనా



ఆన్‌లైన్ రియల్ మనీ గేమింగ్‌తో ప్రజలు భారీగా నష్టపోతున్నారు. ప్రతీయేటా 45 కోట్ల మంది భారతీయులు సుమారు రూ.20 వేల కోట్ల మేర నష్టపోవచ్చునని కేంద్ర ప్రభుత్వ వర్గాలు వెల్లడించాయి. ఆన్‌లైన్ రియల్ మనీ గేమింగ్ సమాజానికి ఒక పెద్ద సమస్యగా తయారైందని ప్రభుత్వం గుర్తించిందని, ప్రజల సంక్షేమానికి పెద్దపీట వేయాలనే ఉద్దేశంతో ఈ కఠిన నిర్ణయం తీసుకున్నట్టు ఆ వర్గాలు తెలిపాయి. న్యూఢిల్లీ, ఆగస్టు 20 : ఆన్‌లైన్ రియల్ మనీ గేమింగ్‌తో ప్రజలు భారీగా నష్టపోతున్నారు. ప్రతీయేటా 45 కోట్ల మంది భారతీయులు సుమారు రూ.20 వేల కోట్ల మేర నష్టపోవచ్చునని కేంద్ర ప్రభుత్వ వర్గాలు వెల్లడించాయి. ఆన్‌లైన్ రియల్ మనీ గేమింగ్ సమాజానికి ఒక పెద్ద సమస్యగా తయారైందని ప్రభుత్వం గుర్తించిందని, ప్రజల సంక్షేమానికి పెద్దపీట వేయాలనే ఉద్దేశంతో ఈ కఠిన నిర్ణయం తీసుకున్నట్టు ఆ వర్గాలు తెలిపాయి. ఆన్‌లైన్ గేమింగ్‌పై నిషేధం విధించాలనే ఉద్దేశంతో రూపొందించిన ప్రత్యేక బిల్లును లోక్‌సభలో నరేంద్ర మోదీ సర్కార్ ప్రవేశపెట్టిన విషయం తెలిసిందే.ప్రస్తుత సమాజంలో ఆన్‌లైన్ గేమింగ్ మనీ ఒక పెద్ద సమస్యగా తయారైందని, ప్రతీ పార్లమెంట్ సభ్యుడు దీనిపై ఆందోళన వ్యక్తం చేస్తున్నారని, పరిశ్రమ విభాగం నుంచి వచ్చే ఆదాయంలో మూడింట ఒకవంతు సంక్షేమానికి కేటాయిస్తున్నదన్నారు. నిర్దేశించిన నిబంధనలను ఉల్లంఘించి ఆన్‌లైన్ మనీ గేమింగ్ సేవలు ఎవరైనా అందిస్తే వారికి మూడేండ్ల వరకు జైలు శిక్ష లేదా కోటి రూపాయల వరకు జరిమానా, లేదా రెండూ విధించవచ్చునని బిల్లు ప్రతిపాదించింది. అలాగే నిబంధనలను ఉల్లంఘించి ప్రకటలను ఇచ్చే వారికి రెండేండ్ల వరకు జైలు శిక్ష లేదా రూ.50 లక్షల వరకు జరిమానా లేదా రెండూ విధించే అవకాశం కూడా ఈ నిబంధనల్లో ఉన్నది

## కలుపు నివారణకు గోద్రెజ్ 'ఆశితాకా'




గోద్రెజ్ ఆగ్రో వెట్ లిమిటెడ్ కొత్త గామార్కె ట్లోకి మొుక్కజొన్నపంటకోసం కలుపునివారణమందు ఆశితాకానువిష్కరించింది.ఐఎస్కేజపాన్ భాగస్వామ్యంతో అభివృద్ధిచేసిన ఈ మందుతో దేశీయ మొక్కజొన్న రైతులు ఎదుర్కొనే ప్రధాన సమస్య గడ్డి, గోద్రెజ్ ఆగ్రోవెట్ లిమిటెడ్ కొత్తగా మార్కెట్లోకి మొక్కజొన్న పంట కోసం కలుపు నివారణ మందు ఆశితాకాను ఆవిష్కరించింది. ఐఎస్కే జపాన్ భాగస్వామ్యంతో అభివృద్ధి చేసిన ఈ మందుతో దేశీయ మొక్కజొన్న రైతులు ఎదుర్కొనే ప్రధాన సమస్య గడ్డి, వెడల్పాటి ఆకులు గల కలుపును సమర్థవంతంగా నియంత్రించేందుకు ఈ వినూత్న ఉత్పత్తి ఉపయోగపడనున్నది.పంట ప్రారంభ దశలో కలుపు పెరిగిపోవడం వల్ల మొక్కజొన్న దిగుబడి గణనీయంగా ప్రభావం చూపనున్నది. ఈ నేపథ్యంలో 2-4 కలుపు ఆకుల దశలో ఎకరాకు 50 ఎంఎల్ ఆశితాకాను, 400 ఎంఎల్ సర్ఫెక్టెంట్ను వాడితే కలుపును పూర్తిగా నియంత్రించవచ్చునని కంపెనీ వర్గాలు వెల్లడించాయి

# మైక్రోసాఫ్ట్ టెక్నాలజీని ఉపయోగిస్తున్న ఇజ్రాయెల్ సైన్యం..! ఉద్యోగుల నిరసనలతో సమీక్షిస్తున్న టెక్ కంపెనీ..!




గాజాలో ఇజ్రాయెల్ మారణహోమం సృష్టిస్తున్నది. ఈ దాడులు మైక్రోసాఫ్ట్‌కు ఇబ్బందికరంగా మారింది. అమెరికాలోని మైక్రోసాఫ్ట్ ప్రధాన కార్యాలయంలో ఉద్యోగులు ఈ వారం నిరసనకు దిగారు. తక్షణమే ఇజ్రాయెల్ సైన్యంతో ఉన్న సాంకేతిక సంబంధాలకు ముగింపు పలకాలని మైక్రోసాఫ్ట్‌ని డిమాండ్ చేశారు. గాజాలో ఇజ్రాయెల్ మారణహోమం సృష్టిస్తున్నది. ఈ దాడులు ప్రధానకార్యాలయంలో ఉద్యోగులుఈవారం నిరసనకు దిగారు. తక్షణమే ఇజ్రాయెల్ సైన్యంతోఉన్నసాంకేతిక సంబంధాలకు ముగింపు పలకాలని మైక్రోసాఫ్ట్‌నిడిమాండ్ చేశారు. అయితే,ఈనిరసనలకు ప్రధాన కారణం బ్రిటన్‌కు చెందిన 'ది గార్డియన్' పత్రికలో వచ్చిన ఓ కథనమే. 'ఇజ్రాయెల్ ఆర్మీ ఐడీఎఫ్ మైక్రోసాఫ్ట్ ' క్లౌడ్ సర్వీసులు' ఉపయోగించి గాజా, వెస్ట్ బ్యాంక్ ప్రాంతాల్లోని పాలస్తీనీయుల ఫోన్ కాల్స్‌ను పర్యవేక్షిస్తోందని పేర్కొంది.అయితే, ఇదే విషయంలో మైక్రోసాఫ్ట్‌పై తీవ్ర విమర్శలు వచ్చాయి. ఈ ఆరోపణలపై మైక్రోసాఫ్ట్ స్పందించింది. దీనిపె ఎ అనే న్యాయ సంస్థ ద్వారా విచారణ చేపట్టినట్టు తెలిపింది. కంపెనీ తన సర్వీస్ రూల్స్ ఈ విధమైన వినియోగాన్ని అనుమతించదని కంపెనీ స్పష్టం చేసింది. ఇది తీవ్రమైన విషయమని.. ఈ విషయంలో పూర్తిస్థాయి దర్యాప్తు అవసరమని కంపెనీ పేర్కొంది. కానీ, విచారణ అంశంపై నిరసనలు కొనసాగుతూనే ఉన్నాయి.ఈ నేపథ్యంలో గతంలో ఒక అంతర్జాతీయ వార్తా సంస్థ వెల్లడించిన సమాచారం ప్రకారం.. మైక్రోసాఫ్ట్-ఇజ్రాయెల్ రక్షణ శాఖ మధ్య బలమైన సంబంధాలున్నాయని తెలిపింది. 2023 అక్టోబర్‌లో జరిగిన హమాస్ దాడి తర్వాత.. ఇజ్రాయెల్ సైన్యంలో ఏఐ టెక్నాలజీ వినియోగం 200 రెట్లు పెరిగిందని ఆ నివేదిక పేర్కొంది. ఇజ్రాయెల్ సైన్యం గూఢచర్యం, లాంగ్వేజ్ ట్రాన్స్‌లేట్, డేటా విశ్లేషణ వంటి కార్యకలాపాల కోస ప్లాట్‌ఫారమ్‌ను ఉపయోగిస్తుందని, ఆ సమాచారం చివరికి ఆధారిత టార్గెట్ సిస్టమ్‌కు చేరుస్తుందని ఆరోపణలు ఉన్నాయి. మైక్రోసాఫ్ట్ గతంలో చేసిన అంతర్గత దర్యాప్తులో అజూర్ లేదంటే ఏఐ వేదికలను ప్రజలకు హాని కలిగించేలా వాడినట్లు ఎలాంటి ఆధారాలు లభించలేదని పేర్కొంది.అయితే, దర్యాప్తు ఎవరు చేశారు.. ఏం చెప్పిందనే విషయాలను మాత్రం బయటపెట్టలేదు. తాజాగా ఈ అంశంలో ముగ్గురు ఉద్యోగులను కంపెనీ తొలగించింది. ఇందులో ఒకరు సీఈఓ సత్య నాదెళ్ల ప్రసంగం సందర్భంగా మైక్రోసాఫ్ట్‌కు వ్యతిరేకంగా నినాదాలు చేసిన ఉద్యోగి ఉన్నారు. కంపెనీ తీసుకున్న చర్యలపై సంస్థపై పెద్ద ఎత్తున విమర్శలు వచ్చాయి. ఈ నేపథ్యంలో, మైక్రోసాఫ్ట్ నైతికంగా బాధ్యత వహించగలదా? లాభాల కోసం వివాదాస్పద భాగస్వామ్యాలను కొనసాగిస్తుందా? అన్న ప్రశ్నలు ప్రస్తుతం ప్రపంచవ్యాప్తంగా చర్చనీయాంశంగా మారాయి.

# రష్యా స్పెషల్ డిస్కౌంట్.. ముడి చమురు కొనుగోళ్లను పెంచిన ప్రభుత్వ సంస్థలు..!



పెరిగిన డిస్కౌంట్స్ నేపథ్యంలో భారత ప్రభుత్వ సంస్థలు రష్యా నుంచి ముడి చమురును కొనుగోలు చేయడం మొదలుపెట్టాయి. భారత్ పెట్రోలియం, ఇండియన్ ఆయిల్ సెప్టెంబర్, అక్టోబర్ డెలివరీ కోసం కొనుగోళ్లను చేపట్టాయి. పెరిగిన డిస్కౌంట్స్ నేపథ్యంలో భారత ప్రభుత్వ సంస్థలు రష్యా నుంచి ముడి చమురును కొనుగోలు చేయడం మొదలుపెట్టాయి. భారత్ పెట్రోలియం, ఇండియన్ ఆయిల్ సెప్టెంబర్, అక్టోబర్ డెలివరీ కోసం కొనుగోళ్లను చేపట్టాయి. కొంతకాలంగా రష్యన్ చమురుపై తగ్గింపు గణనీయంగా తగ్గింది. దాంతో కొనుగోలును నిలిపివేశాయి. ప్రభుత్వ చమురు శుద్ధి కర్మారాగాలను మళ్లీ రష్యన్ చమురు దిగుమతులను తిరిగి ప్రారంభించడంతో చైనాకు సరఫరా తగ్గే అవకాశాలున్నాయి. దేశీయ కంపెనీలు కొనుగోలు ఆపేసిన సందర్భంలో చైనా తన కొనుగోళ్లను పెంచింది.తక్కువ తగ్గింపులు, అమెరికా నుంచి ఆంక్షల నేపథ్యంలో దేశీయ రిఫైనరీలు జులైలో రష్యన్ ఆయిల్‌ను కొనుగోలు చేయడం తగ్గించాయి. అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ కూడా రష్యన్ చమురును కొనుగోలు చేయడానికి బదులుగా ఆగస్టు 27 నుంచి భారతీయ వస్తువులపై అదనంగా 25 శాతం సుంకం విధిస్తామని బెదిరింపులకు దిగిన విషయం తెలిసిందే. యూరల్స్ ముడి చమురుపై తగ్గింపు బ్యారెల్‌కు మూడు డాలర్లకు పెరిగిందని అధికారులు తెలిపారు. ఇది చమురు రిఫైనరీలను ఆకర్షించింది. యూరల్స్ కాకుండా ఇండియన్ ఆయిల్ వరండే, సైబీరియన్ లైట్‌తో సహా ఇతర రష్యన్ ముడి చమురు గ్రేడ్‌లను సైతం కొనుగోలు చేసింది.

**14 సంవత్సరాల్లో తొలిసారి లాటిన్ అమెరికా నుంచి దిగుమతులు బంద్..**

భారత్ మొత్తం దిగుమతుల్లో ఆర్గనైజేషన్ ఆఫ్ పెట్రోలియం ఎగుమతి చేసే దేశాలదేశాల వాటా జూలైలో ఐదు నెలల గరిష్ట స్థాయికి పెరిగింది. జనవరి-జూలైలో రష్యా చమురు దిగుమతులు 3.6శాతం తగ్గి రోజుకు 17.3 లక్షల బ్యారెల్లకు చేరుకున్నాయి. జూలైలో 2011 తర్వాత భారతదేశం మొదటిసారిగా లాటిన్ అమెరికా నుంచి చమురు దిసరఫరాదారుగా రష్యా కొనసాగింది. ఆ తర్వాత ఇరాక్, సౌదీ అరేబియా ఉన్నాయి. జూన్‌తో పోలిస్తే జూలైలో రిలయన్స్ కొనుగోళ్లను దాదాపు 19 శాతం తగ్గించడంతో భారత్.. రష్యన్ చమురు దిగుమతులు కూడా పాక్షికంగా తగ్గాయి. ప్రభుత్వ ఆయిల్ రిఫైనరీలు ఆగస్టు, సెప్టెంబర్‌లలో రష్యన్ చమురు స్థానంలో మధ్యప్రాచ్యం, యూఎస్ నుంచి ప్రత్యామ్నాయంగా సరఫరా చేసుకోవడం మొదలుపెట్టాయి. ఆర్థిక పరిస్థితిని బట్టి రష్యన్ చమురును కొనుగోలు చేస్తూనే ఉంటామని ఇండియన్ ఆయిల్ తెలిపింది. చైనా శుద్ధి కర్మాగారాలు అక్టోబర్, నవంబర్ డెలివరీ కోసం 15 కార్గో రష్యన్ చమురును కొనుగోలు చేశాయి.

**డిస్కౌంట్లు తగ్గడంతోనే..**

డిస్కౌంట్లలో తగ్గుదల కారణంగా జూలైలో చమురు కొనుగోళ్లు తగ్గాయి. డేటా ప్రకారం.. జూలైలో భారతదేశ రష్యన్ చమురు దిగుమతులు తగ్గాయి. ఎందుకంటే కొన్ని రైఫనరీలు తక్కువ డిస్కౌంట్ల కారణంగా కొనుగోళ్లను తగ్గించాయి. అంతే కాకుండా వర్షాలలో భారత్‌లో ఇంధన డిమాండ్ కూడా సాధారణంగా తగ్గుతుంది. అయితే, ఆగస్టులో రష్యా చమురు దిగుమతులు మరింత తగ్గుతాయని భావిస్తున్నారు. ఎందుకంటే భారత ప్రభుత్వ యాజమాన్యంలోని ఆయిల్ రిఫైనరీలు తక్కువ డిస్కౌంట్ల కారణంగా యూరల్స్ ముడి చమురు కొనుగోలును నిలిపివేసాయి. జూలైలో భారతదేశం రోజుకు 1.5 మిలియన్ బ్యారెళ్ల రష్యన్ ముడి చమురును దిగుమతి చేసుకుంది. జూన్‌తో పోలిస్తే ఇది 24.5 శాతం తగ్గింది. జూలైలో భారత్ మొత్తం దిగుమతులకు (రోజుకు 4.44 మిలియన్ బ్యారెళ్లు) రష్యా వాటా 34 శాతం. ఈ కాలంలో భారతదేశ చమురు దిగుమతులు సెప్టెంబర్ 2023 తర్వాత అత్యల్పంగా నమోదయ్యాయి

# బీమాకు జీఎస్టీ ఊరట.. వ్యక్తిగత లైఫ్, హెల్త్ ఇన్సూరెన్స్ పాలసీదారులకు ప్రయోజనం

**ప్రీమియంలపై పన్ను ఎత్తివేతకు రాష్ట్రాలు ఓకే**




త్వరలో వ్యక్తిగత జీవిత, ఆరోగ్య బీమా పాలసీలకు వస్తు, సేవల పన్ను (జీఎస్టీ) మినహాయింపు దక్కనున్నది. ఈ మేరకు కేంద్ర ప్రభుత్వం చేసిన ప్రతిపాదనకు రాష్ట్రాలు జై కొడుతున్నట్టు బీహార్ ఉప ముఖ్యమంత్రి, ఆరోగ్య, జీవిత బీమాలపై ఏర్పాటైన రాష్ట్ర మంత్రుల బృందం (జీవోఎం) కన్వీనర్ సామ్రాట్ చౌధరి తెలిపారు. త్వరలో వ్యక్తిగత జీవిత, ఆరోగ్య బీమా పాలసీలకు వస్తు, సేవల పన్ను (జీఎస్టీ) మినహాయింపు దక్కనున్నది. ఈ మేరకు కేంద్ర ప్రభుత్వం చేసిన ప్రతిపాదనకు రాష్ట్రాలు జై కొడుతున్నట్టు బీహార్ ఉప ముఖ్యమంత్రి, ఆరోగ్య, జీవిత బీమాలపై ఏర్పాటైన రాష్ట్ర మంత్రుల బృందం (జీవోఎం) కన్వీనర్ సామ్రాట్ చౌధరి తెలిపారు. తెలంగాణ, ఏపీ సహా 13 రాష్ట్రాల మంత్రులు సభ్యులుగా ఉన్న ఈ జీవోఎం బుధవారం ఇక్కడ సమావేశమైంది. ఈ సందర్భంగానే సమావేశం అనంతరం విలేకరులతో మాట్లాడుతూ ఆయన పలు అంశాలపై స్పష్టత ఇచ్చారు. కాగా, ప్రస్తుతం ఆరోగ్య, జీవిత బీమా పాలసీల ప్రీమియంలపై 18 శాతం జీఎస్టీ పడుతున్న విషయం తెలిసిందే. అయితే కేంద్ర ఆర్థిక శాఖ మంత్రి నిర్మలా సీతారామన్ నేతృత్వంలో వచ్చే నెలలో జరుగబోయే జీఎస్టీ కౌన్సిల్ సమావేశంలో ఈ అంశంపై తుది నిర్ణయం తీసుకోవచ్చని అంటున్నారు.

**పాలసీదారులే లాభపడాలి**

'ఈ ప్రతిపాదనకు దేశంలోని దాదాపు అన్ని రాష్ట్రాలు మద్దతు పలికాయి. అయితే జీఎస్టీ మినహాయింపు ప్రయోజనం.. కంపెనీలకుగాక, కస్టమర్లకే అందాలని, అందుకోసం ఓ యంత్రాంగాన్ని తేవాలని కోరాయి' అని జీవోఎంలో సభ్యత్వం ఉన్న తెలంగాణ ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క తెలిపారు. అయితే జీఎస్టీ కౌన్సిల్ ఈ అంశంపై ఓ నిర్ణయం తీసుకుంటుందని ఆయన చెప్పారు. కాగా, వ్యక్తిగత బీమా పాలసీలకు జీఎస్టీ మినహాయింపుతో ఏటా దాదాపు రూ.9,700 కోట్ల ఆదాయాన్ని కోల్పోవాల్సి వస్తుందన్నారు. 2023-24 ఆర్థిక సంవత్సరంలో ఆరోగ్య బీమా ప్రీమియంలపై కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు రూ.8,262.94 కోట్ల జీఎస్టీని వసూలు చేశాయి. అలాగే హెల్త్ రీఇన్సూరెన్స్ ప్రీమియంలపై రూ.1,484.36 కోట్లు వసూలు చేశాయి. ఇక జీఎస్టీ మండలికి జీవోఎం తమ నివేదికను ఈ ఏడాది అక్టోబర్ ఆఖరుకల్లా అందించాల్సి ఉన్నది. ఆయా రాష్ట్రాల ఆర్థిక మంత్రులు వ్యక్తం చేసిన అభిప్రాయాలు, ఆందోళనల్నీ ఈ నివేదికలో పొందుపర్చినట్టు సామ్రాట్ చౌధరి తెలిపారు. ఇదిలావుంటే పంద్రాగస్టు రోజున కేంద్రం ప్రకటించిన తర్వాతి తరం జీఎస్టీ సంస్కరణల్లో భాగంగానే ఆరోగ్య, జీవిత బీమా పాలసీల ప్రీమియంలపై జీఎస్టీ ఎత్తివేత ప్రతిపాదన అని చెప్తున్నారు. ఇప్పటికే జీఎస్టీ స్లాబులను 4 నుంచి 2కు తగ్గించాలని కేంద్రం ప్రతిపాదించిన సంగతి విదితమే. ప్రస్తుతమున్న 5, 12, 18, 28 శాతం స్లాబుల్లో 12 శాతం స్లాబులోని 99 శాతం వస్తూత్పత్తులను 5 శాతం స్లాబులోకి, 28 శాతం స్లాబులోని 90 శాతం వస్తూత్పత్తులను 18 శాతం స్లాబులోకి మార్చి ఆయా (12, 28) స్లాబులను తొలగించాలని చూస్తున్నారు. మిగిలేవి 5 శాతం, 18 శాతం స్లాబులే. మెరిట్, స్టాండర్డ్ ఆధారంగా వస్తూత్పత్తులను వర్గీకరించబోతున్నారు. పొగాకు ఉత్పత్తులు, లగ్జరీ కార్లు, బైకులు తదితరాలపై 40 శాతం జీఎస్టీ ఉంటుంది. వీటన్నిటిపై చర్చించేందుకే తాజా జీవోఎం భేటీ జరిగింది.

**నష్టపరిహార సెస్సుపై..**

జీఎస్టీ విధానంలో తమ ప్రభుత్వం తీసుకురావాలనుకుంటున్న సంస్కరణల్ని జీవోఎంకు ఆర్థిక మంత్రి నిర్మల తాజా సమావేశంలో వివరించారు. ఈ అంశంపై రాష్ట్రాలను ఒక్క తాటిపైకి తెచ్చేందుకు కేంద్రం ప్రయత్నిస్తున్నది. ఇదిలావుంటే నష్టపరిహార సెస్సుపైనా జీవోఎం ప్రధానంగా దృష్టి పెట్టింది. కేంద్ర, రాష్ట్రాల పన్నులను కలిపి 2017 జూలై 1న దేశవ్యాప్తంగా జీఎస్టీని అమల్లోకి తెచ్చినది తెలిసిందే. అయితే జీఎస్టీతో రాష్ట్రాలకు వాటిల్లుతున్న రెవిన్యూ నష్టాల భర్తీకి నష్టపరిహార సెస్సును విధించారు. తొలుత ఐదేండ్లనుకున్నా కరోనాతో మారిన పరిస్థితుల దృష్ట్యా వచ్చే మార్చి 31దాకా పొడిగించారు. కరోనాతో జీఎస్టీ ఆదాయం పడిపోయిందని, అయినప్పటికీ రాష్ట్రాలకు నష్టపరిహారం చెల్లించాల్సి ఉన్నందున.. అప్పులు చేసి కడుతున్నామని, వాటిని తీర్చేందుకే నష్టపరిహార సెస్సు అమలును పెంచామని మోదీ సర్కారు చెప్తున్నది. ఈ నేపథ్యంలో గడువు దాటిన తర్వాత సెస్సు సంగతి ఏంటన్నదానిపై ఈ మేరకు ఏర్పాటైన జీవోఎం చర్చిస్తున్నట్టు సమాచారం. అయితే మరో రెండేండ్లు పొడిగించవచ్చన్న అంచనాలున్నాయి. కానీ రికార్డు స్థాయిలో నెలవారీ జీఎస్టీ వసూళ్లు నమోదవుతున్న దృష్ట్యా ఈ ఊహాగానాలకు ప్రాధాన్యత ఏర్పడుతున్నదిప్పుడు

# బేసిక్ ఐఫోన్ 18 మోడల్ వచ్చే ఏడాది రిలీజ్ కావడం లేదు.. ఎందుకంటే



ఐఫోన్ 18 బేసిక మోడల్‌ను వచ్చే ఏడాది రిలీజ్ చేయడం లేదు. దీనికి సంబంధించిన ఓ రిపోర్టు రిలీజైంది. ఈ విషయాన్ని తమ భాగస్వామ్య కంపెనీలకు యాపిల్ సంస్థ పేర్కొన్నట్లు తెలుస్తోంది. వచ్చే ఏడాది కేవలం హయ్యర్ ఎండ్ మోడళ్లను మాత్రమే రిలీజ్ చేయనున్నారు. న్యూఢిల్లీ: యాపిల్ సంస్థ ప్రతి ఏడాది ఐఫోన్ మోడళ్లను రిలీజ్ చేస్తున్న విషయం తెలిసిందే. అయితే వచ్చే ఏడాది ఐఫోన్ 1మోడల్‌ను రిలీజ్ చేయడం లేదని తెలిసింది. ఐఫోన్ 18 బేసిక్ వర్షన్ ఐఫోన్‌ను 2027లో రిలీజ్ చేయనున్నట్లు ఓ నివేదిక ద్వారా వెల్లడైంది. సెప్టెంబర్ 2026లో ఐఫోన్ 18 బేసిక్ మోడల్ రిలీజ్ కావడం లేదని యాపిల్ కంపెనీ తన భాగస్వామ్య కంపెనీలకు చెప్పింది. వచ్చే ఏడాది హయ్యర్ ఎండ్ మోడల్స్‌ను ఆవిష్కరించనున్నట్లు ఆ కంపెనీ వెల్లడించింది. స్టాండర్డ్ ఐఫోన్ 18, ఎంట్రీ లెవల్ ఐఫోన్ 18ఈ మోడల్స్ మాత్రం 2027 తొలి ఎయిర్, ఐఫోన్ 18 ప్రో, ఐఫోన్ 18 ప్రోమ్యాక్స్ రిలీజ్ అవుతాయి. కేవలం ప్రీమియం మోడళ్లు మాత్రమే అందుబాటులో ఉంటాయి. అయితే బేస్, ఎంట్రీ లెవల్ వర్షన్స్ మాత్రం మరో ఆరు నెలల తర్వాత రిలీజ్ కానున్నట్లు తెలుస్తోంది. ఫోల్డబుల్ ఐఫోన్, ఐఫోన్ 18 ప్రో మోడల్స్ వచ్చే ఏడాది రెండో భాగంలో రిలీజ్ కానున్నట్లు టెక్ విశ్లేషకుడు మింగ్ చి కూవో పేర్కొన్న విషయం తెలిసిందే. ఇక స్టాండర్డ్ ఐఫోన్ 18, ఐఫోన్ 18ఈ మోడళ్లు మాత్రం 2027లో రిలీజ్ అవుతాయన్నారు

# ఏదోటి చేయ్ గుర్రం పాపిరెడ్డి..



నరేష్ అగస్త్య, ఫరియా అబ్దుల్లా జంటగా నటిస్తున్న సినిమా గుర్రం పాపిరెడ్డి. ఈ చిత్రాన్ని డా. సంధ్య గోలీ సమర్పణలో ప్రొడ్యూసర్స్ వేణు సద్ది, అమర్ బురా, జయకాంత్ (బాబీ) నిర్మిస్తున్నారు. డార్క్ కామెడీ కథ తో ఇప్పటి వరకు మనం తెరపై చూడని కాన్సెప్ట్‌తో దర్శకుడు మురళీ మనోహర్ రూపొందిస్తున్నారు. త్వరలో 'గుర్రం పాపిరెడ్డి' సినిమా ప్రేక్షకుల ముందుకు వచ్చేందుకు సిద్ధమవుతోంది. ఈ సినిమా నుంచి 'ఏదోటి చేయ్ గుర్రం పాపిరెడ్డి..' లిరికల్ సాంగ్ రిలీజ్ చేశారు. ఈ పాటకు సురేష్ గంగుల క్యాచీ లిరిక్స్ అందించగా, లక్ష్మి మేఘన, ఎంసీ చేతన్ ఎనర్జిటిక్ గా పాడారు. కృష్ణ సౌరభ్ ఆకట్టుకునే ట్యూన్ తో కంపోజ్ చేశారు. 'ఏదోటి చేయ్ గుర్రం పాపిరెడ్డి, ఏరు దాటివేయ్, ఏదోటి చేయ్ గుర్రం పాపిరెడ్డి, ఓ రూటు వేయ్ గుర్రం పాపిరెడ్డి, ఏక్ మార్ 1234 తుక్కడ, నింగినుంచి ఊడిపడ్డ వాడు ఎవ్వడు ఇక్కడ, మంకీ నుంచి వచ్చిన వాళ్లే కదా అందరు ఇక్కడ, నీరసించి నీరుగారి ఉండిపోకు ఎక్కడ..' అంటూ మంచి బీట్‌తో పాటు ర్యాప్ స్టైల్లో సాగుతుంది ఈ పాట.

# రామ్ కొత్త సినిమా.. రిలీజ్ డేట్ ఎప్పుడంటే?

స్కంద, డబుల్ ఇస్మార్ట్ సినిమాలతో డిజాస్టర్స్ ఎదుర్కొన్న హీరో రామ్.. మాస్ పక్కనబెట్టేశాడు. క్లాస్ సినిమా చేశాడు. అదే 'ఆంధ్ర కింగ్ తాలుకా'. ట్రెండింగ్ బ్యూటీ భాగ్యశ్రీ హీరోయిన్. ఇదివరకే ఓ మెలోడీ పాట రాగా దానికి మంచి రెస్పాన్స్ వచ్చింది. ఈ క్రమంలోనే ఇప్పుడు రిలీజ్ తేదీని ప్రకటించారు. ఈ ఏడాది ఇప్పటికే చాలావరకు సినిమాలన్నీ రిలీజ్ డేట్స్ ఫిక్స్ చేసేసుకున్నాయి. వచ్చే రెండు నెలల్లో రవితేజ 'మాస్ జాతర', తేజ సజ్జా 'మిరాయ్', అనుష్క 'ఘాటీ', పవన్ కల్యాణ్ 'ఓజీ', రిషభ్ శెట్టి 'కాంతార' తదితర చిత్రాలు రాబోతున్నాయి. డిసెంబరులో 'రాజాసాబ్' లైనులో ఉంది. దీంతో కొత్త సినిమాలొచ్చినా సరే అన్ సీజన్‌లోనే రావాల్సి ఉంటుంది. ఇప్పుడు రామ్ చిత్రం కూడా నవంబర్ 28న షెడ్యూల్ చేశారు. ఈ మేరకు అధికారికంగా ప్రకటించారు. అయితే 'ఆంధ్ర కింగ్ తాలుకా' సినిమాకు చిన్న ప్రాబ్లమ్ ఉంది. ఇదొచ్చిన వారానికి 'రాజాసాబ్' రిలీజ్ కానుంది. ఒకవేళ ఇది సంక్రాంతికి వాయిదా పడినా, అదే తేదీకి 'అఖండ 2' రావొచ్చని రూమర్స్ వినిపిస్తున్నాయి. ఒకవేళ ఈ రెండింటిలో ఏది రిలీజైనా సరే రామ్ చిత్రానికి కలెక్షన్స్ పరంగా ఇబ్బంది ఉండొచ్చు. 'ఆంధ్ర కింగ్ తాలుకా' చిత్రం హీరోలని అభిమానించే ఫ్యాన్ బయోపిక్ అని చెప్పారు. ఇందులో భాగ్య శ్రీ హీరోయిన్. అయితే ఈ సినిమా చేస్తున్నప్పుడే రామ్-భాగ్యశ్రీ ప్రేమలో పడ్డారని, ప్రస్తుతం డేటింగ్ కూడా చేస్తున్నారని రూమర్స్ వినిపిస్తున్నాయి. మరి ఇది ఎంతవరకు నిజమో తెలియాల్సి ఉంది.







# ఓటీటీలో కాజోల్ హార్రర్ థ్రిల్లర్ మా డిజిటల్ డెబ్యూ..

ఇండియన్ ఫిలిం ఇండస్ట్రీలో ఉన్న టాలెంటెడ్ హీరోయిన్ల జాబితాలో ఫస్ట్ ప్లేస్‌లో ఉంటుంది బాలీవుడ్ భామ కాజోల్ ఈ ఏడాది జూన్‌లో మైథలాజికల్ హార్రర్ థ్రిల్లర్ మా సినిమాతో థియేటర్లలోకి వచ్చింది కాజోల్. అజయ్ దేవ్‌గన్ నిర్మించిన ఈ చిత్రానికి బాక్సాఫీస్ వద్ద మిక్స్‌డ్ రివ్యూస్ వచ్చాయి. విశాల్ ఫురియా డైరెక్ట్ చేసిన ఈ చిత్రం సైతాన్ యూనివర్స్‌లో వచ్చిన మా ప్రాజెక్ట్ బాక్సాఫీస్ వద్ద రూ.51.64 కోట్లకుపైగా వసూళ్లు రాబట్టింది. థియాట్రికల్ రన్ పూర్తి చేసుకున్న ఈ మూవీ ఇక ఓటీటీలో తన లక్‌ను పరీక్షించుకునేందుకు ఆగస్టు 22న (నేడు) డిజిటల్ ఎంట్రీ ఇచ్చింది. ప్రస్తుతం పాపులర్ ఓటీటీ ప్లాట్‌ఫాం నెట్‌ఫ్లిక్స్‌లో స్ట్రీమింగ్ అవుతున్నట్టు ఓటీటీ ప్లాట్‌ఫాం అధికారికంగా ప్రకటించింది. అయితే నెట్‌ఫ్లిక్స్‌లో మా డబ్బింగ్ వెర్షన్లు ఎప్పటినుంచి అందుబాటులోకి వస్తాయనేది తెలియాల్సి ఉంది. మరి నెట్‌ఫ్లిక్స్‌లో హార్రర్ థ్రిల్లర్‌కు ప్రేక్షకులు ఎలా స్పందిస్తారనేది ఆసక్తికరంగా మారింది. ఈ మూవీలో రోనిత్ రాయ్, ఇంద్రనీల్ సేన్ గుప్తా, ఖెరిన్ శర్మ, జితన్ గులాటి, జితేంద్ర కుమార్ ఇతర కీలక పాత్రల్లో నటించారు. ఈ చిత్రాన్ని దేవ్‌గన్ ఫిలిమ్స్, జియో స్టూడియోస్, పనోరమ స్టూడియోస్ బ్యానర్లపై అజయ్ దేవ్‌గన్, జ్యోతి దేశ్ పాండే, కుమార్ మంగత్ పాఠక్ సంయుక్తంగా తెరకెక్కించారు.

# 'కన్యా కుమారి' మంచి సినిమా అవుతుంది



ప్రముఖ నటి మధు శాలిని సమర్పకురాలిగా చిత్రాన్ని ప్రేక్షకుల ముందుకు తీసుకువస్తున్నారు. రాడికల్ పిక్చర్స్ బ్యానర్ పై సృజన్ అట్టాడ రచన, దర్శకత్వం, నిర్మాతగా రూపొందించిన ఈ చిత్రంలో గీత్ సైని, శ్రీచరణ్ రాచకొండ ప్రధాన పాత్రల్లో నటించారు. ఈ చిత్రం ఆగస్టు 27న వి నాయక చవితి సందర్భంగా గ్రాండ్ గా రిలీజ్ కానుంది. ఈ సందర్భంగా మేకర్స్ ట్రైలర్ లాంచ్, ప్రీ రిలీజ్ ఈవెంట్ నిర్వహించారు. ట్రైలర్ లాంచ్ ఈవెంట్‌లో స్టార్ బాయ్ సిద్దు జొన్నలగడ్డ మాట్లాడుతూ "టీజర్ చాలా బాగుంది. శ్రీచరణ్, గీత్ చక్కగా నటించారు. క్యారెక్టర్స్‌లో ఒదిగిపోయారు. కచ్చితంగా ఇది చాలా మంచి సినిమా అవుతుందని నమ్మకం కలిగింది"అని అన్నారు. మూవీ సమర్పకురాలు మధు శాలిని మాట్లాడుతూ "సినిమా చాలా అద్భుతంగా వచ్చింది. శ్రీ చరణ్, గీత్ వాళ్ళిద్దరు కూడా అక్కడే పుట్టి పెరిగినట్టు నటించారు. బన్నీ వాసు సపోర్ట్‌తో ఈ సినిమాని రిలీజ్ చేస్తున్నాము. సృజన్ అద్భుతమైన సినిమాని మన ముందుకు తీసుకొచ్చారు. తప్పకుండా ఈ సినిమాని థియేటర్స్ లో చూసి ఆస్వాదించాలని కోరుకుంటున్నాను"అని తెలిపారు. డైరెక్టర్ సృజన్ మాట్లాడుతూ "సినిమాలో పాత్రలన్నీ కూడా రియల్ లైఫ్ నుంచి వచ్చినవే. ఈ సినిమాలో చాలా మంచి డ్రామా ఉంది"అని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో డైరెక్టర్ శశి కుమార్ తిక్క, హీరోయిన్ గీత్ సైని, శ్రీ చరణ్ పాల్గొన్నారు.

'కన్యా కుమారి' మంచి సినిమా అవుతుంది



ప్రముఖ నటి మధు శాలిని సమర్పకురాలిగా చిత్రాన్ని ప్రేక్షకుల ముందుకు తీసుకువస్తున్నారు. రాడికల్ పిక్చర్స్ బ్యానర్ పై సృజన్ అట్టాడ రచన, దర్శకత్వం, నిర్మాతగా రూపొందించిన ఈ చిత్రంలో గీత్ సైని, శ్రీచరణ్ రాచకొండ ప్రధాన పాత్రల్లో నటించారు. ఈ చిత్రం ఆగస్టు 27న వి నాయక చవితి సందర్భంగా గ్రాండ్ గా రిలీజ్ కానుంది. ఈ సందర్భంగా మేకర్స్ ట్రైలర్ లాంచ్, ప్రీ రిలీజ్ ఈవెంట్ నిర్వహించారు. ట్రైలర్ లాంచ్ ఈవెంట్‌లో స్టార్ బాయ్ సిద్దు జొన్నలగడ్డ మాట్లాడుతూ "టీజర్ చాలా బాగుంది. శ్రీచరణ్, గీత్ చక్కగా నటించారు. క్యారెక్టర్స్‌లో ఒదిగిపోయారు. కచ్చితంగా ఇది చాలా మంచి సినిమా అవుతుందని నమ్మకం కలిగింది"అని అన్నారు. మూవీ సమర్పకురాలు మధు శాలిని మాట్లాడుతూ "సినిమా చాలా అద్భుతంగా వచ్చింది. శ్రీ చరణ్, గీత్ వాళ్ళిద్దరు కూడా అక్కడే పుట్టి పెరిగినట్టు నటించారు. బన్నీ వాసు సపోర్ట్‌తో ఈ సినిమాని రిలీజ్ చేస్తున్నాము. సృజన్ అద్భుతమైన సినిమాని మన ముందుకు తీసుకొచ్చారు. తప్పకుండా ఈ సినిమాని థియేటర్స్ లో చూసి ఆస్వాదించాలని కోరుకుంటున్నాను"అని తెలిపారు. డైరెక్టర్ సృజన్ మాట్లాడుతూ "సినిమాలో పాత్రలన్నీ కూడా రియల్ లైఫ్ నుంచి వచ్చినవే. ఈ సినిమాలో చాలా మంచి డ్రామా ఉంది"అని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో డైరెక్టర్ శశి కుమార్ తిక్క, హీరోయిన్ గీత్ సైని, శ్రీ చరణ్ పాల్గొన్నారు.

Editor, printed and owned by Bommarboyina Venkanna, Associate Editor K Rajendra Prasad "office: Amber Nagar, Parshigutta, Secundrabad, Cell.no: 099592 36324, 9912824332